




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక　PEN POWER TELUGU DAILY　ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11　సంచిక :128　పేజీలు : 12　సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ)　ప్రచురణ : విశాఖపట్నం　ఆదివారం 12 జనవరి 2025　వెల : 5/-రూ॥

VOLUME :11　ISSUE :128　PAGES : 12　EDITOR : G. A. RAO ( ANAND GANTYADA )　PUBLISHED : VISAKHAPATNAM　SUN 12 JANUARY 2025　PRICE : 5/- RS

*Simultaneously Published form Visakhapatnam, Kakinada, Ongole Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Prakasam, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur*


# హైవే ఫుల్

- అబ్దుల్లాపూర్ టు పంతంగి 5.కి.మీ ట్రాఫిక్ జామ్
- టోల్ ప్లాజాల వద్ద వాహనాల క్యూ
- అధిక ఛార్జీలపై రవాణాశాఖ స్పెషల్ డ్రైవ్
- పలుచోట్ల 160 బస్సులపై కేసులు..
- 16 సీజ్ ఎంజీబీఎస్, జేబీఎస్ లో భారీగా రద్దీ
- సికింద్రాబాద్ స్టేషన్ లోనూ సేమ్ సీన్
- విజయవాడ -రూట్ లో గంటకు 1000 కార్లు



సొంతూళ్లకు సిటీ పబ్లిక్.. హైవేలన్నీ ఫుల్..రోడ్లపై వేల వాహనాలు

పెన్ పవర్ డెస్క్:సంక్రాంతికి సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులతో హైదరాబాద్-విజయవాడ నేషనల్‌హైవేపై జనవరి 11న తెల్లవారుజాము నుంచే రద్దీ పెరిగింది. ఇవాళ పొద్దున్న నుంచే వేలాదిగా కార్లలో ఫ్యామిలీతో సహా సొంత ఊర్లకు ప్రయాణమయ్యారు. దీంతో ఎల్‌బీ నగర్ నుండి విజయవాడ నేషనల్‌హైవే రోడ్డుతో పాటు అబ్దులాపూర్‌మెట్ ఓఆర్ఆర్ వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ నెలకొంది. అబ్దుల్లాపూర్‌మెట్ నుంచి కొత్తగూడెం వరకు వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. ఔటర్‌రింగురోడ్డుపై వందల వాహనాలు బారులు తీరాయి. టోలు ఫీజలు వసూలు చేస్తుండడంతో వాహనాలు రోడ్డుపై భారీగా నిలిచిపోయాయి.ఫాస్ట్ టాగ్ రీఛార్జీలు చేసుకోలేని వారి వల్ల వాహనాలు కదలక వాహనాదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చౌటుప్పల్ పంతంగి టోల్ ప్లాజా వద్ద ప్రశాంతంగా వాహనాలు మూవ్ అవుతున్నాయి. చౌటుప్పల్ చౌరస్తా వద్ద అండర్‌పాస్ నిర్మాణ పనుల వల్ల ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. మరోవైపు ప్రయాణికులతో ఎంజీబీస్, జేబీఎస్, దిల్‌సుఖ్ నగర్ బస్టాండ్లు, ఎల్బీ నగర్ కూడలి రద్దీగా మారాయి. పెద్ద అంబర్ పేట వద్ద కోలోమీటర్ల మేర ట్రాఫిక్ స్తంభించింది. ఏపీలోని ఎన్టీఆర్ జిల్లాలోని కీసర టోల్‌ప్లాజా వద్ద రద్దీ నెలకొంది. దీంతో వాహనాలు నెమ్మదిగా

వివరాలు 2లో..



# గ్రీన్‌కో సోలార్ పార్క్‌తో భారీగా ఉపాధి అవకాశాలు

- ఇంత భారీ ప్రాజెక్టు నిర్మిస్తున్నారంటే చాలా ఆనందంగా ఉంది: పవన్ కల్యాణ్
- కర్నూలు జిల్లా ఓర్వకల్లులో గ్రీన్ కో సోలార్ పార్క్
- ప్రాజెక్టును సందర్శించిన పవన్ కల్యాణ్
- తొలుత ఏరియల్ వ్యూ... తర్వాత రోడ్డు మార్గం ద్వారా పరిశీలన



పెన్ పవర్ డెస్క్:ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేడు కర్నూలు జిల్లా ఓర్వకల్లులో పర్యటించారు. ఇక్కడి గ్రీన్ కో సోలార్ పార్క్ ను ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించారు. సోలార్ పార్క్, పంప్డ్ స్టోరేజి ప్రాజెక్టు సైట్ లను హెలికాప్టర్ ద్వారా పరిశీలించారు. ఏరియల్ వ్యూ అనంతరం రోడ్డు మార్గంలో ప్రాజెక్టును సందర్శించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మీడియాతో మాట్లాడుతూ, మొత్తం 2,800 ఎకరాల్లో ఈ ప్రాజెక్టు నిర్మిస్తున్నారని, ఇంత భారీ ప్రాజెక్టును మన రాష్ట్రంలో నిర్మిస్తున్నారంటే చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఇటువంటి సమీకృత ప్రాజెక్టు దేశంలో మరెక్కడా లేదని వెల్లడించారు.

వివరాలు 2లో..

## చంద్రబాబు ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం పోలవరం ప్రాజెక్ట్ ను పూర్తి చేస్తాం

- పోలవరం గురించి మాట్లాడే అర్హత వైసీపీకి లేదన్న నిమ్మల
- పోలవరం ప్రాజెక్ట్ ను వైసీపీ ప్రభుత్వం 20 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లిందని విమర్శ
- డయాఫ్రమ్ వాల్ ను ధ్వంసం చేసిందని మండిపాటు



పెన్ పవర్ డెస్క్:పోలవరం ప్రాజెక్ట్ ను రాజీవ్ ప్రతాప్ రూఢీ నేతృత్వంలోని 30 మంది పార్లమెంటరీ కమిటీ సభ్యుల బృందం నేడు సందర్శించింది. వారితో పాటు రాష్ట్ర నీటిపారు దల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా

వివరాలు 2లో..

# రూ.6,700 కోట్లు పెండింగ్ బిల్లులు విడుదల..
# సీఎం చంద్రబాబు ఆమోదం

### వివిధ శాఖలకు నిధుల విడుదల ఇలా..

- ఉద్యోగుల జీపీఎఫ్ బకాయిలు - రూ. 519 కోట్లు
- పోలీసుల సరెండర్ లీవ్స్ బకాయిలు - రూ.214 కోట్లు
- సీపీఎస్ బకాయిలు - రూ.300 కోట్లు
- టీడీఎస్ పెండింగ్ బిల్లులు - రూ.265 కోట్లు
- విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు - రూ.788 కోట్లు
- చిన్న కాంట్రాక్టర్లకు - రూ.586 కోట్లు. రూ.10 లక్షల లోపు బిల్లులున్న 26 వేల మంది కాంట్రాక్టర్లకు చేకూరనున్న లబ్ధి.
- అమరావతి కౌలు రైతులకు - రూ.241 కోట్లు
- 6 వేల మంది చిన్న వ్యాపారులకు - రూ.100 కోట్లు
- ఎన్టీఆర్ వైద్యసేవకు - రూ.500 కోట్లు
- విద్యుత్ శాఖకు - రూ.500కోట్లు



పెన్ పవర్ డెస్క్: సంక్రాంతి కానుకగా పెండింగ్ బిల్లులు, బకాయిలు చెల్లించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోదం తెలిపారు. ఈ మేరకు ఆర్థిక శాఖపై జరిగిన సమీక్షలో సీఎం ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆర్థిక శాఖ స్థితిగతులు, పెండింగ్ బిల్లుల విడుదలపై ఆర్థిక శాఖ అధికారులతో సీఎం చర్చించారు. విద్యార్థులు, ఉద్యోగులు, పోలీసు శాఖకు సంబంధించిన పెండింగ్ బిల్లులపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. చిన్నస్థాయి పనులు చేసి పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న

వివరాలు 2లో..

## ప్రతి సంక్రాంతికి నేను మా ఊరికి ఎందుకు వెళతానంటే...!



వివరాలు 2లో..

- ఊరికి వెళ్లి అందరితో సంతోషంగా గడపాలన్న చంద్రబాబు
- సొంత ఊరికి వెళ్లి నలుగురితో కలవడాన్ని అలవాటు చేసుకోవాలన్న సీఎం
- మానవ సంబంధాలు తగ్గిపోతున్నాయని వ్యాఖ్యలు
- ఈ సమయంలో అందరూ ఒక చోట కలవడం అవసరమని స్పష్టీకరణ

## దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిపై హైడ్రా కమిషనర్ కీలక వ్యాఖ్యలు



- నాలుగు నెలల్లో ఈ చెరువు ఎఫ్‌టీఎల్‌తో పాటు బఫర్ జోన్‌ను ఫిక్స్ చేస్తామన్న రంగనాథ్
- ఎలాంటి వివాదాలకు ఆస్కారం లేకుండా శాశ్వత పరిష్కారం చూపుతామని వెల్లడి
- శాస్త్రీయ పద్ధతుల్లో అధ్యయనం చేశాక తుది నివేదికను రూపొందిస్తామని వెల్లడి

వివరాలు 2లో..

## ఢిల్లీ లిక్కర్ పాలసీపై కాగ్ నివేదిక లీక్...



- 2021లో కొత్త లిక్కర్ పాలసీ తీసుకువచ్చిన ఢిల్లీ ప్రభుత్వం
- అవినీతి జరిగినట్లు ఆరోపణలు దర్యాప్తు చేస్తున్న సీబీఐ, ఈడీ
- తాజాగా కాగ్ నివేదికలో అంశాలు ఇవేనంటూ కథనాలు

పెన్ పవర్ డెస్క్:వివాదాస్పద ఢిల్లీ లిక్కర్ పాలసీపై కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) నివేదిక తాజాగా లీక్ అయినట్టు తెలుస్తోంది. లీకైన వివరాల మేరకు... లిక్కర్ పాలసీలో అవకతవకల కారణంగా ప్రభుత్వానికి

వివరాలు 2లో..

## జగన్ వస్తున్నారని తెలిసి కూడా అంతసేపు పవన్ కల్యాణ్ అక్కడెందుకు ఉన్నారు?

- జగన్ వస్తుంటే ట్రాక్టర్లు అడ్డుపెట్టి అడ్డుకోవాలనుకున్నారని భూమన మండిపాటు
- ప్రభుత్వాన్ని తిట్టించడానికి తాము డబ్బులు ఇచ్చామని ఆనం అనడం దారుణమని వ్యాఖ్య
- జగన్ వచ్చేంత వరకు తమను ఆసుపత్రిలోకి కూడా అనుమతించలేదన్న భూమన

వివరాలు 2లో..



## వైఎస్ అభిషేక్ రెడ్డి భౌతికకాయానికి నివాళులు అర్పించిన జగన్

- తీవ్ర అనారోగ్యంతో తుదిశ్వాస విడిచిన వైఎస్ అభిషేక్ రెడ్డి
- పులివెందులలో అంత్యక్రియలు
- సతీసమేతంగా పులివెందుల చేరుకున్న జగన్

వివరాలు 2లో..



## గవర్నర్ తీరు చిన్నపిల్లల చేష్టల మాదిరి ఉంది



- రాష్ట్ర గవర్నర్ పై మరోసారి విమర్శలు గుప్పించిన స్టాలిన్
- అసెంబ్లీకి వచ్చినా ప్రసంగించకుండా వెళ్లిపోయారని విమర్శ
- రాజ్యాంగం ప్రకారం గవర్నర్ బాధ్యతలను నిర్వహించలేకపోతున్నారని వ్యాఖ్య

తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవికి, రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య కొంత కాలంగా భేదాభిప్రాయాలు కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో గవర్నర్ పై ముఖ్యమంత్రి స్టాలిన్

వివరాలు 2లో..

## లాస్ ఏంజెలెస్ కార్చిచ్చు... రూ. 10 వేల కోట్ల విలాసవంతమైన భవంతి దగ్ధం



పెన్ పవర్ డెస్క్:అమెరికాలోని లాస్ ఏంజెలెస్ నగరాన్ని కార్చిచ్చు బుగ్గి చేస్తోంది. ఎక్కడ చూసినా కాలిపోయి బూడిదగా మారిన ఇళ్లు కనిపిస్తున్నాయి. ఎగసి పడుతున్న మంటలు, పొగ అంతరిక్షంలో ఉన్న ఉపగ్రహాలకు కూడా కనిపిస్తున్నాయి. అత్యంత సంపన్నమైన నగరంగా పేరుగాంచిన లాస్ ఏంజెలెస్ ఇప్పుడు మరుభూమిని తలపిస్తోంది. పసిఫిక్ పాలిసేడ్స్ ప్రాంతంలో అత్యంత ఖరీదైన విలాసవంతమైన భవనాన్ని కార్చిచ్చు బుగ్గి చేసింది. ఆ భవనం విలువ దాదాపు 125 మిలియన్ డాలర్లు ఉంటుందని అంతర్జాతీయ మీడియా పేర్కొంది. అంటే మన కరెన్సీ ప్రకారం ఆ భవనం విలువ రూ. 10,375 కోట్లు. ఆ భవనంలో 18 పడక గదులు ఉన్నాయి. ఈ భవంతి లుమినార్ టెక్నాలజీస్ సీఈఓ ఆస్టిన్ రస్సెల్ ది. మరోవైపు, మొత్తం ఆస్తి నష్టం 150 బిలియన్ డాలర్లకు (రూ. 12.9 లక్షల కోట్లు) పెరగొచ్చని అక్యూవెదర్ సంస్థ అంచనా వేసింది. ఈ కార్చిచ్చు

వివరాలు 2లో..

- లాస్ ఏంజెలెస్ ను బుగ్గి చేస్తున్న కార్చిచ్చు
- మరుభూమిని తలపిస్తున్న సంపన్న నగరం
- ఆస్తి నష్టం 150 బిలియన్ డాలర్లకు పెరగొచ్చని అక్యూవెదర్ అంచనా

## ఎడిటర్ వ్యూ

# మంచుకొండల్లో పొంచి ఉన్న ముప్పు

టిబెట్ భూభాగంతో ఉన్న టెక్టోనిక్ ప్లేట్లతో సంఘర్షిస్తున్నాయి. ఇప్పటికే, ఏడాదికి 2 మిల్లీ మీటర్ల చొప్పున భారత భూభాగం కూడా తగ్గుతున్నట్లు ఇటీవలి అధ్యయనాలు చెబుతున్నాయి. ఇది, రాబోయే కాలంలో మరింత భయానక భూకంపాలకు కారణమవుతుందా..?హిమాలయాలకు భూకంపం టెన్షన్ పట్టుకుంది. చల్లని వాతావరణాన్ని పంచే హిమాలయాల భూగర్భంలో తీవ్రమైన యుద్ధమే జరుగుతుంది. ఖండాలను చీల్చే టెక్టోనిక్ ప్లేట్ల మధ్య ఘర్షణతో.. హిమాలయన్ రీజన్ భయంకరమైన భూకంపాలకు కారణం అవుతోంది. అసలు, ఆ ప్రాంతంలో ఏం జరుగుతోంది..? టెక్టోనిక్ ప్లేట్ల సంఘర్షణతో వచ్చిన టెన్షన్ ఏంటీ..? రీసెంట్‌గా వచ్చిన టిబెట్ భూకంపానికి మించిన డేంజర్ భవిష్యత్తును భయపెడుతోందా..?విశ్వంలోనే అత్యంత అందమైన గ్రహం భూమి అంటారు. భూమిపైన వాతావరణం ఎంత అందంగా ఉంటుందోనని సంబరపడతారు. అయితే, భూమి లోపల ఏం జరుగుతుందో అందరికీ తెలియకపోవచ్చు. ఈ అందం కింద ఎంత విధ్వంస్వం దాగుందో అర్థం కాదు. ఇక, భారతదేశానికి తలమానికైన అద్భుత హిమాలయ ప్రాంతం కింద కూడా ఘోరమైన సంఘర్షణ జరగుతోందని ఎప్పటి నుండో అధ్యయనాలు చెబుతున్నాయి. హిమాలయన్ రీజన్‌లో రెండు భూ ఫలకాల మధ్య భారీ వత్తిడి పెరుగుతోంది. ఇది, భారత్, టిబెట్ దేశాల్లో దేనినైనా చీల్చడానికి అవకాశం ఉంది.ఈ ఏరియాలో రాబోయే తీవ్రమైన భూకంపాలతో ఒక ప్రాంతం సర్వనాశనమయ్యే ప్రమాదమూ ఉందనేది నిపుణుల అభిప్రాయం. ఇదే ఇప్పుడు భారత్‌ను కూడా భయపెడుతోంది. కొన్నేళ్లుగా హిమాలయన్ ప్రాంతంలో టెక్టోనిక్ ప్లేట్ల మధ్య మార్పులు కనిపిస్తున్నాయి. చాప కింద నీరులా.. ఈ ప్రాంత భూభాగం కింద టెక్టోనిక్ ప్లేట్లు జారిపోతూ ఉన్నాయి. టిబెట్, నేపాల్ సరిహద్దుల్లో భారీ భూకంపం సంభవించింది. జనవరి 7న సంభవించిన ఈ భయానక భూకంపంలో 126 మంది ప్రాణాలు కోల్పోగా.. 188 మంది గాయపడ్డారు. 400 వందల కంటే ఎక్కువ మంది భవన శిథిలాల కింద చిక్కుకున్నారు. ఇప్పటికీ ఇక్కడ సహాయక చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇది ఎంత తీవ్రంగా వచ్చిందంటే.. 24 గంటల్లో దాదాపు 20 సార్లు భూమి కంపించింది. రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 7.1గా నమోదైంది. జనవరి 8న సంభవించిన భూకంప తీవ్రంత 6.58గా నమోదయ్యింది.వరుసగా వచ్చిన ప్రకంపనల్లో 10 సార్లు 6 తీవ్రతతో భూకంపం ఏర్పడింది. భూకంపాలకు ప్రసిద్ధి చెందిన టిబెట్ ప్రాంతంలో గత సంవత్సరం 100 భూకంప సంఘటనలు జరగ్గా అవి కనీసం 3.0 తీవ్రతతో వచ్చినట్లు డేటా వెల్లడిస్తోంది. అయితే, 7 తీవ్రతకు మించిన చాలా తక్కువే అయినప్పటికీ.. 20వ శతాబ్దం ప్రారంభం నుండి ఇప్పటి వరకూ 7 తీవ్రత దాటిన భూకంప సంఘటనలు 9 సార్లు వచ్చినట్లు తెలుస్తోంది. ఇక, ఇప్పుడొచ్చిన భూకంప తీవ్రతకు వెయ్యి కంటే ఎక్కువ ఇళ్లు దెబ్బతిన్నాయి. ఈ ప్రాంతంలో భారీ జనసాంద్రత ఉండటం వల్ల వందల మంది నిరాశ్రయులుగా మారాల్సి వచ్చింది.ఈ భూకంప ప్రభావం ఒక్క టిబెట్‌ను మాత్రమే కాకుండా నేపాల్, భారత్‌లలో కూడా కనిపించింది. టిబెట్‌లోని డింగ్రీ కౌంటీ చుట్టుపక్కల ప్రాంతాల్లో భూకంప తీవ్రత అధికంగా ఉంది. ఈ భూకంపం ధాటికి భవనాలు నేలమట్టం అయ్యాయి. టిబెట్ సరిహద్దుని ఆనుకుని ఉన్న నేపాల్‌లోని 7 జిల్లాల్లో భూకంపం ప్రభావం కనిపించింది. నేపాల్-టిబెట్ సరిహద్దుకు 93 కిలోమీటర్ల దూరంలోని లబుచె ప్రాంతంలో ఉదయం 6.30 గంటలకు ఈ భూకంపం సంభవించింది. టిబెట్‌లోని షిజాంగ్‌లో 10 కి.మీ లోతున భూకంప కేంద్రం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. మొత్తం ఆరుసార్లు భూకంపం వచ్చినట్టు చెప్పారు., టిబెట్‌లో విధ్వంసం సృష్టించిన ఈ భూకంప కేంద్రం.. నేపాల్-భూటాన్ సరిహద్దు వైపు ఉన్న ఎవరెస్టు శిఖరానికి కేవలం 80 కిలోమీటర్ల దూరంలోనే ఉంది. భూకంపానికి కారణమైన కేంద్ర భాగం.. భూ ఉపరితలం నుంచి 10 కి. మీ. లోతులో ఉన్నట్లు భూకంప పరిశీలకులు వెల్లడించారు. ఈ ప్రాంతాన్ని లాసా రీజియన్ అని పిలుస్తున్నారు. ఇది హిమాలయన్ ప్రాంతంలో భౌగోళికంగా అత్యంత కీలకమైన ప్రదేశంగా ఉంది. ఈ ప్రాంతానికి ఉత్తరం వైపు.. బ్యాంగాంగ్- నుజి యాంగ్ జోన్ ఉండగా.. దక్షిణం వైపు ఇండస్- యార్లింగ్ జాంగ్బో సరిహద్దులు ఉంటాయి.ఇక్కడ భూ ఫలకాల్లో మార్పులు సంభవించినప్పుడల్లా దాని ప్రభావం ఈ ప్రాంతంపై పడుతుంది. అందుకే తరచూ ఇక్కడ భూకంపాలు ఏర్పడుతుంటాయి. గత రికార్డులు కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేసాయి. ఇండియన్, యురేషియన్ టెక్టోనిక్ ప్లేట్ల మధ్య నిత్యం జరుగుతున్న ఘర్షణలు ఈ భూకంపాలకు కారణం అవుతున్నాయి. అయితే, భవిష్యత్‌లో మరింత ప్రమాదకరమైన భూకంపాలు వచ్చే అవకాశమున్నట్లు శాస్త్రవేత్తలు చెబుతున్నారు.పురాతన ఖండం గోండ్వానాలో ఒక భాగంగా ఉన్న భారత భూభాగం.. 10 కోట్ల సంవత్సరాల క్రితం ఇతర శకలాల నుంచి భారత టెక్టోనిక్ ప్లేట్‌గా విడిపోయింది. ఇది ఉత్తరం వైపు కదులుతూ వచ్చింది. ప్రస్తుతం, భారత ఉపఖండం, దక్షిణ చైనా, పశ్చిమ ఇండోనేషియాలో కొంత భాగం వరకు ఈ ప్లేట్ విస్తరించి ఉంది. ఇది 5 కోట్ల సంవత్సరాల నుంచి యురేషియన్ ప్లేట్‌ను ఢీ కొడుతూ ఉంది. దాని ప్రభావంతోనే హిమాలయ శ్రేణులు ఏర్పడ్డాయి. ప్రస్తుతం, ఈ టెక్టోనిక్ ప్లేట్.. యురేషియన్ ప్లేట్ వైపు ఏటా 5 సెంటీమీటర్ల మేర కదులుతూ.. దాన్ని ఢీకొంటుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.గతంలో కూడా హిమాలయాల మధ్య భాగాలైన నేపాల్‌లోని ఖాట్మండు, భారతదేశంలోని డెహ్రా డూన్ మధ్య గతంలో పెద్ద భూకంపం సంభవించిందనీ.. భవిష్యత్తులో అలాంటి మరో భూకంపం వస్తుందని శాస్త్రవేత్తలు అనుమానిస్తున్నారు. అందులోనూ, భారతీయ టెక్టోనిక్ ప్లేట్ హిమాలయాల క్రింద సంవత్సరానికి 1.8 సెంటీమీటర్ల మేర ఒక పెద్ద లోపంతో కదులుతున్నట్లు తెలుస్తోంది. ఇది ఆసియా వైపు భారతదేశ మొత్తం ప్లేట్ కదలికలో మూడింట ఒక వంతు. అంటే, సంవత్సరానికి 5.4 సెంటీమీటర్లు. ఇక, మిగిలిన ప్లేట్ కదలిక రేటు టిబెట్, మధ్య ఆసియాలోని ఇతర ప్రాంతాల్లో ఉంది.

## రూ.6,700 కోట్లు పెండింగ్ బిల్లులు విడుదల.. సీఎం చంద్రబాబు ఆమోదం

- మొదటి పేజీ తరువాయి

బిల్లులు ఇవ్వడంపై సీఎం ప్రధానంగా చర్చించారు. సమీక్ష అనంతరం పలు పెండింగ్ బిల్లులు, బకాయిలు చెల్లించేందుకు చంద్రబాబు ఆమోదం తెలిపారు.

సమీక్ష అనంతరం ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మీడియాతో మాట్లాడుతూ.. సంక్రాంతి కానుకగా బకాయిలు చెల్లిస్తున్నామన్నారు. వివిధ వర్గాలకు చెల్లించాల్సిన రూ.6,700 కోట్లు విడుదలకు సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. విద్యార్థులు, పోలీసు శాఖ, ప్రభుత్వ ఉద్యోగులు, చిన్న కాంట్రాక్టర్లు, వివిధ వర్గాలకు సంబంధించిన బిల్లులను చెల్లిస్తున్నట్లు వెల్లడించారు. ఇందులో కేవలం ఉద్యోగులకే రూ.1,300 కోట్లు ఇస్తున్నామన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ముందుకెళు న్నామని ఈ సందర్భంగా పయ్యావుల కేశవ్ అన్నారు.

## లాస్ ఏంజెలెస్ కార్చిచ్చు... రూ. 10 వేల కోట్ల విలాసవంతమైన భవంతి దగ్ధం

- మొదటి పేజీ తరువాయి

అమెరికా బీమా రంగంపై తీవ్ర ప్రభావం చూపించబోతోంది. బీమా రంగం కుదేలయ్యే పరిస్థితి నెలకొంది. జేపీ మోర్గాన్, మార్నింగ్ స్టార్ అంచనాల ప్రకారం బీమా సంస్థలకు 20 బిలియన్ డాలర్ల వరకు నష్టం రావచ్చని అంతర్జాతీయ మీడియా తెలిపింది.

## గ్రీన్‌కో సోలార్ పార్క్‌తో భారీగా ఉపాధి అవకాశాలు

- మొదటి పేజీ తరువాయి

సోలార్ పవర్ రంగంలో గ్రీన్ కో కంపెనీకి అంతర్జాతీయస్థాయిలో మంచి పేరుందని తెలిపారు. గ్రీన్ కో మన దేశంలో లక్షన్నర కోట్ల రూపాయల పెట్టుబడి పెడుతోందని, అందులో భాగంగా మన రాష్ట్రంలో రూ.35 వేల కోట్ల పెట్టుబడి పెడుతోందని వివరించారు. గ్రీన్ కో సోలార్ పవర్ కంపెనీ ద్వారా లక్షల మందికి ఉపాధి లభిస్తుందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. కాగా, ఈ ప్రాజెక్టు భూమి విషయంలో రెవెన్యూ, అటవీశాఖ మధ్య చిన్న వివాదం ఏర్పడిందని తెలిపారు. ఈ వివాదాన్ని సామరస్య పూర్వకంగా పరిష్కరించాలని కేంద్రాన్ని కోరామని వెల్లడించారు. భవిష్యత్తులో గ్రీన్ కో సోలార్ పార్క్ ప్రాజెక్టు పర్యాటక కేంద్రం కానుందని పవన్ వ్యాఖ్యానించారు. ఈ ప్రాజెక్టుకు కేంద్రం కూడా తగిన సహకారం అందించాలని ఆశిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే రూ.12 వేల కోట్ల పెట్టుబడులు పెట్టిందని, ఈ ప్రాజెక్టు వల్ల జిల్లాకు, రాష్ట్రానికే కాదు... దేశానికి కూడా మంచి పేరొస్తుందని తెలిపారు. ఇక, సీఎస్ఆర్ నిధుల ద్వారా సంస్థ పలు సామాజిక కార్యక్రమాలు చేపట్టాలని కోరుతున్నానని అన్నారు. పాఠశాలలు, సేంద్రియ సాగు, గోవుల సంతతి పెంచేందుకు పాటుపడాలని పిలుపునిచ్చారు.

## గవర్నర్ తీరు చిన్నపిల్లల చేష్టల మాదిరి ఉంది

- మొదటి పేజీ తరువాయి

మరోసారి విమర్శలు గుప్పించారు. తమిళనాడు అభివృద్ధిని గవర్నర్ జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. అసెంబ్లీకి వచ్చినా ప్రసంగించకుండానే మధ్యలో వెళ్లిపోయారని విమర్శించారు. ఆయన వ్యవహరిస్తున్న తీరు చిన్నపిల్లల చేష్టల మాదిరి ఉందని అన్నారు. రాజ్యాంగం ప్రకారం గవర్నర్ బాధ్యతలను నిర్వహించలేకపోతున్నారని చెప్పారు.ఇటీవల అసెంబ్లీ సమావేశాల సందర్భంగా జాతీయ గీతాన్ని ఆలపించలేదని ఆరోపిస్తూ ప్రసంగం చేయకుండానే గవర్నర్ ఆర్ఎన్ రవి వెళ్లిపోయారు. ఈ పరిణామంతో ప్రభుత్వానికి, గవర్నర్ కు మధ్య మరోసారి విభేదాలు ఏర్పడ్డాయి.


## ఢిల్లీ లిక్కర్ పాలసీపై కాగ్ నివేదిక లీక్...

- మొదటి పేజీ తరువాయి

రూ.2,026 కోట్ల నష్టం వాటిల్లిందని కాగ్ పేర్కొంది.

మద్యం లైసెన్సుల జారీలో అక్రమాలు జరిగాయని, నిపుణుల కమిటీ సిఫారసులను పక్కనబెట్టారని వివరించింది. టెండర్లలో బిడ్డింగ్ వేసిన కంపెనీల ఆర్థిక పరిస్థితిని ఎలాంటి పరిశీలన చేయలేదని తెలిపింది. నష్టాల్లో ఉన్న కంపెనీలకు కూడా బిడ్లు వేసే అవకాశం కల్పించారని, పైగా ఆ కంపెనీల లైసెన్సులను కూడా పునరుద్ధరించారని కాగ్ వెల్లడించింది. నాటి డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియా ఆధ్వర్యంలోని మంత్రుల బృందం లిక్కర్ పాలసీలో కీలక నిర్ణయాలు తీసుకునేటప్పుడు లెఫ్టినెంట్ గవర్నర్ ఆమోదం తీసుకోలేదని పేర్కొంది. లిక్కర్ పాలసీని సరిగ్గా అమలు చేయడంలో ఆప్ ప్రభుత్వం విఫలమైందని, తద్వారా లిక్కర్ పాలసీ లక్ష్యాలను ప్రభుత్వం అందుకోలేకపోయిందని కాగ్ స్పష్టం చేసింది. 2021 నవంబరులో ఢిల్లీ సర్కారు తీసుకువచ్చిన కొత్త లిక్కర్ పాలసీ ప్రకంపనలు సృష్టించింది. ఇందులో అవినీతి జరిగిందంటూ సీబీఐ, ఈడీ దర్యాప్తు చేపట్టడం... ఆప్ ప్రభుత్వ పెద్దలు అరవింద్ కేజ్రీవాల్, మనీశ్ సిసోడియా జైలుకు వెళ్లడం తెలిసిందే.

# భారతీయ సంస్కృతి -వారసత్వం: యువతే




నేడు ప్రపంచంలో యువ జనాభా అధికంగా ఉన్నది భారతదేశంలోనే. వివేకానందుడి జన్మదినమైన జనవరి 12వ తేదీని 1985 నుంచి ఏటా జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకొంటున్నాం. ఆధునిక ప్రపంచంలో ఎదురవుతున్న సవాళ్లను అధిగమించి జీవితంలో ముందడుగు వేసేలా యువతరాన్ని చైతన్యపరచడమే యువజన దినోత్సవ లక్ష్యం. జాతీయ యువజన దినోత్సవం 2025 అంశం : చరిత్ర, ప్రాముఖ్యత, శుభాకాంక్షలు, వేడుక ఆలోచనలు, ప్రసంగం, కార్యకలాపాలు, సందేశాలు.

జనవరి 12, 1863న స్వామి వివేకానంద నాటి బెంగాల్ ప్రెసిడెన్సీ లోని కలకత్తాలో జన్మించారు. తల్లిదండ్రులు పెట్టిన పేరు నరేంద్రనాథ్ దత్తా. మూఢనమ్మకాలపై పోరాడిన, విగ్రహారాధనను వ్యతిరేకించిన నరేన్..19వ శతాబ్దపు ఆధ్యాత్మికవేత్త రామకృష్ణ పరమహంసకు శిష్యుడయ్యారు.

పరమహంస మరణానంతరం నరేన్ 23 ఏళ్లకే సన్యాసం స్వీకరించి స్వామి వివేకానందగా మారారు. దేశం లోని అనేక ప్రాంతాల్లో1888 నుండి 93 వరకు పర్యటించారు.తన బోధనలతో దేశ ప్రజానీకాన్ని ప్రభావితం చేసిన స్వామి వివేకానంద 1902 జులై 4న నిర్యాణము పొందారు.

భారతదేశ యువతలో స్వామి వివేకానంద వాక్కులు ఎన్నటికీ స్ఫూర్తి నింపుతూనే ఉంటాయి. 'మీరు బలహీనులమని భావిస్తే బలహీనులే అవుతారు. బలీయ శక్తులమని భావిస్తే బలీయ శక్తులుగానే ఎదుగుతారు. నిరంతర కృషితో ఉన్నత శిఖరాలకు ఎదగండి' అంటూ ఆయన ఉద్బోధించారు.

రామకృష్ణ మఠం, రామకృష్ణ మిషన్‌ను స్థాపించిన వివేకానంద భారతదేశంలోని ప్రజలలో జాతీయతా భావాన్ని నింపారు.

భారతదేశంలో హిందూమతం పునరుజ్జీవనం వెనుక ఒక ప్రధాన శక్తిగా పరిగణించబడ్డారు. వివేకానంద చికాగోలో.. పాశ్చాత్య ప్రపంచానికి హిందూమతాన్ని పరిచయం చేస్తూ 1893లో చేసిన ప్రసిద్ధ ప్రసంగంతో ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నాడు. అతని సంచలన ప్రసంగం అన్ని మతాల ఐక్యతను మరియు పరస్పర గౌరవం యొక్క అవసరాన్ని నొక్కి చెప్పింది. అన్ని దారులు ఒకే దైవిక సత్యానికి దారితీస్తాయని, చిన్నపాటి వర్గవాదం నుండి మానవాళిని ఎదగాలని ఆయన ఉద్బోధించారు. మతోన్మాద ప్రమాదాల గురించి కూడా ఆయన హెచ్చరించాడు. సమాజాన్ని ఉద్ధరించడానికి అనుసరించాల్సిన మార్గాలను సూచించారు.ఆయన ప్రసంగాలు యువకుల్లో చైతన్యం నింపుతాయి. పురాతన భారతీయ జ్ఞానంలో పాతుకుపోయిన అతని ఆలోచనలు, 21వ శతాబ్దపు సవాళ్లకు పరిష్కారాలను అందిస్తూ ఆధునిక యుగంలో అత్యంత సందర్భోచితంగా ఉన్నాయి. వ్యక్తిగత అభివృద్ధి నుండి సామాజిక పరివర్తన వరకు, అతని బోధనలు వ్యక్తులను ప్రేరేపిస్తాయి మరియు దేశాలను పురోగతి మరియు సామరస్యం వైపు నడిపిస్తాయి.

స్వామి వివేకానంద యువతను దేశ ప్రగతికి వెన్నెముకగా భావించారు. అతను యువ మనస్సుల యొక్క అపారమైన సామర్థ్యాన్ని విశ్వసించాడు మరియు ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ మరియు ఉద్దేశ్య భావాన్ని పెంపొందించుకోవాలని వారిని ప్రోత్సహించాడు. "లేవండి, మేల్కొలపండి మరియు లక్ష్యాన్ని చేరుకునే వరకు ఆగకండి" అనే అతని ప్రసిద్ధ ప్రబోధం వివిధ రంగాలలో రాణించటానికి ప్రయత్నిస్తున్న యువకులతో ప్రతిధ్వనిస్తుంది. అతను యువతను మార్పు యొక్క టార్చ్ బేరర్లుగా ఊహించాడు, వారి శక్తి, ఆదర్శవాదం మరియు ఆవిష్కరణ ద్వారా సమాజాన్ని మార్చగలరు. పరధ్యానం మరియు అనిశ్చితితో గుర్తించబడిన యుగంలో, అతని బోధనలు యువత తమ శక్తిని నిర్మాణాత్మకంగా ఉపయోగించుకునేలా మరియు సమాజానికి అర్థవంతంగా దోహదపడేలా ప్రేరేపిస్తాయి. నైతిక ధైర్యం మరియు నైతిక ప్రవర్తనపై ఆయన చూపిన ప్రాధాన్యత ఆధునికత యొక్క సవాళ్లను సమగ్రత మరియు స్థితిస్థాపకతతో పరిష్కరించడానికి యువకులను మరింత సన్నద్ధం చేస్తుంది.

విద్యపై వివేకానంద దృష్టి కేవలం విద్యాపరమైన అభ్యాసానికి మించి విస్తరించింది. జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా, వివేకంతో ఎదుర్కొనేలా నిజమైన విద్య వ్యక్తులకు శక్తినిస్తుందని ఆయన నొక్కి చెప్పారు. అతని దృక్పథం మేధో, భావోద్వేగ మరియు ఆధ్యాత్మిక వృద్ధిని ప్రోత్సహించే సమతుల్య వ్యవస్థను ప్రోత్సహిస్తుంది. వ్యక్తుల సమగ్ర అభివృద్ధితో విద్యను సమలేఖనం చేయడం ద్వారా, అతని బోధనలు సమర్థత మరియు కరుణ రెండింటినీ విలువైన సమాజానికి పునాది వేస్తాయి.

ఆధ్యాత్మికతపై వివేకానంద బోధనలు అంతర్గత శాంతి మరియు పరిపూర్ణతను సాధించడానికి రోడ్‌మ్యాప్‌ను అందిస్తాయి. ధ్యానం, నిస్వార్థ సేవ మరియు భక్తి ద్వారా ప్రజలు తమ నిజస్వరూపాన్ని కనుగొనాలని ఆయన కోరారు. అతని తత్వశాస్త్రం ఆధ్యాత్మిక మరియు భౌతిక సాధనలను సమన్వయం చేస్తుంది, అర్థవంతమైన మరియు సమతుల్య జీవితాన్ని గడపడానికి ఒక మార్గాన్ని అందిస్తుంది. అతను ప్రతి వ్యక్తిలోని స్వాభావిక దైవత్వాన్ని మానవాళికి గుర్తు చేశాడు, ఆత్మవిశ్వాసాన్ని మరియు ఉన్నత ఆదర్శాల సాధనను ప్రోత్సహించాడు. రోజువారీ జీవితంలో ఆధ్యాత్మిక సూత్రాలను వర్తింపజేయాలని సూచించే అతని 'ఆచరణాత్మక వేదాంత' భావన, ప్రాపంచిక పోరాటాలను అధిగమించడానికి మరియు విశ్వంతో ప్రయోజనం మరియు సంబంధాన్ని సాధించడానికి ప్రజలను సన్నద్ధం చేస్తుంది.

వివేకానంద మహిళల సాధికారత సమాజాన్ని రూపొందించడంలో వారి కీలక పాత్రను గుర్తించారు. మహిళల చురుకైన భాగస్వామ్యం లేకుండా ఏ సమాజం పురోగమించదని, వారి విద్య మరియు అభ్యున్నతి కోసం పిలుపునిచ్చారు.

స్వామి వివేకానంద భారతీయ సంస్కృతి మరియు వారసత్వం కోసం భాగస్వామ్య విలువలతో ఐక్యమైన ప్రపంచాన్ని కూడా ఊహించాడు. ప్రపంచ దృక్పథాలను స్వీకరించేటప్పుడు భారతీయులు తమ మూలాలపై గర్వపడాలని ఆయన ప్రోత్సహించారు.

"మనిషికి చేసే సేవ భగవంతుని సేవ" అని వివేకానంద ప్రకటించాడు, నిస్వార్థ సేవ యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పాడు. ఆధునిక సామాజిక న్యాయ ఉద్యమాల సూత్రాలతో అట్టడుగున ఉన్నవారిని బాధలను తగ్గించి, ఉద్ధరించాలన్న ఆయన పిలుపు.

వేగవంతమైన ఆధునిక ప్రపంచంలో, చాలా మంది వ్యక్తులు భౌతిక విజయం ఉన్నప్పటికీ ఒత్తిడి, ఆందోళన మరియు శూన్యత యొక్క భావాన్ని అనుభవిస్తున్నారు. పెరుగుతున్న అసమానతలు మరియు పర్యావరణ సంక్షోభాల యుగంలో, అతని బోధనలు వ్యక్తులు మరియు సంస్థలను మరింత సమానమైన మరియు స్థిరమైన ప్రపంచం వైపు పని చేయడానికి ప్రేరేపిస్తాయి.

స్వామి వివేకానంద బోధనలు సమయం మరియు భౌగోళిక శాస్త్రాన్ని అధిగమించాయి, దేశ నిర్మాణానికి మూల స్తంభంలాంటి యువతరంలో స్ఫూర్తి నింపడానికి స్వామి వివేకానంద అనేక ఉత్తేజకర ప్రసంగాలు చేశారు. 'లేదు, కాదు అని ఎన్నటికీ అనకండి. మీలో అనంతమైన శక్తి ఉంది. మీరు సాధించలేనిదంటూ ఏదీ లేదు' అని యువతను కార్యోన్ముఖం చేశారు. ఏ దేశం పురోగతి సాధించాలన్నా యువతను విజ్ఞానవంతులుగా, నిపుణులుగా తీర్చిదిద్దుకోవాలి. ముఖ్యంగా 'ఆచరణ ద్వారా అభ్యసన' విధానానికి ప్రాధాన్యమివ్వాలి. విద్యాసంస్థలు యువతను ఉద్యోగులుగా కాకుండా, వ్యవస్థాపకులుగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలి. తల్లిదండ్రులు, అధ్యాపకులు విద్యార్థుల్లో విజ్ఞానంతో పాటు నైతిక విలువలు, చొరవ, ఉత్సాహాలను పెంపొందించాలి. ఉన్నత శిఖరాలను అందుకోవాలనే లక్ష్యంతో దీక్షగా శ్రమిస్తే ఆశించిన గమ్యాన్ని చేరుకోవచ్చని స్వామి వివేకానంద ప్రబోధించారు. చిత్తశుద్ధి, అంకితభావం, నిరంతర శ్రమతో ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్ళే యువతీ యువకులు సాధించలేనిదంటూ ఏదీ ఉండదు. యువతలో అనంతమైన శక్తి నిబిడీకృతమై ఉంది. దాన్ని వ్యక్తీకరించే మార్గాలను కల్పించడం ప్రభుత్వ విధి. ఆ మార్గాల్లో దూసుకెళ్ళడం యువత కర్తవ్యం. ఐక్యరాజ్య సమితి ప్రకటించిన 17 సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను 2030కల్లా సాధించడానికి యువత పాత్రే కీలకం.



ప్రొఫెసర్ డాక్టర్ శ్రీగౌరి కోసూరి
సవీత స్కూల్ ఆఫ్ లా,
సవీత విశ్వవిద్యాలయం, చెన్నై.

## దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిపై హైడ్రా కమిషనర్ కీలక వ్యాఖ్యలు

**పెన్ పవర్ డెస్క్:** త్వరలో దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ వివాదానికి తెరదించుతామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. ఈరోజు ఆయన హైడ్రా కార్యాలయంలో దుర్గం చెరువు పరిసరవాసులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... నాలుగు నెలల్లో ఈ చెరువు ఎఫ్‌టీఎల్‌తో పాటు బఫర్ జోన్‌ను నిర్ధారిస్తామని చెప్పారు. ఎలాంటి వివాదాలకు ఆస్కారం లేకుండా నాలుగు నెలల్లో శాశ్వత పరిష్కారం చూపుతామన్నారు. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లను నిర్ణయిస్తామన్నారు. ఎఫ్‌టీఎల్ నిర్ధారణ విషయంలో సంబంధిత ప్రభుత్వ శాఖలతో పాటు ఐఐటీ, బిట్స్ పిలానీ, జేఎన్‌టీయూ వంటి విద్యా సంస్థల ఇంజినీర్లను కూడా భాగస్వామ్యం చేస్తామన్నారు. నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్, సర్వే ఆఫ్ ఇండియా, సర్వే ఆఫ్ తెలంగాణ, రెవెన్యూ, ఇరిగేషన్, జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ ఇలా అన్ని శాఖలను ఇందులో భాగస్వామ్యం చేసి సమస్యకు పరిష్కారం చూపుతామన్నారు. శాటిలైట్ ఇమేజ్, సర్వే ఆఫ్ ఇండియా రికార్డులను శాస్త్రీయ పద్ధతుల్లో అధ్యయనం చేశాక తుది నివేదికను రూపొందిస్తామన్నారు.

ఇదిలా ఉండగా, దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్‌కు సంబంధించి గతంలో హెచ్ఎండీఏ ఇచ్చిన ప్రిలిమినరీ నోటిఫికేషన్‌పై పరిసర ప్రాంతాల నివాసితుల అభ్యంతరాలను రంగనాథ్ పరిశీలించారు. ఆ తర్వాత వారి వాదనలను రికార్డ్ చేశారు. ఈ సమావేశంలో ఆరు కాలనీలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

## జగన్ వస్తున్నారని తెలిసి కూడా అంతసేపు పవన్ కల్యాణ్ అక్కడెందుకు ఉన్నారు?

**పెన్ పవర్ డెస్క్:** తిరుపతి తొక్కిసలాట ఘటనలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను జగన్ పరామర్శించేందు వెళ్లిన సమయంలో అక్కడ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మీడియాతో మాట్లాడుతూ ఉండటంపై వైసీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. జగన్ వస్తునన్నారని తెలిసి కూడా అంతసేపు పవన్ అక్కడెందుకున్నారని ప్రశ్నించారు. అది ఉద్దేశపూర్వకంగా చేసింది కాదా? అని ప్రశ్నించారు. జగన్ ఆసుపత్రికి రాకుండా కుట్ర చేసింది నిజం కాదా? అని అడిగారు.

మాజీ ముఖ్యమంత్రి వస్తుంటే ట్రాక్టర్లు అడ్డుపెట్టి అడ్డుకోవాలనుకున్నారని భూమన మండిపడ్డారు. ముఖ్యమంత్రిగా పని చేసిన వ్యక్తికి కనీస భద్రత ఇవ్వాలని కూడా తెలియదా? అని ప్రశ్నించారు. జగన్ పరామర్శ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చేసిన వ్యాఖ్యలు దారుణంగా ఉన్నాయని అన్నారు.

తొక్కిసలాట బాధితులను పరామర్శించి, వారికి ఆర్థిక సాయం చేయాల్సింది పోయి... జగన్ రావడానికి ముందు తాము వారికి డబ్బులిచ్చి ప్రభుత్వాన్ని తిట్టించడానికి వాడుకున్నామని ఆనం అనడం

దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని అన్నారు. మీ అస్తిత్వానికి ఇబ్బంది వస్తుందని ఇలాంటి ఆరోపణలు చేస్తారా? అని మండిపడ్డారు. తాము డబ్బులు ఇచ్చినట్టు నిరూపించాలని... లేకపోతే మంత్రి పదవికి రాజీనామా చేయాలని అన్నారు. వాస్తవానికి జగన్ వచ్చేంత వరకు తమను ఆసుపత్రి వైపు పోలీసులు, అధికారులు వెళ్లనీయలేదని చెప్పారు.

## ప్రతి సంక్రాంతికి నేను మా ఊరికి ఎందుకు వెళతానంటే...!

**పెన్ పవర్ డెస్క్:** పండుగ సమయంలో సొంత ఊరికి వెళ్లి అందరితో సంతోషంగా గడపాలని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. అందుకే తాను ప్రతి సంక్రాంతికి తన స్వగ్రామం నారావారిపల్లెకు వెళతానని చెప్పారు. ఊరికి వెళ్లి నలుగురితో కలవడాన్ని అలవాటు చేసుకోవాలని అన్నారు. తన భార్య భువనేశ్వరి వల్లే తనకు ఇది అలవాటయిందని చెప్పారు. పాతికేళ్ల క్రితం ఆమె పట్టుబట్టి ఈ సంప్రదాయాన్ని మొదలుపెట్టిందని తెలిపారు. ఆ సంప్రదాయాన్ని క్రమం తప్పకుండా పాటిస్తున్నామని చెప్పారు. తెలుగు ప్రజలందరికీ ఆయన సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఇంట్లో సంక్రాంతి కొత్త వెలుగులు, ఆనందం నింపాలని ఆకాంక్షించారు.మానవ సంబంధాలు తగ్గిపోతున్న ఈ సమయంలో... అందరూ ఒక చోట కలవడం, మాట్లాడుకోవడం, సుఖదుఃఖాలను పంచుకోవడం ఎంతో అవసరమని ముఖ్యమంత్రి అన్నారు. మనం ఊరిలో పండుగ చేసుకునేటప్పుడు... ఊరిలోని పేదవాడు కూడా సంతోషంగా ఉండేలా చూడాల్సిన బాధ్యత మనపై ఉందని చెప్పారు. పేదలకు చేయూతనిచ్చి వారిని నిలబెట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. ఈ విధానాన్ని ప్రోత్సహించేందుకే పీ4 కాన్సెప్ట్ పేపర్ ను రేపు విడుదల చేస్తున్నామని తెలిపారు. అన్ని స్థాయిల్లో దీనిపై చర్చ జరిగిన తర్వాత అమల్లోకి తెస్తామని చెప్పారు.

## హైవే ఫుల్

- మొదటి పేజీ తరువాయి

కదులుతున్నాయి. విజయవాడ వైపు వెళ్లే కార్లు, ఇతర వాహనాలతో నందిగామ వై జంక్షన్ వద్ద ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వంతెన నిర్మాణం, అనుబంధ సర్వీస్ రోడ్డు నిర్మాణం కారణంగా రద్దీ పెరిగింది.

**రాచకొండ సీపీ ఆదేశాలతో..**

పండగకు వెళ్తున్న వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. రాచకొండ సీపీ సుధీర్‌బాబు నేతృత్వంలో టాఫిక్ కు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడుతున్నారు. రోడ్డు ప్రమాదాలు జరుగకుండా ప్రధానంగా నేషనల్‌హైవే ట్రాఫిక్‌పై స్పెషల్ ఫోకస్‌పెట్టారు. వాహనాల రద్దీకి అనుగుణంగా అప్పటికప్పుడు ప్రత్యామ్నాయ మర్గాలు పోలీసులు సూచిస్తున్నారు. రాచకొండ కమిషనరేట్‌ట్రాఫిక్ డీసీపీ మల్లారెడ్డి చౌటుప్పల్ పంతంగి టోల్‌ప్లాజాను పరిశీలించారు. పోలీసులు 10 టోల్‌బూత్‌ల ద్వారా ఏపీ వైపు వెళ్తున్న వారిని పంపిస్తున్నారు. హైదరాబాద్ వైపు వచ్చే వారిని 6 గేట్ల ద్వారా పంపిస్తున్నారు.

## వైఎస్ అభిషేక్ రెడ్డి భౌతికకాయానికి నివాళులు అర్పించిన జగన్

**పెన్ పవర్ డెస్క్:** వైసీపీ అధినేత జగన్ బంధువు వైఎస్ అభిషేక్ రెడ్డి తీవ్ర అనారోగ్యంతో మరణించిన సంగతి తెలిసిందే. చికిత్స పొందుతూ హైదరాబాదులోని ఏఐజీ ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచారు. ఇవాళ పులివెందులలో అంత్యక్రియల జరగనున్నాయి. ఈ ఉదయం పులివెందుల చేరుకున్న జగన్, వైఎస్ భారతి దంపతులు అభిషేక్ రెడ్డి భౌతికకాయానికి నివాళులు అర్పించారు. అభిషేక్ రెడ్డి కుటుంబ సభ్యులను జగన్ ఓదార్చారు. వైఎస్ అభిషేక్ రెడ్డి... జగన్ కు సోదరుడి వరుస అవుతారు. అభిషేక్ రెడ్డి వైసీపీ వైద్య విభాగానికి రాష్ట్ర కార్యదర్శిగా ఉన్నారు. ఆయన విశాఖలో వైద్య విద్యను అభ్యసించారు. పులివెందుల నియోజకవర్గంలో వైసీపీ కార్యకలాపాలను అభిషేక్ రెడ్డి సమన్వయం చేస్తున్నారు. సార్వత్రిక ఎన్నికల సమయంలో పులివెందుల నియోజకవర్గంలో క్రియాశీలకంగా వ్యవహరించారు.

## చంద్రబాబు ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం పోలవరం ప్రాజెక్ట్ ను పూర్తి చేస్తాం

- మొదటి పేజీ తరువాయి

నిమ్మల మాట్లాడుతూ... పోలవరం ప్రాజెక్ట్ గురించి మాట్లాడే అర్హత వైసీపీకి లేదని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం పోలవరంను 20 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లిందని విమర్శించారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో 18 నెలలు కష్టపడి డయాఫ్రమ్ వాల్ ను నిర్మిస్తే దాన్ని వైసీపీ ప్రభుత్వం ధ్వంసం చేసిందని నిమ్మల మండిపడ్డారు. సీఎం చంద్రబాబు ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం ఈ నెలలో డయాఫ్రమ్ వాల్ కాంక్రీట్ పనులు మొదలుపెడతామని... 2027 సెప్టెంబర్ కల్లా ప్రాజెక్ట్ ను పూర్తి చేస్తామని తెలిపారు. 2017లో పోలవరం నిర్వాసితులకు చంద్రబాబు రూ. 800 కోట్ల పరిహారాన్ని అందించారని... ఇప్పుడు మరో రూ. 800 కోట్లకు పైగా నిధులను అందించారని చెప్పారు. వైసీపీ హయాంలో నిర్వాసితుల కాలనీల నిర్మాణం జరగలేదని... బిల్లుల చెల్లింపులు జరగలేదని దుయ్యబట్టారు.

# నేడు సంక్రాంతి ముగ్గుల పోటీలు : ఎమ్మెల్యే వంశీకృష్ణ



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జనవరి 11:** సంక్రాంతి సంబరాలలో భాగంగా ముగ్గుల పోటీలు నేడు (12 తారీకు)న నిర్వహిస్తున్నట్లు దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రకటనలో తెలియజేశారు .ముగ్గుల పోటీల్లో పాల్గొనే వారు దక్షిణ నియోజకవర్గం సంబంధించిన వారై ఆధార్ కార్డు ఫోన్ నెంబర్ కలిగి ఉండాలని, రిజిస్ట్రేషన్ తప్పనిసరి చేస్తూ రిజిస్ట్రేషన్ కొరకు స్థానిక వార్డు అధ్యక్షులు కూటమి నేతలను సంప్రదించాలని అన్నారు. సాయంత్రం మూడు గంటల నుండి ఏవిఎన్ కాలేజ్ కనకమహాలక్ష్మి మెయిన్ రోడ్డు వరకు ముగ్గురు పోటీలు నిర్వహిస్తున్నట్లు, మరియు ముగ్గుల పోటీలకు సంబంధించి వారి సామాగ్రిని ఎవరికి వారే తీసుకుని రావాలని తెలియజేశారు. మొదటి బహుమతి 50 వేల రూపాయలు రెండవ బహుమతి 30 వేలు మూడవ బహుమతి 20వేలు గా నిర్ణయించడం జరిగిందన్నారు. 13వ తారీకున జగదాంబ సెంటర్ కూడలి క్లాక్ టవర్ వద్ద భోగి వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు ఈ కార్యక్రమాలకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నగర ప్రజలకు వార్డు నియోజకవర్గం ప్రజలకు కూటమి నాయకులు, కార్యకర్తలకు అభిమానులకు భోగి సంక్రాంతి కనుమ శుభాకాంక్షలు ఈ సందర్భంగా తెలియజేశారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం । అనకాపల్లి। అల్లూరి జిల్లా

# ఆకట్టుకున్న రంగవల్లులు





**కురుపాం /పార్వతీపురం, పెన్ పవర్, జనవరి 11:** సంక్రాంతి సంబరాలు వేడుకలలో భాగంగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయ ఆవరణలో శనివారం నిర్వహించిన ముగ్గుల పోటీలు అందరినీ ఆకట్టుకున్నాయి. మహిళలు, చిన్నారులు ముగ్గుల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. కలెక్టర్ కార్యాలయ ముఖద్వారం నుంచి ప్రధాన రహదారి గేటు వరకు దారిపొడుగునా వేసిన రంగవల్లులను జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ తిలకించారు. సాంస్కృతీ, సాంప్రదాయాలు ప్రతిబింబించేలా మహిళలను, విద్యార్థినుల వినూత్నంగా తీర్చిదిద్దిన ముగ్గుల ప్రతిభ ఆలోచింపజేశాయని వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రతిష్ఠను పెంపొందించేలా రెండు రోజుల పాటు సంక్రాంతి సంబరాల వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా ప్రజలు, రైతులు ధన, ధాన్యాలతో సుభీష్టంగా ఉండాలని ఆకాంక్షిస్తూ అందరికీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేశారు. ఎన్.గౌరమ్మ, జి.శ్రావణి బృంద సభ్యులు, కె .పవిత్ర లు ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచారు. న్యాయ నిర్ణిత గా పార్వతీపురం మండల విద్యా శాఖ అధికారి వై.విమల కుమారి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.హేమ లత, ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ అధికారి కనకదుర్గా, సి డి పి వో లు, తదితరులు పాల్గొన్నారు.

# కోడి పందాలు నిర్వహించిన, వాటిలో పాల్గొన్న చట్టరీత్య నేరం

## పండగ సమయంలో అక్రమ ఆచారము కొనసాగుతున్నాయి.

## మండల పశు వైద్య అధికారిని ఎం సౌజన్య దేవి.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జనవరి 11.** కోడి పందాలు నిర్వహించిన, పాల్గొన్న చట్టరీత్య నేరమని, అటువంటి సంఘటనలకు పాల్పడిన వారిని కఠిన చర్యలు తప్పవని మండల పశు వైద్యాధికారిని ఎం సౌజన్య దేవి అన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆమె పాత్రికేయులకు విడుదల చేసిన పత్రిక ప్రకటనల ప్రకారం.. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండలంలో కోడిపందాల నిర్వహించిన, వాటిలో పాల్గొన్న చట్టరీత్య నేరమని అన్నారు. అల్లూరి జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారుల ఆదేశాల మేరకు సంక్రాంతి పండుగలో కోడి పందాలు నిర్వహించటం చట్టరీత్య నేరమని, పండగ సమయంలో అక్రమ ఆచారం కొనసాగుతుందని నివేదికలుసూ చిస్తున్నాయన్నారు.అటువంటి కార్యకలాపాలను నిరోధించడానికి కోర్టు ఆదేశాలకు అనుగుణంగా కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జంతువులపై క్రూరత్వం నిరోధక చట్టం పిసిఏ1960 ప్రకారం కోడిపందాలు నిర్వహించటం శిక్షార్హమైన నేరం అని అన్నారు. సెక్షన్ 11ఎ జంతువులకు అనవసరమైన నొప్పి లేదా బాధ కలిగించడాన్ని నిషేధిస్తుంది అన్నారు. సెక్షన్ 11ఏం జంతువులను పోరాటానికి ప్రేరేపించడాన్ని నిషేధిస్తుంది. సెక్షన్ 11 (1)ఎన్ అటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తే నిర్వాహకులు, వేదిక ప్రొవైడర్‌లకు జరిమానా చట్ట ప్రకారం విధిస్తుంది అన్నారు. ఆంధ్రప్రదేశ్ గేమింగ్ యాక్ట్, 1974 ప్రకారంసెక్షన్ 9(1) పబ్లిక్ గేమింగ్ కార్యకలాపాలకు జరిమానా ఉంటుందన్నారు. కోడిపందాలు ఆడిన, నిర్వహించిన అటువంటి వారిపై సెక్షన్ 10ప్రకారం నేరస్థులను అరెస్టు చేయడానికి, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు ఉపయోగించే పరికరాలను స్వాధీనం చేసుకోవడానికి పోలీసుశాఖకు అధికారం ఉందని వైద్య అధికారిణి అన్నారు. అలాగే ఈ చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై సెక్షన్ 10 ఆంధ్రప్రదేశ్ గేమింగ్ యాక్ట్ 1974 మరియు సెక్షన్ 34 జంతు హింస నివారణ చట్టం, 1960 ల ప్రకారం క్రిమినల్ చర్యలు తీసుకోబడుతుందని పశు వైద్యాధికారిణి సౌజన్య దేవి పేర్కొన్నారు.

# పల్లెకు పోదాం చలో చలో,,,

## సంక్రాంతి సంబరాలకు తరలిపోతున్న నగరం









**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జనవరి 11:** సంక్రాంతి సందర్భంగా వరుస సెలవులు రావడంతో నగరం సంక్రాంతి సంబరాలకు తరలిపోతుంది. ఎన్నడూ లేని విధంగా ఈ సంవత్సరం సంక్రాంతి సెలవులు రెండవ శనివారం ఆదివారం కలిసి రావడంతో ప్రజలలో ఆనందంతో పండుగలకు తరలి వెళ్లారు. ఇక్కిరిసిల్ల ప్రయాణికులతో రైల్వే స్టేషన్, ఆర్టిసి బస్సుల కోసం ప్రయాణికులతొ కిక్కిరిసిపోయాయి. మరికొందరు ద్విచక్ర వాహనాలు ఇతర వాహనాల్లో పల్లెకు పయనమయ్యారు.

# పేడాడ రమణికుమారి ఆధ్వర్యంలో సంక్రాతి సంబరాలు





**ఎన్ఏడి, పెన్ పవర్, జనవరి 11 :** విశాఖపట్నం, వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డా.బి.ఆర్.అంబేద్కర్ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు మరియు రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు పేడాడ రమణికుమారి ఆధ్వర్యంలో సంక్రాతి సంబరాలు ఘనంగా జరిగాయి. సంక్రాంతి సందర్భంగా రానున్న ఎన్నికల్లో మళ్లీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి పీఠం అధిరోహించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు ఆకాంక్షించారు. విశాఖ, మద్దిలపాలెం, కృష్ణ కాలేజ్ రోడ్డులో ఉన్న వైసిపి కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు పేడాడ రమణికుమారి ఆధ్వర్యంలో సంక్రాతి సంబరాలు ఘనంగా జరిగాయి. ముందుగా భోగిమంట వేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షుడు గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ ఈ ఏడాది అందరికీ మంచి జరగాలని, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, సంక్రాంతి అంటే రైతుల పండుగని తెలిపారు. రాష్ట్రంలో గడచిన ఏడు నెలలుగా వ్యవస్థలను నీరు గార్చారని, రైతులకు అన్యాయమే జరుగుతోందని అన్నారు. సంక్రాంతి రైతుల పండుగ అయినప్పటికీ ఆనందంగా ఉండే పరిస్థితులు లేవు, రైతులను ఆదుకోవడంలో పూర్తిగా ప్రభుత్వం విఫలమైందని పేర్కొన్నారు. రాష్ట్రంలో రెవెన్యూ పడిపోయిందని, రొటేషన్ లేదని, ఉమ్మడి విశాఖ జిల్లాలో చెరకు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. ఇప్పటివరకు గోవాడ షుగర్ ఫ్యాక్టరీ క్రషింగ్ మొదలుపెట్టలేదని, రాష్ట్రంలో సంక్రాంతి కల్లా గుంతలు లేని రోడ్లన్నారు ప్రచారానికి ఆ అంశాన్ని వాడుకున్నారని ఇద్దేవా చేశారు. కానీ అనకాపల్లి, నర్సీపట్నం రోడ్లలో ఎక్కడికి వెళ్లినా రోడ్లన్నీ గోతులే కనిపిస్తున్నాయన్నారు.ఈ సందర్భంగా పేడాడ రమణకుమారి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంతో పాటు ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. విద్యా, వైద్యం రెండు కళ్ళుగా అమలు చేశారని పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాలను అభివృద్ధి చేయడంలోను, ముఖ్యంగా దీర్ఘకాలంగా ఉన్న ఉద్దానం కిడ్నీ వ్యాధిగ్రస్తుల సమస్యను పరిష్కరించిన ఘనత జగన్మోహన్ రెడ్డి కే దక్కుతుందన్నారు. ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసిన వైసిపి ప్రభుత్వం 2029 ఎన్నికల్లో అత్యంత మెజార్టీతో విజయం సాధించి, మళ్లీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని మహిళలంతా కోరుకుంటున్నామని, అలాగే రాష్ట్ర ప్రజలు కూడా కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యురాలు వరుదు కళ్యాణి, మాజీ శాసనసభ్యులు వాసుపల్లి గణేష్, కరణం ధర్మశ్రీ, తిప్పల గురుమూర్తి రెడ్డి, చింతలపూడి వెంకట రామయ్య, తైనాల విజయ కుమార్, పార్టీ కార్యాలయం పర్యవేక్షకులు రవిరెడ్డి, రాష్ట్ర అనుబంధ విభాలు అధ్యక్షులు పేర్ల విజయ చంద్ర, జాన్ వెస్లీ, సుజుత నూక్ ఆరాజు, పార్టీ ముఖ్య నాయుకులు వుడా రవి, జహీర్ ఆహ్మద్, మొల్లి అప్పరావు, చిన్న దాస్, నండిపల్లి కృష్ణరాజు, ద్రోణంరాజు శ్రీ వాత్సవ్, కార్పొరేటర్లు స్వాతి దాస్, పద్మ రెడ్డి, బి.ఫై.ఎన్ కుమార్ జైన్, రెయ్యి వెంకట రామన్, శశికళ, కో ఆప్షన్ సభ్యులు ఎం.డి షరీఫ్ పార్టీ నాయుకులు పిలా వెంకట లక్ష్మి , అల్లంపల్లి రాజబాబు, మారుతీ ప్రసాద్, పెంద్ర అప్పన, బోని శివ రామకృష్ణ, బయవరపు రాధ, దేవర కొండ మర్కడేయులు, తుళ్ళి చంద్ర శేఖర్, బెందాళం పద్మా వతి, పప్పుల సునీత, జగ్గుపల్లి అప్పల రాజు, పళ్ళ దుర్గ, బొండాశ్రీనివాస్, పత్తివాడ కనకరాజు, సన్యాసిరావు, రోజారాణి, భాను, సత్యాల సాగరిక, మల్లేశ్వరి, శిరీష తదితరాలు పాల్గొన్నారు.





# కాఫీ పళ్ళు సేకరణ లక్ష్యాలు సాధించకపోతే చర్యలు తప్పవు.





## నిర్దేశించిన లక్ష్యాలు సాధించకుండా కథలు చెప్పొద్దు.

## అరుకు నియోజవర్గ పరిధిలో సిబ్బంది పనితీరు మార్చుకోవాలని హెచ్చరించారు.

## ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి వి అభిషేక్ హెచ్చరిక.

**పాడేరు,పెన్ పవర్ జనవరి 11.** కాఫీ పళ్ళు సేకరణ లక్ష్యాలు సాధించకపోతే సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్ హెచ్చరించారు.శనివారం ఐటీడీఏ కార్యాలయంలో అరకు నియోజక వర్గం మండలాల కాఫీ ఏఈవోలు, ఫీల్డ్ కన్సల్టెంట్లు,హార్టికల్చర్ కన్సల్టెంట్లతో కాఫీ పండ్ల సేకరణ పై సమావేశం నిర్వహించారు.

ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్ మాట్లాడుతూ ఈనెల 20.వ తేదీ నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని ఆదేశించారు.అరకు నియోజకవర్గ పరిధిలోని సిబ్బంది పనితీరు మార్చుకోవాలని ఆదేశించారు. నిర్దేశించిన లక్ష్యాలు సాధించకుండా కథలు చెప్తే విననని కాఫీ ప్రాజెక్ట్ ను నిర్వహించడానికి క్షేత్రస్థాయి సిబ్బంది కష్టపడి పని చేయాలని స్పష్టం చేశారు. నిర్దేశించిన లక్ష్యాలు సాధించిన సిబ్బందికి ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామని చెప్పారు.కాఫీ పండ్ల సేకరణలో 50 శాతం లక్ష్యాలు సాధించిన సిబ్బందిని కొనసాగిస్తామని,సాధించలేని సిబ్బందిని ఉద్యోగాల నుండి తొలగిస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం. వెంకటేశ్వరరావు,ఏఈవోలు, ఫీల్డ్ కన్సల్టెంట్లు , హార్టికల్చర్ కన్సల్టెంట్లు, లైజాన్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



# జీ.వీ.ఎం.సీ.లో ఘనంగా వడ్డే ఓబన్న జన్మదినో త్సవ వేడుక.




**విశాఖ దక్షిణం,పెన్ పవర్, విశాఖపట్నం, జనవరి 11 :** భయం ఎరుగని వడ్డెర్లు, బోయలు మరియు చెంచులతో కూడిన సంచార తెగల సైన్యాన్ని, సమర్ధవంతంగా నడిపించి, దట్టమైన నల్లమల అడవుల్లో సైతం, కుంఫనీ సైన్యాన్ని ఊచకోత కోసి ఉరుకులు పెట్టించడంలో ముఖ్య పాత్ర పోషించిన వీరుడు వడ్డే ఓబన్న అని జీవీఎంసీ అదనపు కమిషనరు డి.వి.రమణమూర్తి పేర్కొన్నారు. శనివారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో జీవీఎంసీ అధికారు లతో కలిసి వడ్డే ఓబన్న జన్మదిన సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్డే ఓబన్న జనవరి 11న రేనాటి ప్రాంతంలో జన్మించారని, ఆయన జన్మదినోత్స వాన్ని రాష్ట్ర వేడుకగా రాష్ట్రమంతా జనవరి 11న నిర్వహి స్తుందని తెలిపారు. ఓబన్న సంచార జాతి వడ్డెర కులానికి చెందిన వారని, బ్రిటీష్ ఈస్ట్ ఇండియా కంపెనీ ఆధీన సమయం లో, రేనాటి పాలేగాళ్ల కు అధికారాన్ని, కుంఫనీకి ఇచ్చినందుకు పాలె గాళ్లకు ఇచ్చే భత్యం విష యంలో ప్రారంభమైన ఘర్షణలు, క్రమేపీ సాయుధ పోరాటాలుగా మా రాయని తెలిపారు.నొస్సం పాలెగాడు ఉయ్యాల వాడ నరసింహారెడ్డి చేసిన సాయుధ పోరులో సైన్యాధ్యక్షుడిగా వడ్డే ఓబన్న పోషించిన వీరోచి త పాత్రను, చరిత్రలో తక్కువ చేయడం అత్యం త దురదృష్టకరమన్నారు. నరసింహా రెడ్డికి ముఖ్య అనుచరుడిగా,తన నాయకుడిని మరి యు అతని కుటుంబాన్ని కూడా కా పాడటంలో ముఖ్య పాత్ర పోషించిన వడ్డే ఓబన్న వీరత్వాన్ని తక్కువచేయడాన్ని, ఈ రోజు వడ్డెర జాతి మాత్ర మే కాదు, సభ్య సమాజం మొత్తం చాలా ప్రాధా న్యంగా తీసుకుందన్నారు.కనీసం ఇప్పటి నుం డైనా, స్వతంత్ర వీరుడు వడ్డే ఓబన్న కు తగినం త గుర్తింపు లభిస్తే, సంచార జాతి వడ్డెర కులాని కే కాదు, బడుగు బలహీన వర్గాలందరికీ సం ఘంలో గౌరవం లభిస్తుందని భావించి, జనవరి 11న వడ్డే ఓబన్న జయంతిని ఘనంగా రాష్ట్ర మంతటా జరుపుకుంటున్నామన్నారు. తద్వా రా ఆ జాతికి తగిన గుర్తింపు, గౌరవం లభిస్తుంద న్నారు.

ఈ కార్యక్రమంలో రెండవ జోనల్ కమిషనర్ ఎం.వి.డి.ఫణిరామ్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అప్పలనాయుడు, అసిస్టెంట్ ఇంజనీర్ ఆనంద్, పర్యవేక్షకులు రియాజ్, జీ.వీ.ఎం.సీ ఉద్యోగు లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైద్యఆరోగ్య శాఖ నియామకాలపై నిగ్గు తేల్చాలి

- గుట్టు చప్పుడు కాకుండా నచ్చిన వారికే ఉద్యోగాలా...?
- ఏ నియామకం చేపట్టినా ఆ విలేఖరికి ఒక ఉద్యోగం ఇవ్వాల్సిందేనా...?
- గతంలో విలేఖరి కూతురికి, ఇప్పుడు విలేఖరి కొడుకుకి ఉద్యోగమా...?
- చిన్నపాటి ఉద్యోగానికే వందలాది వచ్చే దరఖాస్తులు, ఈఉద్యోగాలకు సింగిల్ డిజిట్ దరఖాస్తులా...?
- ఉద్యోగ నియామకాల్లో రిజర్వేషన్లు పాటించరా...?
- జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో అసలేం జరుగుతోంది...?
- తక్షణమే ఆ నియామకాలను రద్దు చేసి, కొత్త నోటిఫికేషన్ ఇవ్వాలి
- ఆయా ఉద్యోగ నియామకాలపై ఆర్టిఐ
- పత్రికలు కోడై కూస్తున్నా పట్టించుకోరా...?
- జాతీయ మానవ హక్కుల కమిటీ, ఉత్తరాంధ్ర చెరువులు పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు వంగల దాలినాయుడు



**కురుపాం /పార్వతీపురం: పెన్ పవర్, జనవరి -10:** వైద్య ఆరోగ్య శాఖ పార్వతీపురం మన్యం జిల్లాలో ఇటీవల జరిగిన నియామకాలపై నిగ్గు తేల్చాలని జాతీయ మానవ హక్కుల కమిటీ, ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు వంగల దాలినాయుడు కోరారు. శనివారం ఆయన పార్వతీపురంలో విలేకరులతో మాట్లాడుతూ పార్వతీపురం మన్యం జిల్లాకు సంబంధించిన వైద్య ఆరోగ్యశాఖ నియామకాలు అడ్డగోలుగా జరిగాయని వచ్చిన ఆరోపణల పై ఆయన స్పందించారు. వైద్య ఆరోగ్య శాఖలో క్వాలిటీ కన్సల్టెంట్, పబ్లిక్ హెల్త్ కన్సల్టెంట్ ఉద్యోగాలతో పాటు టిబి కోఆర్డినేటర్, మెడికల్ ఆఫీసర్, సీనియర్ డిఆర్, హెచ్ఐవి సూపర్వైజర్, అకౌంటెంట్ ఉద్యోగాలు నియామకంలో అవకతవకలు జరిగాయి అంటూ పత్రికలు కోడై కూస్తున్నా పట్టించుకోరా...? అని ఆయన ప్రశ్నించారు. ముఖ్యంగా ఐటీడీఏ పరిధిలో గాని, వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో గాని ఏ ఉద్యోగాలు నియామకం చేపట్టినా తప్పనిసరిగా ఓ పత్రిక విలేకరి కి ఒక ఉద్యోగం ఇవ్వాల్సిందేనా...? అని ప్రశ్నించారు. ఇప్పటికే ఆ విలేకరి కూతురికి ఒక ఉద్యోగం ఇచ్చారన్నారు. ఈ నియామకాల్లో ఆ విలేకరి కొడుకుకి కూడా ఒక ఉద్యోగం అధికారులు కట్టబెట్టినట్లు తెలిసిందన్నారు. ఒక విలేఖరికి ఉద్యోగ నియామకాల్లో ఉద్యోగాలు అప్పగిస్తున్నారంటే, వాటి నియామకం అవకతవకలుగా జరిగినట్లే అని ఆరోపించారు. ఉద్యోగ నియామకాల్లో జరిగిన అవకతవకలు ఆ విలేఖరి పేపర్లో రాస్తాడన్న భయంతోనే ఉద్యోగాలు ఇస్తున్నారా లేక ముడుపులు తీసుకొని ఇస్తున్నారా...? అని అధికారులను ప్రశ్నించారు. ఏ చిన్నపాటి ఉద్యోగ నోటిఫికేషన్ వచ్చినా వందలాది దరఖాస్తులు వచ్చేలా నిరుద్యోగులు ఉన్నారన్నారు. అటువంటిది వీరు చేపట్టిన ఉద్యోగాలకు తక్కువ సంఖ్యలో సింగిల్ డిజిట్ లో దరఖాస్తులు రావడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఇంతకీ ఆ విలేఖరి కూతురు, కొడుక్కి ఇచ్చిన ఉద్యోగాల నియామకం అర్హతను బట్టి ఇచ్చారా...? అని ప్రశ్నించారు. అసలు జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో ఏం జరుగుతోందన్నారు. అంతేకాకుండా నియామకాలన్నీ రిజర్వేషన్లు పాటించకుండా, నిబంధనలను తుంగలో తొక్కి ఉద్యోగ నియామకాలు చేపట్టడం అన్యాయమన్నారు. తక్షణమే ఆ నియామకాల అన్నింటిని రద్దుచేసి, కొత్తగా నోటిఫికేషన్ ఇవ్వాలన్నారు. ఆయ నియామకాలపై దర్యాప్తు నిర్వహించాలన్నారు. దీనికి కారణమైన అధికారులపై చర్యలు చేపట్టాలన్నారు. ఆయ నియంకాలకు సమాచార హక్కు చట్టం ద్వారా తాను వివరాలు అడుగుతానన్నారు. వీటిని బట్టి చూస్తే జిల్లాలో పరిపాలన గాడి తప్పిందని ఆయన ఆరోపించారు. తక్షణమే ఆయా నియామకాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తామన్నారు.

## మినీ గోకులలను ప్రారంభించిన ప్రభుత్వ విప్ %డ% కురుపాం ఎమ్మెల్యే..





**కురుపాం/ గుమ్మలక్ష్మీపురం,పెన్ పవర్,** కురుపాం,గుమ్మ లక్ష్మీపురం మండలాల పరిధిలో ఎల్విన్ పేట పంచాయితీ, కలిగొట్టు గ్రామంలో, గుమ్మలక్ష్మీపురం లో కొండవీధిలో , దుమ్మంగి పంచాయతీ గుణద గ్రామాల్లో, కురుపాం మండల కేంద్రంలో ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించిన గోశాలలను శనివారం నాడు ప్రభుత్వ విప్ %డ% కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు లితోయక జగదీశ్వరి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ పాడి రైతులకు ఎన్నో రకాలుగా ఉపయోగపడే పశు సంపదను సంరక్షించే విధంగా కూటమి ప్రభుత్వం గోశాలలను నిర్మిస్తుందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే గుణద గ్రామంలో కొత్తగా నిర్మించిన సి.సి రహదారిని ప్రారంభించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ పాడి సుదర్శనరావు, ఎంపీడీవో సల్మాన్ రాజు, జనసేన సమన్వయకర్త కద్రక మల్లేశ్వరరావు, డి.టి శేఖర్, సర్పంచ్ క్రాంతి, ఎన్.ఆర్.జి.ఎస్ ఏపీఓ, పంచాయతీరాజ్ ఏ.ఈ, నాయకులు భూషణ్ రావు, సుధా, రామకృష్ణ, మన్మధ, రాజేష్, లోవరాజు, కురుపాం టిడిపి నాయకులు కొండయ్య, కద్రి శ్రీను, కోలా రంజిత్, ఆకుల రమేష్, ఎంపిడిఓ ఉమా మహేశ్వరి, ఎన్ ఆర్ జి ఎస్ ఏ పి ఓ బావాజీ, ఈసి రమణ, సిబ్బంది, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## గిరిజనులు నాటు వైద్యం, పసర మందులకు దూరంగా ఉండాలి





- డాక్టర్ డీకే హిమబిందు

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి11:**గిరిజనులు నాటు వైద్యం పసర మందులకు దూరంగా ఉండాలని ధారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ డీకే హిమబిందు తెలిపారు.శనివారం గూడెం కొత్తవీధి మండలం గుమ్మిరేవుల పంచాయతీ శివారు గ్రామమైన కొండజర్త గ్రామంలో ధారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది ప్రత్యేక వైద్య శిబిరన్ని ఏర్పాటు చేశారు.వైద్యాధికారి డీకే హిమబిందు, వైద్య సిబ్బంది చెరుకుమల్లు గ్రామం నుంచి 8 కిలోమీటర్లు కాలినడకన ప్రయాణించి గ్రామానికి వెళ్లారు.గ్రామంలో 69 మంది గిరిజనులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ముగ్గురు జ్వర బాధితులకు రక్తపూతలు స్వీకరించి పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ, ప్రస్తుతం వాతావరణంలో కలిగిన మార్పుల వల్ల గిరిజన గ్రామాల్లో అతిసార, జ్వరాలు ప్రబలుతున్నాయని ఆమె తెలిపారు. జ్వరాలు ప్రబలిన వెంటనే బాధితులు ఆసుపత్రికి వచ్చి రక్త పరీక్ష చేయించుకోవాలన్నారు. జ్వరాలను నిర్లక్ష్యం చేయరాదని, మలేరియా నిర్ధారణ జరిగితే క్రమంగా మందులు వాడాలని ఆమె సూచించారు. గిరిజనులు మంచులో తడవకుండా చలి నుండి రక్షణకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బాలింతలు, గర్భిణీలు క్రమంగా ఆరోగ్య తనిఖీలు చేయించుకోవాలన్నారు. గర్భిణులు ఆసుపత్రిలోనే ప్రసవం పొందాలని, ప్రసవ సమయానికి 10 రోజులు ముందుగానే ఆసుపత్రిలో చేరాలన్నారు. చిన్నారుల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, క్రమంగా వ్యాధి నిరోధక టీకాలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎం పి హెచ్ ఓ పోతురాజు, ఏ ఎన్ ఎం లు సీతా , మత్స్య కొండ పారామెడికల్ సిబ్బంది బాలకృష్ణ, భాస్కర్ పాల్గొన్నారు.



## వైసిపి దక్షణ ముస్లిం నేతకు అండగా"వాసుపల్లి"



- క్యాన్సర్ మందుల ఖర్చులకు రూ.10,000 సాయం
- పేదలంటే అంత చిన్న చూపా చంద్రబాబు
- ఆగ్రహం వ్యక్తం చేసిన మాజీ ఎమ్మెల్యే, దక్షిణ వైసిపి సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జనవరి 11 :**ఎన్టీఆర్ వైద్య సేవ (ఆరోగ్యశ్రీ) నిలిచిపోయిన తరుణంలో ఓ పేద ముస్లిం కుటుంబానికి దక్షణ మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ వైద్య ఖర్చులకు రూ. 10,000 లు ఆర్థిక సహాయం అందజేసి ఆపద్బాంధవుడిగా నిలిచారు. శనివా రం ఉదయం క్యాన్సర్ వ్యాధితో బాధపడుతు న్న దక్షిణ నియోజకవర్గ 36 వ వార్డు గుడారి గో తుల ప్రాంతానికి చెందిన వైసిపి ముస్లిం నాయ కుడు మహమ్మద్ జకీమ్ (50) పేషెంట్ ఇంటికి వెళ్లి పరామర్శించి వాసుపల్లి సొంత నిధులుతో రూ.,10,000 నగదు అందజేశారు. నిత్యం ప్రజా సేవలో ఉండే వాసుపల్లి వారి ప్రాంతానికి వచ్చి సాయం అందించడం పట్ల కృతజ్ఞతలు తెలియజేస్తూ వాసుపల్లికి స్థానిక ముస్లిం నాయ కులు శాలువ కప్పి సత్కరించారు. ఈ సందర్భం గా దక్షిణ వైసీపీ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ గతం లో ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డి ఎంతో పగడ్బందీగా పేదలకు కార్పొరేట్ వైద్యం అందిం చిన ఆరోగ్యశ్రీని నేడు అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వంలో ఆరోగ్య శ్రీ నిలిపివేయడం తో పేద ప్రజలు అంటే చంద్రబాబుకి ఎంత కపట ప్రేమో తేటతెల్లమైందన్నారు. ఆరోగ్యశ్రీ లో ద్వా రా ప్రైవేట్ ఆసుపత్రులకు ఉన్న మూడువేల కోట్ల బకాయిలు చెల్లించాలని వారు సమ్మె చే స్తుండటం తెలిసిందే. కానీ కేవలం 500 కోట్లు ఇస్తామని చేతులు దులుపుకోవడం చంద్రబాబు ప్రభుత్వానికి సమంజసం కాదని హెచ్చరించా రు. నెట్వర్క్ ఆసుపత్రులకు మూడు వేల కోట్ల బకాయిల్లో కనీసం 1500 కోట్లు చెల్లించి ఆరోగ్య శ్రీని కొనసాగించాలన్నారు. బకాయిలు చెల్లించక పోతే జనవరి 25వ తేదీ నుండి పూర్తిగా ఆరోగ్య శ్రీలు నిలిపివేస్తామని నెట్వర్క్ ఆసుపత్రిలో హె చ్చరిస్తున్నప్పటికీ కూటమి ప్రభుత్వానికి కనీసం చలనం లేకపోవడం దుర్మార్గమన్నారు. జగన్ హయంలో ఆరోగ్యశ్రీ పథకం ఎంతో పగడ్బందీగా అమలు చేశారని గుర్తు చేశారు.అలాగే ఆరోగ్య శ్రీలో వ్యాధుల సంఖ్య గణనీయంగా పెంచి పేద లకు జగనన్న ఆరోగ్యశ్రీ నీ మరింత చేరువ చేశా రని వెల్లడించారు. కానీ కూటమి ప్రభుత్వం అధి కారంలోకి వచ్చి ఏడు నెలల్లో పేదలను ఏడిపిం చడమే పనిగా పెట్టుకుందని, పేదల ఉసురు తగి లితే పాతాళానికి పోతారని వాసుపల్లి గణేష్ కు మార్ మండిపడ్డారు. దక్షిణ నియోజకవర్గ ప్రజల కు తన సేవా కార్యక్రమంలో భాగంగా అండగా అంటూ ఆదుకుంటానని వాసుపల్లి స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలోసౌత్ ముస్లిం సెల్ ప్రెసిడెంట్ ముజీబ్ ఖాన్, మాజీ టెంపుల్ చైర్మన్లు కొండేటి సుధాకర్, లండా రమణ,సాగర్,వార్డ్ అధ్యక్షులు ముత్తాబత్తుల రమేష్, బేశెట్టి ప్రసాద్, మహమ్మ ద్ షకీల్ , నాజిమ్ ,లియాకట్ ,అనీస్,ఖాసీం, అలీ,అజీజ్లా,రఫి,ఆకుల శ్యాం,గిడిజాల ఉమా మహేశ్వర రావు,పెనగంటి సూర్య,అజయ్,చేప ల రాజు,చింతకాయల వాసు,గనగాల రామరా జు మరియు తదితరులు వైఎస్ఆర్సిపి నాయ కులు పాల్గొన్నారు.



## అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీస్ హంస నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ.




**చింతపల్లి పెన్ పవర్ జనవరి 11:-**నూతన సంవత్సర క్యాలెండర్ చింతపల్లి ప్రాంతీయ ఆసుపత్రి పర్యవేక్షక వైద్యురాలు సూపరిండెంట్ డాక్టర్ ప్రభావతి ఆవిష్కరించారు. ఆంధ్ర ప్రదేశ్ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్(హంస) ఆధ్వర్యంలో 2025వ సంవత్సర వార్షిక క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హంస చింతపల్లి తాలూకా యూనిట్ అధ్యక్షుడు కుడుముల రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు జాన్సన్, కార్యవర్గ సభ్యులు ప్రకాష్, గూడెం కొత్త వీధి మండలం సబ్ యూనిట్ అధికారి కన్నబాబు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎయిర్టెల్ పేమెంట్ బ్యాంక్ అవగాహన కార్యక్రమం



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి11:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దామనాపల్లి పంచాయతీ దొడ్డికొండ గ్రామంలో జోనల్ టెరిటరీ మేనేజర్(జెడ్.టిఎం) ఆర్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఎయిర్టెల్ పేమెంట్ బ్యాంకు యొక్క లాభాలను గురించి వివరించారు. ఎయిర్టెల్ పేమెంట్ బ్యాంకు యొక్క అకౌంట్ చేసుకుంటే లబ్ధిదారులకు కలిగే ప్రయోజనాలను గ్రామస్తులకు తెలియజేశారు. ఎయిర్టెల్ పేమెంట్ బ్యాంక్ అకౌంట్ తీసుకున్న లబ్ధిదారులకు ప్రమాద బీమా ఐదు లక్షల రూపాయలు వర్తిస్తుందని తెలిపారు. నాబార్డ్ సహకారంతో ప్రజలందరికీ అందుబాటులో ఉండి ఆర్థిక అంశాలను గురించి ప్రజలకు అవగాహన కల్పించి మీ డబ్బులు దీర్ఘకాలిక ప్లాన్స్ కూడా పొందుతూ మేనేజ్ చేసుకునేందుకు ఎయిర్టెల్ పేమెంట్ బ్యాంకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎయిర్టెల్ ఆర్బిఎం జూర్రా రాజ్ కుమార్, గ్రామస్తులు జూర్రా రమణబాబు, వసుపరి పొన్నాలు, వసుపరి రమణ, సాగిన రాజేష్, గబులంగి అబ్బాయి దొర, జుర్ర మల్లేశ్వరరావు, వసుపరి గోపాలరావు,వసుపరి బాబా కిరణ్, గోవిందా తదితరులు పాల్గొన్నారు.

# వై.యస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు.







**విశాఖ ఉత్తరం,పెన్ పవర్, జనవరి 11 :**రాష్ట్ర మాహిళ విభాగం ఉపాధ్యక్షురాలు పేడాడ రమణి కుమారి ఆధ్వర్యంలో ఈరోజు కృష్ణ కాలేజీ రోడ్లో గల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షుడు గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ ఈ ఏడాది అందరికీ మంచి జరగాలని,సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, సంక్రాంతి అంటే రైతుల పండుగని తెలిపారు. రాష్ట్రంలో గడచిన ఏడు నెలలుగా వ్యవస్థలను నీరు గార్చారని, రైతులకు అన్యాయమే జరుగుతోందని అన్నా రు. సంక్రాంతి రైతుల పండుగ అయినప్పటికీ ఆనందంగా ఉండే పరిస్థితులు లేవు, రైతులను ఆదుకోవడంలో పూర్తిగా ప్రభుత్వం విఫలమైంద ని పేర్కొన్నారు. రాష్ట్రంలో రెవెన్యూ పడిపో యిందని,రొటేషన్ లేదని,ఉమ్మడి విశాఖ జిల్లా లో చెరకు రైతులు తీవ్రంగా నష్టపోతున్నా రని తెలిపారు. ఇప్పటివరకు గోవాడ షుగర్ ఫ్యాక్టరీ క్రషింగ్ మొదలుపెట్టలేదని, రాష్ట్రంలో సంక్రాంతి కల్లా గుంతలు లేని రోడ్లన్నారు ప్రచారానికి ఆ అంశాన్ని వాడుకున్నారని ఇద్దేవా చేశారు. కానీ అనకాపల్లి, నర్సీపట్నం రోడ్లలో ఎక్కడికి వెళ్లినా రోడ్లన్నీ గోతులే కనిపిస్తున్నాయన్నారు. పెద్ద ఎత్తున మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యురాలు వరుదు కళ్యాణి , మాజీ శాసన సభ్యులు వాసు పల్లి గణేష్ , కరణం ధర్మశ్రీ , తిప్పల గురుమూర్తి రెడ్డి, చింతలపూడి వెంకట రామయ్య , తైనాల విజయ కుమార్ , పార్టీ కార్యాలయం పర్యవేక్ష కులు రవి రెడ్డి, రాష్ట్ర అనుబంధ విభాలు అధ్య క్షులు పేర్ల విజయ చంద్ర , జాన్ వెస్లీ, సుజాత నూక ఆరాజు, పార్టీ ముఖ్య నాయుకులు వుడా రవి , జహీర్ ఆహ్మద్, మొల్లి అప్ప రావు , చిన్న దాస్, నండిపల్లి కృష్ణ రాజు, ద్రోణంరాజు శ్రీ వాత్సవ్, కార్పొరేటర్లు స్వాతి దాస్ , పద్మ రెడ్డి , బి.ఫై.ఎన్ కుమార్ జైన్ , రెయ్యి వెంకట రా మన్ , శశికళ, కో ఆప్షన్ సభ్యులు ఎం.డి షరీఫ్ పార్టీ నాయుకులు పిలా వెంకటలక్ష్మి , అల్లంప ల్లి రాజ బాబు, మారుతీ ప్రసాద్ , పెంద్ర అప్పన, బోని శివ రామ కృష్ణ , బయవరపు రాధ , దేవర కొండ మర్కడేయులు , తుళ్ళి చంద్ర శేఖర్ , బెం దాళం పద్మా వతి, పప్పుల సునీత, జగ్గుప ల్లి అప్పల రాజు , పళ్ళ దుర్గ, బొండాశ్రీ నివాస్, పత్తివాడ కనక రాజు , సన్యాసి రావు , రోజా రాణి , భాను , సత్యాల సాగరిక, మల్లేశ్వరి, శిరీష తదితరాలు పాల్గొన్నారు.

## పెందుర్తి ఏరియా ప్రజలకు..
# క్రైమ్ పోలీసులు విజ్ఞప్తి



**పెందుర్తి, పెన్ పవర్, జనవరి 11 :** పోలీసువారు పెందుర్తి ఏరియాలో నివాసం ఉంటున్న ప్రజలందరికీ తెలియజేయునది ఏమనగా సంక్రాంతి పండుగ సందర్భంగా మీరు మీ సొంత గ్రామాలకు వెళ్లే సమయంలో మీ ఇంట్లో ఉన్న విలువైన వస్తువులు వెండి, బంగారు, నగదు, వంటి వాటిని మీ బంధువుల ఇళ్లల్లో గాని, బ్యాంకుల్లో గాని భద్రపరుచుకుని వెళ్లాలని, మీరు వెళ్లేటప్పుడు మీ ఇంటికి చుట్టు పక్కల ఉన్న మీకు తెలిసిన వ్యక్తులకు తెలియపరచాలన్నారు. మీ ఇంటికి చుట్టూ ఉన్న కిటికీలకు డోర్స్ కు లాక్స్ కనిపించకుండా డోర్ కర్టన్స్ వేసుకోవలేను. మీ ఇంటి మెయిన్ డోర్స్ కు స్మార్ట్ లాక్స్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. మీ ఇంటికి సీసీ కెమెరాస్ ఏర్పాటు చేసుకోవలెనని, పోలీస్ వారు లాక్డ్ హౌసెస్ నిమిత్తము ఏర్పాటు చేసిన ఎల్. హెచ్ .ఎం .ఎస్ యాప్ ను డౌన్లోడ్ చేసుకొని మీరు మీ స్వగ్రామాలకు మరియు దూర ప్రయాణాలు వెళ్లేటప్పుడు పోలీస్ వారికి యాప్ ద్వారా తెలియపరచవలెను. మీ యొక్క వాహనాలను షాపింగ్ మాల్స్ వద్ద జంక్షన్ లోనూ పార్కింగ్ చేసేటప్పుడు జాగ్రత్తగా హ్యాండ్ లాక్ వేసుకోనవలేను మరియు వీల్ లాక్స్ ఏర్పాటు చేసుకోవలెను. మీరు ఏ.టీ.ఎం.లలో డబ్బులు డ్రా చేయడానికి వెళ్లేటప్పుడు చుట్టుపక్కల ఉన్న అపరిచిత వ్యక్తులును గమనించవలెను. మీరు డబ్బులు డ్రా చేసేటప్పుడు ఏ అపరిచిత వ్యక్తి యొక్క సహాయం తీసుకున్నట్లయిన, వారికి పిన్ నెంబర్ చెప్పినట్లయినా వారు మీ ఏ.టీ.ఎం. కార్డు ని మార్చివేసి మీ అకౌంట్ లో ఉన్న డబ్బులను దొంగలించే అవకాశం ఉంది కావున డబ్బులు తీసేటప్పుడు మీరు అప్రమత్తంగా ఉండాలి. మీరు దూర ప్రయాణాలు చేసేటపుడు మీ విలువైన వస్తువులు , నగదు ఉన్న బ్యాగ్ లను మీరు గమనించే విధంగా ఉంచుకోవలెను. మీ ఏరియా లలో ఎవరైనా అపరిచిత వ్యక్తులు తిరగినట్లయితే వెంటనే దగ్గర లో ఉన్న పోలీస్ వారికి తెలియపర్చవలెను లేదా 112 కాల్ ద్వారా పోలీస్ వారికి తెలియపర్చవలెను. గొలుసు దొంగలున్నారు జాగ్రత్తని తెలిపారు. మీరు నగలు వేసుకొని బయటకు వచ్చేటప్పుడు మోటార్ సైకిల్ పై వచ్చే అపరిచిత వ్యక్తులను గమనించవలెను మరియు నడిచి వెళ్ళేటప్పుడు మీ బంగారు ఆభరణాల పై చున్ని కాని , చీర గాని కప్పుకోనవలెను.

# స్వాతంత్ర్య సమర యోధుని జయంతి నేడు







### వడ్డే ఓబన్నకు ఘనంగా నివాళులు
### విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

**విజయనగరం క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, జనవరి 11** :స్వాతంత్ర్య సమర యోధుడు, రేనాటి ప్రాంతా నికి చెందిన వడ్డే ఓబన్న జయంతిని పురస్కరిం చుకొని,జనవరి 11న జిల్లా పోలీసు శాఖ ఆధ్వ ర్యంలో వడ్డే ఓబన్న చిత్ర పటానికి జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మరియు ఇతర పోలీసు అధికా రులు పూలమాలలు వేసి, పుష్పాలు సమరించి జిల్లా పోలీసు కార్యాల యంలో ఘనంగా నివా ళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లా డుతూ - రేనాటి ప్రాంతం, సంచార వడ్డెర కులా నికి చెందిన కీ?శే?లు వడ్డె ఓబన్న బ్రిటీషు ఈస్ట్ ఇండియా కంపెనీపై తిరు గుబాటు చేసిన స్వా తంత్ర్య సమర యోధు డన్నారు. రేనాటి ప్రాం తానికి చెందిన పాలేగాళ్ళ కు మరియు ఈస్టిండి యా కంపెనీ ఇచ్చే భత్యం విషయంలో ప్రారంభ మైన ఘర్షణలు, క్రమేపి సాయుధ పోరాటాలుగా మారాయన్నారు. ఈ సాయుధ పోరాటంలో పాల్గొన్న ఉయ్యాలవాడ నరసింహారెడ్డికు వడ్డే ఓబన్న సైన్యాధ్యక్షుడిగా వ్యవహరించి, వడ్డెర్లు, బోయలు మరియు చెం చులతో కూడిన సంచార తెగల సైన్యాన్ని సమ ర్థవంతంగా ముందుకు నడిపించి, ఈస్టిండియా కు చెందిన బ్రిటీషు సైన్యాన్ని ఉరుకులు పెట్టించ డంలో ముఖ్యపాత్ర పో షించారన్నారు. అటు వంటి స్వాతంత్ర్య సమర యోధుని జయంతిని నేడు మనం జరుపుకోవడం, అతని త్యాగాలు, భావి తరాలకు స్పూర్తినిచ్చేలా అందించాల్సిన బాధ్యత మందరిపై ఉందని, మెరుగైన సమాజ నిర్మాణానికి కృషి చేద్దామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఎఆర్ డిఎస్పీ యూనివర్స్, ఎస్బీ సి.ఐలు ఎ.వి. లీలారావు,ఆర్.వి.ఆర్.కే.చౌదరి, డిసి ఆర్బీ సిఐ ఎస్.శంకరరావు, రిజర్వు ఇన్స్పెక్టరు ఎన్. గోపా ల నాయుడు మరియు ఇతర పోలీసు అధికారు లు, సిబ్బంది పాల్గొని, వడ్డే ఓయన్న చిత్ర పటా నికి పుష్పాలు సమర్పించి, మనంగా నివాళు లు అర్పించారు.

# ఘనంగా కార్పొరేటర్ ముమ్మన పుట్టినరోజు వేడుకలు



**పెందుర్తి, పెన్ పవర్, జనవరి 11 :** బిజెపి సీనియర్ నేత, జీవీఎంసీ 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు పుట్టిన రోజు వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా 95వ వార్డు, సుజాతనగర్ రత్నగిరినగర్లో ఉన్న ఆకార్ బాలికల సంరక్షణ కేంద్రంలో ముమ్మన సన్యాసిరావు ఆధ్వర్యంలో పలుసేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆ పార్టీ నేతలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అకార్ బాలికలతో కలిసి సన్యాసిరావు కేక్ కట్ చేయించి అందరికీ పంచిపెట్టారు. అనంతరం ఆ సంరక్షణ కేంద్రంలో ఉన్న పిల్లలకు అల్పాహారం వడ్డించారు. కార్యక్రమంలో చినముషిడివాడ మండలం బిజెపి 95, 97వ వార్డుల అధ్యక్షులు చిక్కాల సతీష్, బీజేవైఎం పెందుర్తి అసెంబ్లీ కన్వీనర్ శ్రీకాంత్, బీజేవైఎం విశాఖ జిల్లా ఉపాధ్యక్షులు బొడ్డు గురునాథ్, ప్రసాద్, వెంకటేష్, కంచిబోయిన వెంకట సంతోష్, కొత్తపల్లి అప్పలరాజు, రాపర్తి దుర్గాప్రసాద్, కె.మాధవి, కెవిఆర్.లక్ష్మి, చిట్టి భవాని తదితరులు పాల్గొన్నారు.



# గోల్ఫ్ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ సహకారం

భీమిలి ఎమ్మెల్యే గంటా





**భీమిలి, పెన్ పవర్, జనవరి 11** :విశాఖలో గోల్ఫ్ క్లబ్ కార్యకలాపాలు విస్తృతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పూర్తి సహాయ సహకారాలు అందజేస్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఈస్ట్ పాయింట్ గోల్ఫ్ క్లబ్ లో జాతీయ స్థాయి సన్ ఇంటర్నేషనల్, వైజాగ్ విస్టా లేడీస్ గోల్ఫ్ కప్ - 2025 పోటీలను ఆయన శనివారం ప్రారంభిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈస్ట్ పాయింట్ గోల్ఫ్ క్లబ్ విస్తరణకు అవసరమైన భూమిని 2014-19లో తాను మంత్రిగా ఉన్న పుడు కేటాయించామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా ఆ ప్రతిపాదనకు వెంటనే ఆమోదం తెలిపారని పేర్కొన్నారు. అంతర్జాతీయ గోల్ఫ్ క్లబ్ ఉంటేనే విశాఖకు వస్తామని బహుళ జాతి సంస్థల ఉన్నతోద్యో గులు అనేకమంది స్పష్టంగా చెప్పేవారని, ప్రపంచ వ్యాప్తంగా గోల్ఫ్ కు అంతటి ప్రాధాన్య ముందని చెప్పారు. గమ్య నగరి విశాఖను ఆర్థిక రాజధానిగా, టూరిజం హబ్ గా అభివృద్ధి చెయ్యడానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఆ దిశగా ప్రణాళికలు రూపొందిస్తుం దని వెల్లడించారు. దేశ వ్యాప్తంగా ఈ పోటీల్లో పాల్గొంటున్న మహిళల సంఖ్య భవిష్యత్ లో మరింత పెరగాలని ఆకాంక్షించారు. సన్ ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ సీఎండీ జాస్తి శ్రీకాంత్ మాట్లాడుతూ జాతీయ స్థాయి మహిళ గోల్ఫ్ పోటీలను ప్రోత్సహించడానికి అయిదేళ్ల పాటు ఈ పోటీల స్పాన్సర్ షిప్ కు ముందుకు వచ్చామని తెలిపారు. ఈస్ట్ పాయింట్ గోల్ఫ్ క్లబ్ గౌరవ కార్యదర్శి ఎం.ఎస్.ఎన్. రాజు, మహి ళ కమిటీ చైర్ పర్సన్ డాక్టర్ హేమ యడవల్లి తదితరులు పాల్గొన్నారు.

# మన్యంలో కొనసాగుతున్న కనిష్ట ఉష్ణోగ్రతలు.

- పండుగ సెలవులు రావడంతో టూరిస్టులు పర్యటక ప్రాంతాల్లో రాక



**చింతపల్లి పెన్ పవర్ జనవరి 11**

మన్యంలో కనిష్ట ఉష్ణోగ్రతలు మళ్లీ తగ్గడంతో చలి తీవ్రత బాగా పెరిగింది. చింతపల్లి లో 8.2డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయని చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం ఏడిఆర్ వాతావరణ విభాగం నోడల్ అధికారి డాక్టర్ ఆళ్ల అప్పలస్వామి తెలిపారు. సాయంత్రం నాలుగు గంటల నుంచి తీవ్ర చలిగాలులు వీస్తుండడంతో వృద్ధులు, చిన్నారులు ఇబ్బంది పడుతున్నారు. అలాగే ఉదయం 10 గంటల వరకు మంచు తెరలు వీడటం లేదు. దీంతో ప్రయాణించే ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. ఫ్లడ్ లైట్ లు వేసుకొని నెమ్మదిగా కొనసాగిస్తున్నారు. లంబశింగి 6 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదు కావడంతో, పర్యాటకులు , పండుగకు సెలవులు రావడంతో ఈ శనివారం నుండి టూరిస్టులు లంబసింగి వంజంగి, అరుకు, ప్రాంతాలకు రావడం మొదలుపెట్టారు

# టీటీడీ సాంస్కృతిక ఆధ్యాత్మిక కార్యక్రమాలు

- ముక్కోటి ఏకాదశి సామూహిక కుంకుమార్చన



**కొయ్యూరు, పెన్ పవర్ జనవరి 11 :** కొయ్యూరు రాజవొమ్మంగి మండలాల సరిహద్దు శరభవరం గ్రామంలో ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో సామూహిక కుంకుమ పూజలు రాత్రి ఘనంగా నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఈ నెల 7వ తేది నుండి 11 వరకు ప్రత్యేక భజన ప్రవచన కార్యక్రమాలను నిర్వహించారు. టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్ ధర్మ ప్రచారక్ డి పద్మరాజు శర్మ, టీటీడీ పురాణ పండితులు చల్లా సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శరభవరం శ్రీ రామాలయంలో ప్రత్యేక భజన ప్రవచన కార్యక్రమాలను నిర్వహించారు. ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని పలువురు భక్తులచే సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని అర్చకులు డి శ్రీరామచంద్రమూర్తి శర్మ ఘనంగా జరిపించారు. టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించే వివిధ కార్యక్రమాల గురించి భక్తులకు వివరించారు. ముక్కోటి ఏకాదశి, కుంకుమ పూజల విశిష్టతను భక్తులకు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ భక్తి మార్గంలో సేవా భావంతో మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు ఆలయ పూజారులు నక్కా శ్రీను, ముర్ల పండయ్య, లక్ష్మీ స్థానిక భజన బృంద సభ్యులు పలువురు భక్తులు మహిళలు పాల్గొన్నారు.

# బెహరా విద్యా సంస్థల్లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న బెహరా చైతన్య**



**పెందుర్తి, పెన్ పవర్, జనవరి 11 :** నూతన సంవత్సరంలో ప్రతీ ఒక్కరూ సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలని, ప్రతీ విద్యార్థి క్రమశిక్షణతో చదివి, ఉన్నంత స్థానంలో ఉండాలని బెహరా విద్యాసంస్థల సెక్రటరీ డా. బెహరా చైతన్య అన్నారు. ముందుగా బెహరా విద్యా సంస్థల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సంక్రాంతి సంబరాలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని సంక్రాంతి సంబరాలను ప్రారంభించారు. ఈ సంధర్భంగా చైతన్య మాట్లాడుతూ తెలుగుతనం ఉట్టిపడే ఈ సంక్రాంతి పండుగా ప్రతీ కుటుంబంలో వెలుగులు నింపాలని ఆ భగవంతుణ్ణి కోరుకున్నానని అన్నారు. తెలుగింటి సాంప్రదాయానికి సంక్రాంతి పండుగ రంగు రంగుల గాలి పటాలతో, డూ డూ బసవన్న లతో, సాంప్రదాయ దుస్తులతో స్వాగతం పలుకుతుందన్నారు. ఈ సంబరాల్లో నర్సింగ్ విద్యార్థుల ప్రదర్శించిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ తరుణ్, ఇంజనీరింగ్ ప్రిన్సిపల్ డా. శ్రీధర్ పట్నాయక్, నర్సింగ్ ప్రిన్సిపల్ డా. హిందుమతి, వరలక్ష్మి, పాలిటెక్నిక్ ప్రిన్సిపల్స్ సుకన్య, అనీల్, ఐటిఐ ప్రిన్సిపల్ హరి కృష్ణ, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

# పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రసల్ సిస్టం రద్దు

**విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్**




**విజయనగరం క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, జనవరి 11 :** భోగి వండగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం జన వరి 13న శెలవుగా ప్రకటించినందున జిల్లా పో లీసు కార్యాలయంలో నిర్వహించాల్సిన 'పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రసల్ సిస్టం' ను రద్దు చేస్తున్నట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఒక ప్రకటనలో జనవ రి 11న తెలిపారు.కావున, ప్రజలు ఈ విషయా న్ని గమనించాలని, ఫిర్యాదులు చేసేందుకు వ్య య ప్రయాసలుపడి జిల్లా పోలీసు కార్యాలయం కు జనవరి 13న ప్రజల్వెరూ రావద్దని జిల్లా ఎ స్పీ వకుల్ జిందల్ ప్రజలకు విజ్ఞప్తి చేసారు.

# 87వ వార్డ్ పరిధిలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

- ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాధం






**గాజువాక పెన్ పవర్ జనవరి 11:** మహా విశాఖ నగరపాలక సంస్థ 87వ వార్డ్ పరిధిలో సంక్రాంతి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, 87వ వార్డ్ కార్పొరేటర్ బోండా జగన్నాధం ముఖ్య అతిథులుగా పాల్గొని టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగలో ఇంత మంచి టోర్నమెంట్ కమిటీ వారు నిర్వహించడం ఆనందకరంగా ఉందని. ఈ టోర్నమెంట్ లో పాల్గొన్న జట్లు బాగా రానించి మంచి ప్రతిభ కనబడచాలని, సిద్ధార్థ నగర్ కి ఆనుకొని ఉన్న నాలుగు ఎకరాల ముప్పై సెంట్లు స్థలాన్ని సుమారు రెండు కోట్ల వ్యయంతో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం చేయుటకు పనులు జరుగుతున్నాయని వచ్చే ఏడాదికి ఆ పనులు పూర్తయిపోతాయని, అప్పుడు ఈ మెగా టోర్నమెంట్లు అక్కడ నిర్వహించుకోవచ్చు అని అన్నారు. ఇంత మంచి కార్యక్రమంలో నన్ను భాగస్వామ్యం చేసిన కమిటీ వారికీ ధన్యవాదములు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అభివృద్ధి కమిటీ చైర్మన్ విజయరామరాజు, జనసేన నాయకురాలు ఇందిరా ప్రియదర్శిని.ప్రగడ వేణుబాబు, బొడ్డ గోవిందా, కోమటి శ్రీను, ప్రగడ శ్రీను.కొన్న నారాయణ.దానప్పలు, సన్యాసిరావు,గోవింద రాజు, రమణ, రవి, నారాయణ, ఆర్గనైజింగ్ సభ్యులు పాల్గొన్నారు.

# దుడ్డుఖల్లు పంచాయితీ లో మినీ గోకులలను ప్రారంభించిన సర్పంచ్ నీలావతి

**గుమ్మాలక్ష్మీపురం ,పెన్ పవర్. జనవరి -10:** గుమ్మలక్ష్మీపురం మండలం పరిధిలో దుడ్డుఖల్లు పంచాయితీ, గల బుడ్డెమ్మ ఖర్జ, బెల్లిడి గ్రామాల్లో జాతీయ ఉపాధి హామీ నిధులతో నిర్మించిన గోశాలలను శనివారం నాడు దుడ్డుఖల్లు గ్రామ సర్పంచ్, ఎన్. నీలావతి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులు, బిజెపి. ఎస్టి. మోర్చ జిల్లా అధ్యక్షులు, ఎన్ సింహాచలం పాల్గొన్నారు, ఆయన మాట్లాడుతూ పాడి రైతులకు ఎన్నో రకాలుగా ఉపయోగపడే పశు సంపదను సంరక్షించే విధంగా కూటమి ప్రభుత్వం గోశాలలను నిర్మిస్తుందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే సర్పంచ్ లీలావతి మాట్లాడుతూ...పంచాయితీ పరిధిలో ఈ కూటమి ప్రభుత్వ ఇస్తున్న పథకాలను పారదర్శకంగా అమలు చేస్తున్నామని అందుకు గాను, ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.
కార్యక్రమంలో, పంచాయతీ %జు౹%౹ సర్పంచ్ లు, %ఖ%. కృష్ణారావు, %వీ%. శ్రీనివాసరావు, అలాగే వార్డు మెంబర్లు :- నాగేశ్వరరావు, రంజిత్ కుమార్, ఆల్మెమ్మ, బూత్ ఇన్చార్జ్ లు,



సీతారాం, మురళి, మరియు సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పదోవ రోజు కొనసాగుతున్న..





**కానిస్టేబుల్ అభ్యర్థుల దేహదారుధ్య పరీక్షలు**

**అనకాపల్లి, పెన్ పవర్, జనవరి 11 :** పదోవ రోజు కొనసాగుతున్న కానిస్టేబుల్ అభ్యర్థుల దేహదారుధ్య పరీక్షలను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ పర్యవేక్షణలో అత్యంత పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ రోజు 319 మంది పురుష అభ్యర్థులు దేహ దారుఢ్య పరీక్షలకు హాజరవగా 235 మంది అభ్యర్థులు తదుపరి వ్రాత పరీక్షకు అర్హత సాధించారన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా రేపటి నుండి అనగా జనవరి 12 నుండి 15వ తారీఖు వరకు దేహదారుధ్య పరీక్షలు నిర్వహించబడవని, మళ్ళీ జనవరి 16వ తారీఖు నుండి అభ్యర్థులు వారికి కేటాయించిన తేదీల వారీగా యధావిధిగా హాజరు కావలసిందిగా జిల్లా ఎస్పీ తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ రిక్రూట్మెంట్ బోర్డు పోలీసు నియామక పక్రియలో భాగంగా ఉమ్మడి విశాఖపట్నం సంబంధించి కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు విశాఖపట్నంలో కైలాసగిరి వద్ద గల అనకాపల్లి జిల్లా డిస్ట్రిక్ట్ ఆర్మ్డ్ రిజర్వ్ మైదానం 10వ రోజు దేహదారుధ్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. జనవరి 11న నిర్వహించిన 10వ రోజు పి.ఎం.టి. మరియు పి.ఈ.టి. పరీక్షలకు 600 మంది పురుష అభ్యర్థులు హాజరుకావాల్సి ఉండగా, 319 అభ్యర్థులు మాత్రమే పి.ఎం.టి.పి.ఈ.టి. పరీక్షలకు హాజరయ్యారన్నారు. నియామకాల ప్రక్రియ వేకువ జామున 5 గంటల నుండే ప్రారంభం కావడం, ప్రణాళికాబద్ధంగా వ్యవహరించడంతో, పి.ఎం.టి. మరియు పి.ఈ.టి. పరీక్షలు సకాలంలో పూర్తయ్యాయన్నారు. అభ్యర్థులకు మొదటగా సర్టిఫికెట్స్ పరిశీలించారు. ఆతర్వాత బయోమెట్రిక్ తీసుకున్నారు. తదనంతరం పి.ఎం.టి., పి.ఈ.టి. పరీక్షలు నిర్వహించారు. తదుపరి మెయిన్ వ్రాత పరీక్షకు 235 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపిఎస్ స్వీయ పర్యవేక్షణలో పరీక్షల ప్రక్రియ సజావుగా జరిగాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఎల్.మోహన్ రావు మరియు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





# వనుగుమ్మలో ఘనంగా సంక్రాంతి సంబరాలు





- గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు ప్రకారం సంక్రాంతి ఉత్సవాలు నిర్వహణ.
- మండల వైస్ ఎంపీపీ సిరగం భాగ్యవతి, పంచాయతీ సర్పంచ్ మిల్కీ, పెసా ఉపాధ్యక్షుడు కొర్ర శంకర్రావు, కార్యదర్శి సీసా రామదాసు.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జనవరి 11.**

అల్లూరి జిల్లా, ముంచంగిపుట్టు మండలం, వనుగుమ్మలో సంక్రాంతి సంబరాలు అంబరాని అంటాయి. సంస్కృతిక కార్యక్రమాలు చూపరులను కనువిందు చేశాయి. మండల వైస్ ఎంపీపీ భాగ్యవతి, సర్పంచ్ మిల్కీ, పెసా కమిటీ ఉపాధ్యక్షులు కొర్ర శంకర్రావు, కార్యదర్శి సీసా రామదాసు ఆధ్వర్యంలో వనుగుమ్మ లో సంక్రాంతి సంబరాలు ఘనంగా అత్యంత వైభవంగా నిర్వహించారు. కొంత మంది గిరిజన సంస్కృతి ఆచార సాంప్రదాయాలు ఉట్టి పడేలా పంచేకట్టు వేషధారణతో సంక్రాంతి సంబరాలో పాల్గొన్నారు. సంక్రాంతి సంబరాలు పురస్కరించుకొని ముందస్తుగా మహిళలకు ముగ్గుల పోటీలు, డ్యాన్స్ పోటీలు, దింసా పోటీలు, నృత్య ప్రదర్శన పోటీలు, పాటల పోటీలు, క్రికెట్ టోర్నమెంట్, నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన జట్టుకు ప్రధమ, ద్వితీయ బహుమతులు అందజేశారు. గిరిజన రైతు జీవన విధానం నాటిక రూపంలో ప్రదర్శించారు. మహిళలు వేసిన గిరిజన సాంప్రదాయ దింసా నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సంక్రాంతి పండగ పురస్కరించుకొని రకరకాల వేషధారణలు అలంకరించుకొని సందడి చేశారు. ప్రజలు రకరకాల వేషధారణలతో ఇంటింటికి తిరిగి బుడియా అడిగారు. ఈ సందర్భంలో సంక్రాంతి వేడుకను ఉద్దేశించి వైస్ ఎంపిపి, సర్పంచ్, పెసా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం వనుగుమ్మ పంచాయతీ పరిధిలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహిస్తామని, గిరిజన రైతులుగా తాము పండించిన పంటలు ఇంట్లో సమకూర్చి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామన్నారు. సంక్రాంతి పండుగ 15 రోజుల ముందే క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణతో పండుగ వాతావరణం ప్రారంభమవుతుందన్నారు. పూర్వపు ఆచారసాంప్రదాయాల ప్రకారం పండుగా ఘనంగా నిర్వహిస్తామన్నారు. దక్షిణ భారతదేశంలోని జరుపుకునే సాంప్రదాయ పండుగలలో సంక్రాంతి పండుగ ఎంత విశిష్టమైనదని, గిరిజనులకు ప్రాముఖ్యమైన పెద్ద పండుగగా జరుపుకుంటామన్నారు. సంక్రాంతి సంబరాలు తిలకించిన గ్రామస్తులు, అతిధులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.






# వి వి వి హైస్కూలులో ఘనంగా సంక్రాంతి సంబరాలు





**గాజువాక పెన్ పవర్, జనవరి 11**

విశాఖ విమల విద్యాలయం ఉక్కునగరం ప్రాంగణంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరణంరెడ్డి నరసింగరావు ,నీరుకొండ రామచంద్ర రావు పాల్గొన్నారు. విశిష్ట అతిథులుగా అగనంపూడి అభివృద్ధి కమిటీ అధ్యక్షులు బలిరెడ్డి సత్యనారాయణ ,టౌన్ అడ్మిన్ ఏజీఎం మంత్రి రామ్మూర్తి పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని సిస్టర్ ఇలియా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల బాలికలకు రంగోలి పోటీలు బాలురకు గాలిపటాల పోటీలు నిర్వహించి అతిధులు చేతులు మీదగా బహుమతి ప్రదానోత్సవం చేశారు జరిగింది ఈ సందర్భంగా సంక్రాంతి విశిష్టతను వివరిస్తూ విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి భోగి మంటలు తదితర సాంప్రదాయ కార్యక్రమాలన్నీ అతిధులు నిర్వహించడం జరిగింది . నరసింహ రావు మాట్లాడుతూ విశాఖ విమల విద్యాలయం రాష్ట్ర సాంప్రదాయలను, విలువలను కాపాడుతూ ఇటువంటి కార్యక్రమాలు చేయటం చాలా గొప్ప విషయం అని కొనియాడారు,నీరుకొండ రామచంద్ర రావు విమల విద్యాలయం స్టీల్ ప్లాంట్ వారి ఆర్థిక సహాయ సహకారాలతో ఎంతోమంది పేద విద్యార్థులను ఉన్నత విద్యార్థులుగా తీర్చిదిద్దుతుందని ప్రశంసించారు.

పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిస్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు సిబ్బందికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు నాగేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయుల సంఘం ప్రధాన కార్యదర్శి ఉపాధ్యాయులు సత్యనారాయణ , కార్యదర్శి అనిత తదితరులు పాల్గొన్నారు

# జీ వీ.ఎం.సీ ప్రత్యేక ఆహ్వానితుడుగా పీలా గోవింద సత్యనారాయణ



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జనవరి 11 :** రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ %ఽ% ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవ లప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, అనకాపల్లి నియో జకవర్గ టీడీపీ ఇంచార్జ్ మరియు మాజీ శాసనస భ్యులు పీలా గోవింద సత్యనారాయణ ఉత్తర్వు లు జారిచేసిన రాష్ట్ర ప్రభుత్వం గ్రేటర్ విశాఖప ట్నం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక ఆహ్వానితు డుగా రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ %ఽ% ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, అనకాపల్లి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మరియు మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ ని నియమిస్తూలి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారిచేసింది.ఈ సందర్బంగా జీ.వీ.ఎం.సీ సమా వేశాలకు,ముఖ్యంగా అమృత పథకం అమలు పై, అభివృద్ధి పై జరిగే అన్ని సమావేశాలకు ప్ర త్యేక ఆహ్వానితులుగా నియమిస్తున్నట్టు ఉత్త ర్వులలో పేర్కొంది.ఈ సందర్భంగా మున్సిపల్ శాఖ అధికారులకు,జీవీఎంసీ కమిషనర్ కి ఆదే శాలు జారిచేసింది.ఈ సందర్బంగా ఆయన మా ట్లాడుతూ ఉత్తర్వులు జారిచేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్య మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కి,మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ కి ధన్యవాదాలు తెలి పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లక్ష్యాల మేరకు ఇంటింటికి మంచి నీటి కుళాయిల ఏర్పాటుకు మొదటి ప్రాధాన్యతగా కృషిచేస్తానని అన్నారు.

# పేసా ఎన్నికలలో గెలుపొందిన వారు చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

- కట్టుపల్లి పేసా కార్యదర్శి మాదిరి చంటిబాబు

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి 11:** ఇటీవల జరిగిన పేసా కమిటీ ఎన్నికలలో గెలుపొందిన ఉపాధ్యక్షులు కార్యదర్శులకు పేసా చట్టంపై కనీస అవగాహన కలిగి ఉండాలని అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం దామనాపల్లి పంచాయతీ కట్టుపల్లి సెగ్మెంట్ కు చెందిన పేసా కమిటీ కార్యదర్శి మాదిరి చంటిబాబు అన్నారు. పేసా స్థానిక పాలనను పునర్జీవింప చేసేందుకు మరియు గిరిజన సంఘాల హక్కులను చట్టబద్ధంగా గుర్తించి రక్షింపబడే వాతావరణాన్ని పెంపొందించడానికి ఒక పరివర్తన శక్తిగా ఉపయోగపడుతుందని, ఈ చట్టం గిరిజన జీవనోపాదులు మరియు వర్గాల మొత్తం ఉన్నతికి దోహదపడుతుందని తెలిపారు.పేసా చట్టం 1996వ సంవత్సరం డిసెంబర్ 24వ తేదీన రాష్ట్రపతి ఆమోదం పొందిందని వివరించారు. ఈ చట్టం యొక్క విశిష్టతను వివరిస్తూ గిరిజన ప్రాంతంలో ఏదైనా మత్తు పదార్థాల అమ్మకం మరియు వినియోగాన్ని నియంత్రించే అధికారం కలిగి ఉంది అని, గ్రామాలలో ప్రజల యొక్క ఆచార వ్యవహారాలను, సంప్రదాయాలను కట్టుబాట్లను పరిరక్షించాల్సిన బాధ్యత ఈ చట్టంపై ఉందని తెలిపారు. ప్రతి గ్రామ సభ ప్రజల సంప్రదాయాలు మరియు ఆచారాలు వారి సంస్కృతిక గుర్తింపు సహజ వనరులు మరియు వివాద పరిష్కార సంప్రదాయ పద్ధతిని రక్షించడానికి మరియు సంరక్షించడానికి సమర్థవంతంగా ఈ చట్టం పనిచేస్తుందని సూచించారు. పేసా గ్రామసభ సామాజిక మరియు ఆర్థిక అభివృద్ధికి సంబంధించిన ప్రణాళికలు, కార్యక్రమాలు మరియు ప్రాజెక్టులను గ్రామస్థాయిలో పంచాయతీ అమలు చేయటానికి అటువంటి ప్రణాళికలు కార్యక్రమాలు మరియు ప్రాజెక్టులను చేపట్టే ముందు ఆమోదించే బాధ్యత పేసా కమిటీ కలిగి ఉంటుందని తెలిపారు. షెడ్యూల్ ప్రాంతంలో మైనింగుకు సంబంధించి లీజు మంజూరు చేయటానికి గ్రామ సభ తీర్మానం తప్పనిసరి అని అన్నారు. షెడ్యూల్ ప్రాంతంలో భూమి అన్యాక్రాంతం కాకుండా నిరోధించే అధికారం మరియు షెడ్యూల్ తెగకు చెందిన ఏదైనా చట్టవిరుద్ధంగా అన్యాక్రాంతమైన భూమిని పునరుద్ధరించడానికి చర్యలు తీసుకోవడానికి పేసా కమిటీ అధికారం కలిగి ఉందని తెలిపారు. షెడ్యూల్ తెగల కు రుణాలు ఇచ్చే వ్యయం పై నియంత్రించే అధికారం , గిరిజన ఉప ప్రణాళికలతో సహా అటువంటి ప్రణాళికల కోసం స్థానిక ప్రణాళికలు మరియు వనరులపై నియంత్రణ అధికారం కమిటీ కలిగి ఉంటుంది. పంచాయితీలు స్వపరిపాలన సంస్థలు గా పనిచేయటానికి పేసా గ్రామ కమిటీ సహాయ సహకారాలు అందిస్తుంది. శాసనసభ ద్వారా రద్దుపరిస్తేనే గాని పేసా కమిటీ పదవీకాలం ముగిసే వరకు కొనసాగుతాయని తెలిపారు. కావున అల్లూరి సీతారామరాజు జిల్లాలో గూడెం కొత్త వీధి మండలంలో గెలుపొందిన పేసా గ్రామసభ ఉపాధ్యక్షులు కార్యదర్శులు పార్టీలకు అతీతంగా ప్రజల సంక్షేమమే ధ్యేయంగా, గిరిజన అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలని మాదిరి చంటిబాబు కోరారు.



# శ్రీష్టి వరల్డ్ స్కూల్ లో 10వ తరగతి విద్యార్థుల పరీక్షలపై ప్రముఖ సైకాలజిస్ట్ చే అవగాహన సదస్సు





**గాజువాక పెన్ పవర్, జనవరి 11:**ఉక్కునగరం సెక్టర్ -%శ×% లో గల శ్రీష్టి వరల్డ్ స్కూల్ లో 10వ తరగతి విద్యార్థులకు రాబోయే బోర్డు పరీక్షలకు సన్నద్ధం చేయాలనే లక్ష్యంతో ప్రఖ్యాత సైకాలజిస్ట్ చే ప్రేరణాత్మకమైన అవగాహన సదస్సును నిర్వహించింది. ప్రఖ్యాత సైకాలజిస్ట్ ఫ్యాకల్టీ మరియు ట్రైనర్ బి. ఉమా మహేశ్వర రావు ఈ సదస్సులో మాట్లాడుతూ ఇంటరాక్టివ్ సెషన్ మెమరీ మరియు మెకానిజం, మైండ్ మేనేజ్మెంట్, కాన్సెప్చువల్ లెర్నింగ్, కాన్సంట్రేషన్ మెథడ్స్, స్ట్రెస్ కోపింగ్ మరియు ఎగ్జామ్ ప్రిపరేషన్ స్ట్రాటజీస్ వంటి ముఖ్యమైన అంశాలను కవర్ చేస్తూ మాట్లాడారు.ఈ సదస్సుకు విద్యార్థుల నుండి మంచి ఆదరణ లభించింది, విద్యార్థినీ విద్యార్థులు చర్చలలో చురుకుగా పాల్గొన్నారు. విద్యార్థులు తమ జీవితంలో ఏదైనా సాధించాలంటే తనను తాను విశ్వసించాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ పి. సుశీలారాణి మాట్లాడుతూ విద్యార్థులకు విద్యా విషయంలో విజయాన్ని సాధించడంలో మరియు అవసరమైన జీవన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడంలో విద్యార్థులకు మద్దతు ఇవ్వడానికి పాఠశాల యాజమాన్యం ఇటువంటి ప్రేరణాత్మక సదస్సును ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని అన్నారు.

# యువత విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి.....

స్థానిక ఎస్సై సిహెచ్ భీమరాజు.....





**నాతవరం, పెన్ పవర్ (జనవరి 11):**యువత విద్యతో పాటు, క్రీడల్లో రాణించాలని స్థానిక ఎస్సై సిహెచ్ భీమరాజు అన్నారు. శనివారం మండల కేంద్రమైన నాతవరంలో కె.ఎస్.ఆర్ టీమ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంక్రాంతి సంబరాల్లో భాగంగా వాలీబాల్ పోటీలకు ముఖ్యఅతిథిగాఎస్,ఐ, సిహెచ్ భీమరాజు ఇచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన చేతుల మీదుగా వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు విద్యుత్ తో పాటు,క్రీడల్లో రాణించాలని అలాగే మానసిక ఉల్లాసం,దేహదారుడ్యం ఆరోగ్యానికి ఎంతో అవసరం అని ఆయన అన్నారు.ఈ పోటీల్లో గెలుపొందిన వారికి ప్రధమ బహుమతిగా 15వేల రూపాయలు,ద్వితీయ బహుమతిగా 10వేల రూపాయలు,ఈ పోటీల్లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ విజేతకు 3వేల రూపాయలు అందిస్తున్నట్లు కె.ఎస్.ఆర్ టీమ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నేతల విజయ్ కుమార్, పైల పోతురాజు,పారుపల్లి కొండబాబు,కేఎస్ఆర్ టీమ్ సభ్యుడు పారుపల్లి కిరణ్ కుమార్,మండల తెలుగు యువత అధ్యక్షులు శెట్టి లోవ, గ్రామ పార్టీ అధ్యక్షులు శెట్టి నానాజీ,ఐటిడిపి కన్వీనర్ శెట్టి గోపి,చింతకాయల శ్రీనివాస్ అంకంరెడ్డి శివ,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# రక్షక భటుల ఉద్యోగాల నియామక ప్రక్రియ






- నేటి వరకు తుది రాత పరీక్షకు అర్హత సాధించిన 1794 పురుష, 479 మహిళా అభ్యర్థులు
- జనవరి 22 వరకు పురుష, మహిళా అభ్యర్థుల కు కొనసాగ నున్న శారీరక దారుఢ్య పరీక్షలు
- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

**విజయనగరం క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, జనవరి 11 :**స్టైఫెండరీ పోలీసు కానిస్టేబులు ఉద్యోగ నియా మకాలకు ప్రాధమిక రాత పరీక్షలో అర్హత సాధిం చిన అభ్యర్థులకు పి.ఎం.టి. మరియు పి.ఈ.టి. పరీక్షల ప్రక్రియ సజావుగా కొనసాగుతున్నట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జనవరి 11న తెలిపా రు.జనవరి 11న నిర్వహించిన 10 వ రోజు పి. ఎం.టి. మరియు పి.ఈ.టి. పరీక్షలకు 600 మం ది పురుష అభ్యర్థులు హాజరుకావాల్సి ఉండ గా, 384 అభ్యర్థులు మాత్రమే పి.ఎం.టి./పి.ఈ. టి. పరీక్షలకు హాజరయ్యారని, వారిలో 286 మంది అభ్యర్థులు తుది రాత పరీక్షకు అర్హత సాధించారన్నారు. నియామకాల ప్రక్రియ వేకువ జామున 5గంటల నుండే ప్రారంభం కావడం, ప్రణాళికాబద్ధంగా వ్యవహరించడంతో, పి.ఎం. టి. మరియు పి.ఈ.టి. పరీక్షలు సకాలంలో పూర్తయ్యాయన్నారు. పోలీసు నియామకాల ప్రక్రియను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఎ.ఆర్.అదనపు ఎస్పీ జి.నాగేశ్వరరావు స్వయంగా పర్యవేక్షించారు. ఇప్పటి వరకు పురుష అభ్యర్థులు 2500మంది శారీరక దారుఢ్య పరీక్షలకు హాజరుకాగా, వారి లో 1794మంది తుది రాత పరీక్షకు అర్హత సా ధించారన్నారు. అదే విధంగా మహిళా అభ్య ర్థులు 983 హాజరుకాగా, వారిలో 479మంది తుది రాత పరీక్షకు అర్హత సాధించారని జిల్లా ఎస్పీ తెలిపారు. మహిళా మరియు పురుష అభ్యర్థుల శారీరక దారుఢ్య పరీక్షలు జనవరి 22 వరకు పోలీసు పరేడ్ గ్రౌండులో కొనసాగుతా యని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

అభ్యర్థులకు ముందుగా హాల్ టిక్కెట్స్ ను పరిశీ లించి, పోలీసు పరేడ్ గ్రౌండులోకి అనుమతిం చారు. అనంతరం, అభ్యర్థుల విద్యార్హతలు, రిజర్వేషన్లు, వయస్సు నిర్ధారించే ధృవపత్రాల ను పరిశీలించి, అన్ని సర్టిఫికేట్స్ సక్రమంగా ఉన్న అభ్యర్థులకు మాత్రమే బయోమెట్రిక్ తీసుకొని, పి.ఎం.టి. పరీక్షలకు అనుమతించా మన్నారు. ఆధునిక సాంకేతిక నైపుణ్యం కలిగిన డిజిటల్ ఇక్విప్మెంట్స్ వినియోగించి, అభ్యర్థుల ఎత్తు, ఛాతీ కొలతలను నిర్ధారించి, అర్హత సాధించిన అభ్యర్థులకు పి.ఈ.టి. పరీక్షలను అనుమతించామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. ఈ నియామక ప్రక్రియలో అదనపు ఎస్పీ పి.సౌ మ్యలత, ఎఆర్ అదనపు ఎస్పీ జి.నాగేశ్వరరా వు, డిఎస్పీలు ఎం.వీరకుమార్, యూనివర్స్, ఎస్.బాపూజీ, టి.ఎన్.శ్రీనివాసరావు,కే. థామస్ రెడ్డి, ఎట పి.శ్రీనివాసరావు, పలువురు సిఐలు, రిజర్వు ఇన్స్పెక్టర్లు,ఎస్.ఐలు,ఆర్.ఎస్.ఐ.లు, పిఈటీలు మరియు ఇతర పోలీసు అధికారు లు, పోలీసు కార్యాలయ ఉద్యోగులు పాల్గొని, ఎంపిక ప్రక్రియ సజావుగా జరిగే విధంగా విధు లు నిర్వహించారు.





# అరిలోవ లో వైకుంఠ ఏకాదశి మహోత్సవాలు

పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జనవరి 11:** తూర్పునియోజకవర్గం 13 వ వార్డు అరిలోవ చివరి బస్ స్టాప్ వద్ద శ్రీ రామలింగేశ్వర ఆలయం లో వైకుంఠ ఏకాదశి మహోత్సవాలు సందర్భంగా జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రత్యేక పూజా కార్యక్రమం లో పాల్గొన్నారు.ఆలయం లో శ్రీ వేంకటేశ్వర స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ను జనసేన పార్టీ శ్రేణులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో , సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలందరికీ భోగి సంక్రాంతి కనుమ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పొట్టి అప్పారావు.నీలి పైడిరాజు. రఘు. మురళీ వివిధ వార్డుల జనసేన అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమయానికి భోజనము పెట్టకపోతే బాధ్యతలనుండి తొలగిస్తాం

- భోజన నిర్వాహకులకు సోకాజ్ నోటీస్ జారీ.
- మెనూ ప్రకారం భోజనం పెట్టాల్సిందే
- పాడేరు జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ కే కృష్ణరావు.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జనవరి 11.**ముంచంగిపుట్టు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో రోగులకు సమయానికి భోజనం పెట్టకపోతే భోజనం నిర్వహణ బాధ్యతల నుండి తొలగిస్తామని పాడేరు జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ కే కృష్ణరావు అన్నారు. మండలంలో శనివారం పర్యటించిన ఆయన సిహెచ్సి ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భోజన నిర్వాహకులతో ఆయన మాట్లాడుతూ.. సామాజిక ఆరోగ్య కేంద్రంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చి వైద్య సేవలు పొందుతున్న రోగులకు సమయానికి భోజనాలు పెట్టాలని, సమయపాలన పాటించకుండా భోజనాలు పెడుతున్నట్లు రోగుల నుండి ఫిర్యాదులు అందుతున్నాయి అన్నారు. తీరు మార్చుకొని రోగులకు మెనూ ప్రకారం సమయపాలన పాటించి అల్పాహారము, భోజనాలు పెట్టాలన్నారు. ఈ నేపద్యంలో బోజన నిర్వాహకులకు సోకాజ్ నోటిష్ జారి చేశారు. భోజన నిర్వహణపై మరల పిర్యాదులు అందితే నిర్వహణ బాధ్యతల నుంచి తొలగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి సంతోష్, వైద్య సిబ్బంది రమేష్, సురేష్, గ్రీష్మ, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# కే.జీ.హెచ్. లో ఘనంగా రంగ వల్లికలు పోటీలు





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,విశాఖపట్నం జనవరి 11 :** హిందువుల పెద్ద పండుగ మకర సంక్రాంతిని పురస్కరించుకొని శనివారం విశాఖ కే.జి.హెచ్ ఆసుపత్రిలో పలు విభాగాలకు చెందిన నర్సింగ్ సిబ్బంది.నర్సింగ్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించా రు. 14 విభాగాలకు చెందిన హెడ్ నర్సులు, స్టాఫ్ నర్స్ లు పాల్గొని విభాగాల వారీగా రంగ వల్లికలు వేశారు. ఈ కార్యక్రమంలో కే.జీ.హచ్ సూప ర్డెంట్ డాక్టర్ పి. శివానంద ఉద్యోగులు, సిబ్బంది వేసిన ముగ్గులను పరిశీలించారు.ముగ్గుల పోటీ లకు న్యాయ నిర్ణయాలుగా డిప్యూటీ సూపర్డెం ట్లు డాక్టర్ వాసవిలత, డాక్టర్ వాణి,నర్సిం గ్ సూపర్డెంట్ కల్పనామౌళి వ్యవహరించారు. అయితే ఈ ముగ్గులు పోటీల్లో విజేతలుగా నిలి చిన వారి పేర్లను డిసిఎస్ ఆర్.ఎం.ఓ డాక్టర్ మెహర్ ప్రకటించారు.



ఈ కార్యక్రమంలో నర్సింగ్ అసోసియేషన్ ప్రతి నిధులు భవానీ, వర లక్ష్మి ,సీనియర్ హెడ్ నర్సు లు పిట్ట వరలక్ష్మి, డి.లక్ష్మి ప్రశాంతి, సీనియర్ స్టాఫ్ నర్సు,ఇతర విభాగాల ఉద్యోగులు పాల్గొ న్నారు.

# రాజుపాకాల వంతెన వద్ద కార్మికుడు మృతి.

**చింతపల్లి పెన్ పవర్ జనవరి 11:-**జాతీయ రహదారి.516%జు% కొత్తగా నిర్మాణం చేపడుతున్న రోడ్డు పనులకు కూలి పనులకు వచ్చిన కార్మికుడు తారు ట్యాంకర్ లారీ బ్రేకులు ఫెయిల్ అయ్యి తారు ట్యాంక్ లారీలో క్లీనర్ గా పనిచేస్తున్న వెంకటేష్ దుర్మార్గం చెందిన ఘటన మండలంలోని రాజుపాకలు గ్రామ సమీప వంతెన వద్ద చోటుచేసుకుంది. ప్రాథమికంగా అందిన సమాచారం మేరకు జాతీయ రహదారి నిర్మాణం చేపడుతున్న రోడ్డుకు తారు వేసే లారీలో క్లీనర్ పనిచేస్తున్నాడని, తారు ట్యాంకర్ లారీ బ్రేకులు ఫెయిల్ అయ్యిందని డ్రైవర్ చెప్పగానే ఆత్మరక్షణ కొరకు లారీ నుండి దూకడం వలన తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే ఆయన దుర్మార్గం చెందారు. మృతుడు విజయవాడ పట్టణనికి చెందిన వాడిగా రోడ్డు పనులు చేసే కార్మికులు చెబుతున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# టిడ్కో వాసులకు తాగునీరు ట్యాంకర్ ను సమకూర్చిన తాతాజీ





**అమలాపురం రూరల్, పెన్ పవర్, జనవరి,11:**అమలాపురం పురపాలక సంఘానికి సంబంధించి 30వార్డుల ప్రజలకు అల్లవరం మండలం బోడసకుర్రు-దేవర్లంక టిడ్కో గృహాలను ఇచ్చారు. టిడ్కోగృహాలను సందర్శించి నివాసం ఉంటున్న సమస్యలు తెలుసుకున్న చైర్మన్ వేములపాటి అజయ కుమార్ ప్రధాన సమస్యలపై దృష్టి పెట్టారు. ఆ తరుణంలో జనసేన నాయకులు కల్వకొలను తాతాజీ కాలనీ వాసులకు మంచినీటి ట్యాంకరు ద్వారా ప్రతి రోజూ మంచి నీరు అందిస్తామని హామీ ఇచ్చారు. హామీ ప్రకారం ఐదు వేల లీటర్ల తాగు నీరు ట్యాంకర్ ట్రాక్టరు ఏర్పాటు చేసి సరఫరా చేసే కార్యక్రమాన్ని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.

అనంతరం వారికి మరో ప్రధాన సమస్య అయిన రోడ్డు మార్గాన్ని వేసే విధంగా కృషి చేయాలని తాతాజీని అడగడంతో కచ్చితంగా మన ఎంఎల్ఏ అయితాబత్తుల ఆనందరావు దృష్టికి తీసుకెళ్ళి, అధికారులను కలుస్తామని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు నల్లా శ్రీధర్, మున్సిపల్ కౌన్సిలర్ యేడిద శ్రీను, కంచిపల్లి అబ్బులు, ఆర్.డి.యస్.ప్రసాద్, పడాల నానాజీ, తిక్కా ప్రసాద్, ఆకుల సూర్యనారాయణ మూర్తి,కొప్పుల నాగ మానస, నల్లా వేంకటేశ్వర రావు, స్థానిక సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి నాగేశ్వరరావు, ఎంపీటీసీ మోటూరి కనకదుర్గ-వెంకటేశ్వర రావు,అడపా దత్తుడు, కంకిపాటీ వీరబాబు, కంకిపాటి గోపి, ఆకుల వీరబాబు,బృందావనం శ్రీనివాస్,తిక్కా సరస్వతి, సాధనాల మురళి, పప్పుల నానాజీ, పోలిశెట్టి కన్నా, గంగాబత్తుల కిషోర్, గెట్టం వీరు, పోలిశెట్టి మహేష్, పెదమల్లు మణికంఠ, గుబ్బల శేఖర్, సంసాని రవి మరియు జనసైనికులు, నాయకులు, టి డ్కో వాసులు రాయుడు సత్య రుషి,గారపాటి పండుబాబు, అప్పిరెడ్డి కృష్ణ మోహన్, గంధ్రోతు నరసింహారావు, నల్లా తాతాజీ, ఉప్పాడ నూకరత్నం,అప్పిరెడ్డి మాణిక్యంబ,పరమటరామ లక్ష్మి, వై. కుమారి, కె.లలిత, గారపాటి భాగ్యలక్ష్మి,మాచర్ల వెంకట లక్ష్మి, ఎన్. సత్యవతి ఫాల్గొన్నారు.

## కరిబండి సుబ్బారావు మెమోరియల్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు





**తాళ్ళపూడి, పెన్ పవర్, జనవరి 11:**తాళ్లపూడిలోని కరిబండి సుబ్బారావు మెమోరియల్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఇంటర్, డిగ్రీ కళాశాల విద్యార్థులకు ముగ్గుల పోటీలు, క్రికెట్, వాలీబాల్, కబడ్డీ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డైరెక్టర్ కరిబండి త్రినాథ్ స్వామి మాట్లాడుతూ విద్యార్థులకు మన సాంస్కృతి, సాంప్రదాయాలు గురించి తెలియపరచాలన్న ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. ముగ్గులు అందర్నీ అలరించాయి. కళాశాల ప్రాంగణం విద్యార్థులతో సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.మురళి, అధ్యాపకులు డి.మాధవరావు, సత్యనారాయణ, పాపారావు, రాజేష్, గీత, అమరేంద్ర, సాయి తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాలలో ధూమపానం నిషేదించాలి-డా. అడ్డాల సత్యన్నారాయణ




**కాకినాడ.పెన్ పవర్ జనవరి 11 :**స్థానిక రమణయ్యపేట లో కాకినాడ ఐడిఎ ఆధ్వర్యాన ప్రపంచ ధూమపాన ప్రభావిత దినోత్సవం సంధర్భంగా పొగాకు ఉత్పత్తుల వినియోగం వలన కలిగే దుష్ప్రభవాల పైన అవగాహన సదస్సు నిర్వహించారు.
ఈ సంధర్భంగా కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ"
క్యాన్సర్ , క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ (సీవోపిడి), గుండె జబ్బులు , పుట్టుకతో వచ్చే లోపాలు , శరీరంలోని దాదాపు ప్రతి అవయవానికి సంబంధించిన ఇతర ఆరోగ్య సమస్యలు సిగరెట్లను తాగడం వల్ల గణనీయమైన ప్రతికూల ఆరోగ్య ప్రభావాలు చూపుతాయని అన్నారు. సిగరెట్‌లు నుండి పీల్చే పొగలో క్యాన్సర్ కారకాలు మరియు హానికరమైన రసాయనాలు ఉంటాయని, పొగాకులోని సైకోయాక్టివ్ డ్రగ్ అయిన నికోటిన్ , సిగరెట్లకు బాగా వ్యసనపరుస్తుంది . సిగరెట్ తాగేవారిలో దాదాపు సగం మంది పొగాకు సంబంధిత వ్యాధితో మరణిస్తారు మరియు సగటున 14 సంవత్సరాల జీవితాన్ని కోల్పోతారు. ప్రతి సంవత్సరం, సిగరెట్ తాగడం వల్ల ప్రపంచవ్యాప్తంగా 8 మిలియన్లకు పైగా మరణాలు సంభవిస్తున్నాయని
వీరిలో 1.3 మిలియన్ల కంటే ఎక్కువ మంది ధూమపానం చేయని వారు పొగ త్రాగేవారు వదిలిన పొగ పీల్చడం వల్ల మరణిస్తున్నారు అని అన్నారు.
ఈ కార్యక్రమం లో కాకినాడ ఐడిఎ సభ్యులు డా సువర్ణ డా సిరాజ్ అడబాల రత్న ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతిసమరానికి సిద్ధం అంటున్న పందెం కోళ్ళు.





**గోపాలపురం, పెన్ పవర్, జనవరి11.**సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సాంప్రదాయబద్ధంగా జరిగే కోడి పందాలు కు రంగం సిద్ధం అవుతున్నది. సంక్రాంతి పండుగ అంటే మగవాళ్ళకి ముందుగా గుర్తొచ్చేది కోడిపందాలు. ఈ పందెములకు సంక్రాంతికి విడదీయరాని బంధం ఉంది. తరతరాలుగా సంక్రాంతి సమయంలో కోడిపందాలు ఆట అనేది ఆనవైతి గా మారింది. పండుగ మూడు రోజులపాటు జరిగే ఈ పందెము ల కోసం సుదూర ప్రాంతాలు వెళ్లి అధిక ధర హెచ్చించి మేలు జాతి కోడి పుంజులను తెచ్చి సంవత్సరం పొడవునా వాటిని పెంచుతారు. ఏది ఏమైనా తమ కోడిపుంజు విజయం సాధించాలని సంకల్పంతో పుంజు ల యజమాని దానికి మంచి పౌష్టికాహారం అందిస్తాడు. జీడిపప్పు, బాదంపప్పు, పిస్తా, సజ్జలు, రాగులు వంటివి ప్రతినిత్యం పెడతారు. వాటితో పాటు ప్రతిరోజు ఉదయం, సాయంత్రా లలో ప్రత్యేకమైన ఒక శిక్షకుడి తో తర్ఫీదు ఇప్పిస్తారు. ఇలా తయారుచేసిన కోడి పుంజులను పండుగ రోజుల్లో బరుల కు తీసుకువచ్చి పందాలు వేస్తూ ఉంటారు. ఒక్కొక్కరు ఒక్కొక్క రకమైన పందెం కోళ్లను ఇష్టపడతారు. అందులో డేగ, కాకి, నెమలి, పర్ల, తీతువా, పెట్టమర్రి వంటి అనేక రకాల పేర్లతో రంగులను బట్టి పిలుస్తూ ఉంటారు. ఒక్కొక్క సమయంలో ఒక్కొక్క రంగు కోడి పుంజు హవా కొనసాగుతుంది అనేది పందెం రాయు ళ్ల ఆలోచన. ఆ కారణంగానే రంగు కలిగిన వాటి పై నమ్మకం ఉంచుకుంటారు పందె గాళ్లు. అవకాశం వచ్చినప్పుడు బరి లోకి దింపి పందెం వేస్తారు. ఇటువంటి పందెం లను చూడడానికి గ్రామస్తులు, పండుగకు వచ్చిన బంధువులు, స్నేహితులు తో పాటు కొంతమంది మహిళలు సైతం ఈ పందెము లను తిలకించడానికి బరుల దగ్గరికి వస్తారు.ఇదిలా ఉంటే మండలంలోని గోపాలపురం, వేళ్ళ చింతల గూడెం, వెంకటాయపాలెం,గుడ్డి గూడెం, కొవ్వూరుపాడు, వాదాల కుంట, దొండపూడి, హుకుంపేట తదితర గ్రామాలలో ఈ పందెములును సాంప్రదాయ బద్ధంగా నిర్వహిస్తూ ఉంటారు. కొన్నిచోట్ల బరులలోపందెము లు ఆడడానికి వచ్చిన వారికి భోజన సదుపాయాలు సైతం ఏర్పాటు చేస్తూ ఉంటారు నిర్వాహకులు. పండుగ మూడు రోజుల్లో జరిగే ఈ పందెములలో లక్ష లాది రూపాయలు చేతులు మారుతూ ఉంటాయి. విజయం సాధించిన పుంజుకు చెందిన వర్గం వారుగర్వంతో ఉంటే పందెంలో ఓటమి పాలై డబ్బుపోగొట్టుకున్న వారు దిగులుతో ఉండడం సర్వ సామాన్యం. ఏది ఏమైనా ఈ మూడు రోజులు ప్రజలు పండుగ పేరుతో ఎంతో కులాసాగా స్నేహితులతో కుటుంబీకులతో గడుపుతూ ఆనందాన్ని ఆస్వాదిస్తూ ఉంటారు. దేశ విదేశాల నుండి ప్రజలు తమ ఇండ్లకు రావడం వారితో పాటు బందు, సన్నిహితులను సైతం తీసుకువస్తూ ఉండడంతో గ్రామాలు జనాలతో కిటకిటలాడుతూ ఉంటాయి. ఇటువంటి సంతోషకరమైన రోజులు కోసం ప్రజలు ఏడాది పొడవునా ఎదురుచూస్తూనే ఉంటారు.





# 19న రేషన్ డీలర్ల పోస్టుల భర్తీకి వ్రాత పరీక్ష

**పెద్దాపురం, పెన్ పవర్, జనవరి 11:** పెద్దాపురం డివిజన్ పరిధిలో 11 మండలాల్లో 50 రేషన్ దుకాణాలకు శాశ్వత ప్రాతిపదికన డీలర్ల నియామకానికి ఈనెల 19న వ్రాత పరీక్ష నిర్వహించనున్నట్లు ఆర్డీవో కట్రెడ్డి శ్రీరమణి తెలిపారు. స్థానిక మహారాణీ కళాశాలలో ఉదయం 10:30 నుంచి 12 గంటల వరకు నిర్వహించనున్న ఈ వ్రాత పరీక్ష నిమిత్తం సుమారు 180 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసినట్లు తెలిపారు. ఈనెల 12వ తేదీ నుంచి సంబంధిత మండల తహసీల్దార్లు ద్వారా జారీ చేయనున్న హాల్ టిక్కెట్లపై
అభ్యర్థులు తమ పాస్ పోర్ట్ సైజ్ ఫోటో అతికించి పరీక్షకు హాజరు కావాలని ఆమె తెలిపారు.



# శృంగార వల్లభ స్వామి ఆలయంలో భక్తుల రద్దీ



**పెద్దాపురం, పెన్ పవర్, జనవరి 11 :** పెద్దాపురం మండలం తిరుపతి గ్రామంలో కొలువై తొలి తిరుపతిగా ప్రసిద్ధి గాంచిన శ్రీదేవీ, భూదేవీ సమేత శృంగార వల్లభ స్వామి వారి దివ్యక్షేత్రం శనివారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో రద్దీగా మారింది. స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకొనేందుకు వేకువజాము నుంచి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఆలయ సాంప్రదాయాల ప్రకారం స్వామి వారికి నిత్య కైంకర్యాలను అర్చక స్వాములు శాస్త్రోక్తంగా నిర్వహించిన అనంతరం స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులను అనుమతించారు. స్వామి వారిని ఈరోజు సుమారు తొమ్మిది వేల ఐదు వందల మంది మంది భక్తులు దర్శించుకున్నారు. ప్రత్యేక దర్శనం టిక్కెట్ల ద్వారా రూ. 82,960, అన్నదాన విరాళాల ద్వారా రూ. 59,901, కేశ ఖండన ద్వారా రూ. 2,320, తులాభారం ద్వారా రూ. 400, లడ్డు ప్రసాదం ద్వారా రూ. 15,975, మొత్తం రూ. 1,61,556 ఆదాయం సమకూరినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం పులిహోర ప్రసాదం పంపిణీ చేశామని, సుమారు రెండు వేల ఐదు వందల మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణచార్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తాజంగి జలాశయం మరమ్మతులకు

# 35 లక్షల నిధులు విడుదల:



**చింతపల్లి పెన్ పవర్ జనవరి 11:-**మండలంలోని మేజర్ పంచాయతీ తాజంగి జలాశయం కుడి ఎడమ కాలువలు మరమ్మత్తులకు కూటమి ప్రభుత్వం రూ. 35 లక్షల నిధులను విడుదల చేసిందని నీటి సంఘం చైర్మన్ బోనంగి బాలయ్య పడాలి అన్నారు. శనివారం స్థానిక సర్పంచ్ మహేశ్వరి తో కలిసి నీటి సంఘం చైర్మన్ జలాశయం గుడి ఎడమ కాలువల నిర్మాణాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 65 ఏళ్ల క్రితం 1500 ఎకరాల వ్యవసాయ భూములకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో జలాశయాన్ని నిర్మించడం జరిగిందన్నారు. కుడి ఎడమ కాలువలు మరమ్మతులకు గురి కావడంతో పూర్తిస్థాయిలో పంట పొలాలకు సాగునీరు అందడం లేదన్నారు. ప్రతి ఏడాది రైతులు శ్రమదానం చేసుకొని కాలువలకు మరమ్మత్తులు చేసుకోవడం వల్ల సుమారు 400 ఎకరాల పంట భూములకు సాగునీరు అందుతుందన్నారు. కుడి ఎడమ కాలువలు మరమ్మత్తులు చేయాలని పలుమార్లు గత వైసిపి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినప్పటికీపట్టించుకోలేదన్నారు తాజాగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా ప్రభుత్వం నిధులను విడుదల చేసిందన్నారు. ఈ నిధులతో పనులు ప్రారంభించనున్నామని అయితే ఈ నిధులు రెండు కాలువలకు మరమ్మత్తులు పూర్తిస్థాయిలో సరిపడని అదనపు నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెనుమల కాంతమ్మ, నీటి సంఘం వైస్ చైర్మన్ తమర్బ విశ్వనాథం, స్కూల్ కమిటీ చైర్మన్ శెట్టి మోహన్ రావు జనసేన సీనియర్ నాయకులు ఉగ్రంగి లక్ష్మణరావు, కూటమి నాయకులు బోనంగి లింగేశ్వరరావు, మినుముల సుందర్ రావు, కిముడు శ్యాంసుందర్, రీమేల బాబురావు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్నకు ఘనంగా నివాళులు.





**పాడేరు,పెన్ పవర్ జనవరి 11.**స్వాతంత్ర్య సమర యోధుడు,రేనాటి ప్రాంతానికి చెందిన కీఎంశే?లు వడ్డే ఓబన్న జయంతిని పురస్కరించుకొని శనివారం వడ్డే ఓబన్న చిత్ర పటానికి కలెక్టరేట్ కార్యాలయం లో డీ.ఆర్.ఓ. కె.పద్మ లత పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాలమానిని 2025 విడుదల

- బంజారా భజరంగీ భేరి



**టీ నర్సాపురం, పెన్ పవర్, జనవరి 11:** బంజారా భజరంగీ భేరి ఆధ్వర్యంలో సంఘ కాలమానిని 2025 ను మాజీ సర్పంచ్ జరభల పూర్ణయ్య, భూక్యా బిగనాధం చేతులమీదుగా శనివారంవిడుదల చేయడం జరిగింది.
ఈ సందర్భంగా సంఘ ప్రధాన కార్యదర్శి భూక్యా వేణు గోపాల్ నాయక్ మాట్లాడుతూ గోర్ బంజారా సమాజానికి చెందిన సంఘ నాయకులు, ఆధ్యాత్మిక మూర్తులు, పోరాట యోధుల ఛాయా చిత్రాలతో కాలమానిని ముద్రించి వారి స్ఫూర్తిని, చైతన్యాన్నిప్రజల్లోపెంపొందించడం కోసం, బంజారా తండాల్లో గోర్ ధర్మాన్ని ప్రచారం చేయడం కోసం క్యాలెండర్ ఒక సాధనంగా ఉపయోగపడుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో భూక్యా రాములు, తేజావత్ చంద్రశేఖర్,హాసావత్ వెంకటేశ్వరావు, ధరావత్ కిషోర్, ధరావత్ సోమేశ్వరావు, జరభల తుంగ, భూక్యా నాగ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# పాత రామవరం లో పల్లె పండుగ





గోశాల ప్రారంభం

**గంగవరం ,పెన్ పవర్ ,జనవరి 11:**మండలంలోని పాత రామవరం లో శనివారం పల్లె పండుగ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ పథకం నిధులు ఒక లక్ష 85 వేల రూపాయలతో నిర్మించిన గోశాలను ఎంపీపీ కృష్ణారెడ్డి లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశు సంపద ద్వారా గిరిజనులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చన్నారు .గోశాలలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పద్మావతి ,సర్పంచ్ పార్వతి, టిడిపి మండల కమిటీ అధ్యక్షుడు పాము అర్జున, బిజెపి మండల కమిటీ అధ్యక్షురాలు నీలాలమ్మ, బిజెపి జిల్లా ఎస్టీ మోర్చ కార్యదర్శి వెంకటేశ్వరరావు దొర ,ఎంపీడీవో రామకృష్ణ, ఉపాధి హామీ పథకం ఏపీఓ ప్రకాష్ ,జేఈ పద్మనాభం, టెక్నికల్ అసిస్టెంట్ దేవి ,పంచాయతీ కార్యదర్శి గోపాలకృష్ణ, మాజీ సర్పంచ్ వీరబాబు ,ఉపాధి హామీ సిబ్బంది ,వేతన దారులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన యువకుడికి అభినందన.



**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 11:**జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన ఆలమూరు మండలంలోని జొన్నాడ గ్రామానికి చెందిన యువకుడు పెద్దింటి నరసింహ కాశ్యప్ ను గ్రామస్తులు అభినందించారు.ఇటీవల మంగళగిరిలో ఏపీ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అండర్ 17 పోటీల్లో జట్టు కెప్టెన్ గా కాశ్యప్ పాల్గొన్నారు. అక్కడ జరిగిన పోటీల్లో అత్యంత ప్రతిభ కనపరచడంతో అతనిని జాతీయస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఈ మేరకు శనివారం గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు ఘనంగా సన్మానించి అభినందించారు. ఇటువంటి మరెన్నో ఉన్నతమైన శిఖరాలను అధిరోహించి ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాంబ్ర నాగ మోహన్ రెడ్డి, తాడి మెహర్ ఆదిత్య రెడ్డి, జ్యోతి రెడ్డి,శ్యామ్ సుందర్ రెడ్డి, వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అందుబాటులో ఆలయన్స్ సేవలు

డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు



**కాకినాడ.పెన్ పవర్ జనవరి 11 :**పేదలకు అందుబాటులో ఎల్లప్పుడూ అలియన్స్ సేవలు ముందుంటాయని అలియన్స్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు అలయన్స్ క్లబ్ ఆఫ్ శ్రీ పద్మారామ్ అధ్యక్షులు పెంకె శివకుమార్ అధ్యక్షతన నడకుదురు సిద్ధార్థ నగర్ లో పేదలకు దుప్పట్లు, పండ్లుపంపిణీ చేయడం జరిగింది. ముఖ్యఅతిథిగా అలయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ 106 గవర్నర్ అల్లె వనం శ్రీనివాసరావు మాట్లాడుతూ మంచి సేవా కార్యక్రమాలు చేస్తున్నటువంటి పద్మా రామ్ క్లబ్ ను అభినందించారు. కార్యక్రమంలో క్యాబినెట్ కార్యదర్శి కిరణ్ కుమార్ రీజన్ చైర్మన్ సుభద్ర ఆశ వర్కర్లు అమూల్య మరియా నాగరత్నం,హృతిక్ శ్రీ అభి పాల్గొన్నారు.

## ఆదిత్య డిగ్రీ కళాశాలలో సంక్రాంతి సంబరాలు





**కాకినాడ.పెన్ పవర్ జనవరి 11 :**స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ , పీ జీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు.ఆదిత్య డిగ్రీ , పీ జీ కళాశాల( స్వయం ప్రతిపత్తి) లో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ ఆదిత్య డిగ్రీ కళాశాలలో చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తామని అన్నారు.సంక్రాంతి తెలుగింటి సంబరమని ఈ సంబరాలలో పాల్గొన్న అధ్యాపకులకు, విద్యార్థులు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

అధ్యాపకులకు విద్యార్థులకు రంగవల్లుల పోటీలు, బృందనాట్య, ఫాన్సీ డ్రెస్ పోటీలు, నిర్వహించారు.ఉత్తమ ప్రదర్శన కనబరిచిన వారికి డాక్టర్ నాయుడు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణ రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ డి బ్యూలా, మహమ్మద్ షాహిద్దీన్, సి.సత్యనారాయణ, క్యాంపస్ ఇన్చార్జి మూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు టి తేజేశ్వరరావు, ఐ గౌరీ ప్రియ, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## బెల్లం ఊట ధ్వంసం



**కుక్కునూరు,పెన్ పవర్,జనవరి 11:**మండలంలోని వెలేరు గ్రామ శివారులో గల కస్తూర్బా పాఠశాల వెనుక కొండపై గుట్టుచప్పుడు కాకుండా నాటుసారా తయారు చేయు సారా బట్టీ పై కుక్కునూరు సిఐ రమేష్ బాబు తన పోలీసు సిబ్బంది తో దాడి చేశారు.సారా తయారీకి సిద్ధంగా ఉన్న 500 లీటర్ల పులియబెట్టిన బెల్లం ఊట ను ధ్వంసం చేశారు.అలాగే 10 లీటర్ల నాటు సారాను స్వాధీనపర్చుకున్నామని సిఐ రమేష్ బాబు తెలిపారు.సంక్రాంతి పండుగ చక్కని ఆహ్లాదకరమైన వాతావరణం లో కుటుంబ సభ్యులతో జరుపుకోవాలని మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సిఐ తెలిపారు.

## నోరు అదుపులోపెట్టుకోకపోతే రోజాకు చెప్పు దెబ్బలు తప్పవు

సుంకర పావని తిరుమల కుమార్.




**కాకినాడ.పెన్ పవర్ జనవరి 11 :**చంద్రబాబు నాయుడుని, పవన్ కళ్యాణ్ ని విమర్శించే స్థాయి రోజాకు లేదని నోరు అదుపులో పెట్టుకోకపోతే రోజాకు చెప్పు దెబ్బలు తప్పవు అని కాకినాడ నగరపాలక సంస్థ మాజీ మేయర్ ,తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సుంకర పావని తిరుమల కుమార్ హెచ్చరించారు.తిరుపతి రుయా దుర్ఘటనలో 11మంది ఆక్సిజన్ లేక చనిపోతే ప్రశ్నించిన వారిని అరెస్టు చేయించిన నువ్వా మాట్లాడేది అని దుయ్యబట్టారు.ఎల్.జి పాలిమర్స్ విషవాయువు పీల్చి 13 మంది చనిపోతే వారి సంగతి ఏమిటి ?మీ ప్రభుత్వ నిర్లక్ష్యం వలన అన్నమయ్య ప్రాజెక్టు దుర్ఘటనలో రమారమి 33మంది చనిపోతే ,కచ్చులూరు బోటు ప్రమాదంలో 46మంది జలసమాధి మీద సమాధానం ఏంటి?అని ప్రశ్నించారు.చేతకాని మీ వైసీపీ ప్రభుత్వం వల్ల జంగారెడ్డిగూడెంలో కల్తీ సారా తాగి 27 మంది చనిపోయిన దానికి ఏమి సమాధాన%శీ% చెబుతావ్ రోజా అని ప్రశ్నించారు.మీ ప్రభుత్వ అవినీతి వలన ఏలూరులో త్రాగునీరు కలుషితమై 600 మందికి అస్వస్థతకు గురవలేదా?అసలు బాబాయ్ గొడ్డలి పోటుని గుండె పోటుగా చెప్పిన మీ జగన్ రెడ్డి హంతకుడు కాదా?ఒక ప్రమాదాన్ని కూడా రాజకీయంగా వాడుకునే నీచులు నువ్వు మీ జగన్ రెడ్డి అని ఘాటుగా విమర్శించారు.

## కాకినాడ జిజిహెచ్ సైబర్ నేరాలు, భద్రత నియమాలపైన అవగాహన





**కాకినాడ.పెన్ పవర్ జనవరి 11 :**జనవరి 1వ తేదీ నుంచి 31 వ తేదీ వరకు రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగముగా శనివారం కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు , కాకినాడ ఎస్డీపివో రఘువీర్ విష్ణు పర్యవేక్షణ లో,కాకినాడ ట్రాఫిక్ సిఐ 1అండ్2 పి.ఎస్ వారు, 1 టౌన్ లా అండ్ ఆర్డర్ పి.ఎస్. ఇన్స్పెక్టర్,ట్రాఫిక్ ఎస్సై లు కాకినాడ లోని జిజిహెచ్ హాస్పిటల్ నందు ఉన్న మెటా సెక్యూరిటీ సర్వీసెస్ సిబ్బందికి ట్రాఫిక్ రూల్స్ అండ్ రెగ్యులేషన్ పైన, సైబర్ నేరాలపైన భద్రత నియమాలపైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ట్రాఫిక్ రూల్స్ పై అవగాహనా కల్పించు నిమిత్తం

ఎక్కువ శాతం అధిక వేగంతో రోడ్డుపై వాహనాలను నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరుగుతుందని,రోడ్డుపై వాహనాలు నడిపే ప్రతి ఒక్క వ్యక్తి ట్రాఫిక్ రూల్స్ ను పాటించి ఇతరులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తగా వాహనాలను నడపాలని,వాహనదారులు బయటకు వెళ్లేటప్పుడు, కుటుంబ సభ్యులు తమ కోసం వెయ్యి కళ్లతో ఎదురు చూస్తుంటారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని, ప్రమాదాల్లో పెద్ద దిక్కును కోల్పోతే కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందన్నారు.కాబట్టి వాహనం నడిపేట ప్పుడు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్/ జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని,కార్లు నడిపేవారు సీటు బెల్టు పెట్టుకోవాలని, అతివేగం అనర్థదాయకమని, మద్యం తాగి వాహనం నడపవద్దని చెప్పారు. ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని కూడా చెప్పడం జరిగినది.రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా కాకినాడ పట్టణం లో ప్రతి ఒక్కరికి ట్రాఫిక్ రూల్స్ పై పూర్తిస్థాయి అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని చెప్పడం జరిగినది. సైబర్ నేరలలో భాగముగా ఆన్లైన్ మోసాలు,ఫేక్ లోన్స్ మోసాలు,ఆన్లైన్ జాబ్స్/వర్క్,డిజిటల్ అరెస్టు

పోక్సో చట్టం గురించి

112, 1930 కాల్స్ యొక్క ఉపయోగములు గురించి అవగాహన కల్పించారు.భద్రత లో భాగముగా హాస్పిటల్ కు వచ్చు రోగులతో మర్యాదగా ప్రవర్తించాలని, ధర్నాలు జరిగే సమయంలో ఎలా ప్రవర్తించలో వారికి వివరించడం జరిగినది.ఈ మీటింగ్ నందు ట్రాఫిక్-1 ఇన్స్పెక్టర్ అయిన ఎన్. రమేష్ ట్రాఫిక్-2 ఇన్స్పెక్టర్ డి. రామారావు,1 టౌన్ లా అండ్ ఆర్డర్ పీఎస్, ఇన్స్పెక్టర్ అయినా ఎం. నాగ దుర్గారావు , ట్రాఫిక్-1 ఎస్సై అయిన సిహెచ్. కిషోర్ కుమార్, జిజిహెచ్ సిబ్బంది హాజరయ్యారు.

## సంక్రాంతి సంబరాలకు కంబాల శ్రీనివాసరావు లక్ష రూపాయలు భారీ విరాళం...



**గోకవరం, పెన్ పవర్,జనవరి 11:** కోరుకొండ మండలం శ్రీరంగపట్నం గ్రామంలో జరిగుతున్న సంక్రాంతి సంబరాలకు విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు లక్ష రూపాయలు భారీ విరాళాన్ని శనివారం అందజేశారు. శ్రీరంగపట్నం గ్రామంలో రైజింగ్ వారియర్స్, రామాలయ, గౌరీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గౌరీచౌక్ వద్ద ఈ నెల 9వ తేదీ నుంచి 15 వ తేదీ వరకు నిర్వహిస్తున్న సంక్రాంతి సంబరాలు, ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలకు విరాళం ఇవ్వాలని రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావును ఉత్సవ కమిటీ కోరారు. వెంటనే స్పందించి కంబాల శ్రీనివాసరావు లక్ష రూపాయలు భారీ విరాళాన్ని కమిటీ సభ్యులకు తంటి కొండ రోడ్డులోని సీఎండీ, బీజేపీ నియోజకవర్గ కార్యాలయం వద్ద అందజేశారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ శ్రీరంగపట్నం గ్రామం అంటే నాకు ఎంతో ఇష్టమని, ఆ గ్రామం తన సొంత కుటుంబం లాంటిదని, అక్కడి ప్రజల్లో భక్తి భావాలు చాలా ఎక్కువ ఉన్నాయన్నారు. ఏ పండుగ, ఉత్సవాలు వచ్చినా సాంప్రదాయబద్ధంగా అందరూ కలిసికట్టుగా నిర్వహించుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, తామర్ల రాంబాబు, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ, కట్టా కళ్యాణ్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రుల విశిష్టమైన పండగల్లో సంక్రాంతి ప్రముఖమైంది: డాక్టర్ డి సునీత.







**ఏలేశ్వరం, పెన్ పవర్, జనవరి 11:** ఆంధ్రుల విశిష్టమైన పండుగలో సంక్రాంతి ప్రముఖమైనదని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి సునీత అన్నారు. స్థానిక డిగ్రీ కళాశాలలో సంక్రాంతి సంబరాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణం విద్యార్థినిలు వేసిన రంగవల్లులతో సంక్రాంతి శోభ సంతరించుకుంది. ఈ సందర్భంగా విద్యార్థులకు సంక్రాంతి యొక్క విశిష్టతను తెలియజేస్తూ డాక్టర్ సునీత సుదీర్ఘ ప్రసంగం చేశారు.ఆంధ్రులందరికీ ఆనందం తెచ్చే గొప్ప పండగ సంక్రాంతి. సంక్రాంతి అనగా నూతన క్రాంతి. సూర్యుడు మకర రాశిలో ప్రవేశించడాన్ని మకర సంక్రమణము అంటారు. ఈ సంక్రమణాన్నే సంక్రాంతి అంటారు. మనకు పన్నెండు రాశులు ఉన్నాయని,ఆ పన్నెండు రాశులలోకి సూర్యుడు ప్రవేశించే క్రమంలో మనకు పన్నెండు సంక్రాంతులు వస్తాయి అన్నారు. సూర్య సంక్రమణం జరిగేటపుడు సూర్యుడు ఏ రాశిలో ఉంటే ఆ సంక్రాంతి అంటారని అన్నారు . ఆంధ్ర ప్రదేశ్ ,తమిళనాడు రాష్టాలలో ప్రముఖంగా జరుపుకుంటారని,ఈ పండుగను పెద్ద పండుగగా ఆంధ్రులు జరుపుకుంటారు. సంక్రాంతిని మూడు రోజుల పాటు ఎంతో ఆనందంగా చేసుకుంటారని మొదటి రోజు భోగి, రెండవ రోజు మకర సంక్రాంతి, మూడవ రోజు కనుమ. కొన్ని ప్రాంతాలలో నాలగవ రోజు ముక్కనుమగా జరుపుకుంటారు. ఈ మూడు రోజులలో మొదటి రోజు బోగిమంటలతో, రెండవ రోజు పొంగలి, పిండివంటలతో, పితృ దేవతల, దేవుళ్ళ పూజలతో, మూడవ రోజు గో పూజలతో పండుగ ఎంతో ఆనందంగా కొనసాగుతుందని తెలియజేశారు. కళాశాలలో పండగ వాతావరణం ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉందని తెలియజేశారు. అనంతరం సంక్రాంతి సంబరాల్లో భాగంగా విద్యార్థులంతా సాంప్రదాయక వస్త్రాలతో కళాశాలకు హాజరయ్యారు. విద్యార్థినులు బృంద గానం చేస్తూ సంక్రాంతి గేయాలతో కళాశాల ప్రాంగణం అంతా హెూరెత్తించారు. రంగోలి, క్యాట్ వాక్ గాలిపటాలు పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు.ఈ సంబరాల్లో కళాశాల వైస్ ప్రిన్సిపల్ కె. వెంకటేశ్వర రావు,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ప్రయాగ మూర్తి ప్రగడ, అధ్యాపకులు వీరభద్రరావు , కె. సురేష్, వి. రామారావు, డాక్టర్ శివప్రసాద్, డాక్టర్ మదీనా, పుష్ప, కుమారి మేరి రోజులిన, సతీష్, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# దైవదర్శనానికి వెళుతూ...





- జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం
- ఇద్దరు మృతి.. ముగ్గురి పరిస్థితి విషమం.. ఇద్దరికి స్వల్ప గాయాలు

**అన్నవరం, పెన్ పవర్, జనవరి 11 :** కత్తిపూడి జాతీయ రహదారిపై శనివారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. భీమవరం నుంచి అన్నవరం దైవదర్శనానికి వెళుతుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఆగి ఉన్న లారీని వెనుక నుంచి కారు బలంగా ఢీకొట్టడంతో ఇద్దరు మహిళలు అక్కడికక్కడే మృతి చెందగా మరో ముగ్గురు పరిస్థితి విషమంగా ఉందని ఇద్దరికీ స్వల్ప గాయాలు అయ్యాయని పోలీసులు చెబుతున్నారు. వీరిని దగ్గరలోని తుని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామన్నారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరం నుంచి చవ్వాకుల ప్రసాద్, అనంతలక్ష్మి లతోపాటు మరో ఐదుగురు అన్నవరం సత్య దేవుని దర్శనార్థమై వెళ్తున్నారు. వీరు ప్రయాణిస్తున్న కారు అతి వేగంగా వెళ్తుండడంతో జాతీయ రహదారి పక్కన ఆగి ఉన్న లారీని అదుపుతప్పి ఢీకొట్టింది. దీంతో కారు నుజ్జునుజ్జవడంతో కార్ లోని వ్యక్తులు చెల్లాచెదురుగా పడ్డారు. ఓవైపు విపరీతమైన చలి మంచు కురుస్తుండడంతో కారు వేగాన్ని నియంత్రించలేకపోయారని అందువల్లే ప్రమాదం జరిగిందని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ప్రమాదంలో తీవ్ర గాయాలు పాలైన క్షతగాత్రులను తుని ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో ఒకరు మృతి చెందారు. మిగతా వారి పరిస్థితి విషమంగా ఉండడంతో కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు చెప్పారు. సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసు అధికారులు వెల్లడించారు.

హైవేపై నిలిపిన లారీలపై చర్యలు తీసుకోవాలి : ఇదిలా ఉండగా.. జాతీయ రహదారి పక్కన లారీల నిలుపుదలకు హైవే అధికారులు ప్రత్యేకమైన లేబై ప్రదేశాలను కేటాయించారు. కానీ జాతీయ రహదారిపై ఎక్కడపడితే అక్కడ లారీలను నిలుపుదల చేస్తుండడంతో ఇటువంటి ప్రమాదాలు నిత్యం చోటు చేసుకుంటున్నాయి. వీటిపై హైవే అథారిటీ అధికారులు కానీ సంబంధిత పోలీసు అధికారులు కానీ పట్టించుకోకపోవడం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు అంటున్నారు.

## సత్యదేవుని సన్నిధిలో సుప్రీంకోర్టు హైకోర్టు జడ్జిలు





**అన్నవరం, పెన్ పవర్, జనవరి 11 :** భారత అత్యున్నత న్యాయస్థానం రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం న్యాయమూర్తులు ప్రశాంత్ కుమార్ మిశ్రా దంపతులు మరియు శ్రీమతి జ్యోతిర్మయి దంపతులు కాకినాడ జిల్లా అన్నవరం సత్యదేవుని సన్నిధికి దర్శనార్థమై శనివారం నాడు విచ్చేశారు. వీరికి దేవస్థానం ఈవో సుబ్బారావు ఆలయ ప్రధాన అర్చకులు అర్చకులు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం అనంతరం న్యాయమూర్తుల దంపతులకు వేద పండితులు ఆశీర్వచనములు అందించగా ఈవో సుబ్బారావు సత్యదేవుని చిత్రపటాన్ని ప్రసాదాన్ని అందించారు. ఏ ఈ ఓ లు కొండలరావు, కృష్ణారావు, ఇతర ఆలయ అధికారులు తదితరులు ఉన్నారు.

## కిటకిటలాడుతున్న గోకవరం ఆర్టీసీ బస్టాండు





**గోకవరం, పెన్ పవర్, జనవరి 11 :** సంక్రాంతి పండుగను జరుపుకునేందుకు పట్టణాలు, నగరాల్లో ఉన్నవారు తమ గ్రామాలకు వెళ్ళే ప్రయాణీకులతో స్థానిక ఆర్టీసీ బస్టాండు కిటకిటలాడుతోంది. హైదరాబాద్, విజయవాడ నగరాలనుండి ఏజెన్సీ మండలాలలకు వెళ్ళే ప్రయాణీకులు గోకవరం మీదుగానే వెళ్ళాల్సివుంటుంది. అయితే గోకవరం డిపోకు చెందిన బస్సులు స్పెషల్ సర్వీసులు పేరుతో హైదరాబాద్, విజయవాడ, ఇతర దూరప్రాంతాలకు నడపడం ఆయా రూట్లలో తీవ్రరద్దీ కారణంగా తిరిగి ఆ సర్వీసులు గోకవరం చేరడానికి ఆరుగంటలకు పైగా ఆలశ్యం కావడంతో గోకవరం పరిసర ప్రాంతాలు, ఏజెన్సీ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఆర్టీసీ అధికారులు ప్రయాణీకుల రద్దీని బట్టి ఆయా గ్రామాలకు సర్వీసులను నడుపేందుకు ప్రయత్నిస్తున్నారు. ఆర్టీసీ బస్సులు అందుబాటులో లేకపోవడంతో అధిక సంఖ్యలో ప్రయాణీకులు ఆటోలను ఆశ్రయిస్తున్నారు.

# సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ పోటీలు. సంక్రాంతి సందడి మొదలయ్యింది.



- ఆత్రేయపురం కెనాల్ వద్ద జన సందడి
- పూజా కార్యక్రమాన్ని నిర్వహించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.



**ఆత్రేయపురం పెన్ పవర్ జనవరి 11:** కోనసీమ జిల్లా ఆత్రేయపురంలో సంక్రాంతి పండగ ముందుగానే ప్రారంభమయ్యింది. సంక్రాంతిని తలపించేలా కొత్తపేట నియోజకవర్గం ఆత్రేయపురంలో సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ పోటీలు అట్టహాసంగా శనివారం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పూజా కార్యక్రమంలో పాల్గొని పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మధూర్ జెండా ఊపి స్విమ్మింగ్ పోటీలను ప్రారంభించారు. అలాగే జిల్లా కలెక్టర్ రావిరాల మహేష్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఎమ్మెల్యే సత్యానందరావు, ఆర్డీఓ శ్రీకర్, రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ లు శాంతి కపోతాలను గాలిలోకి ఎగరవేశారు. ఈ కార్యక్రమాలను తిలకించేందుకు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావడంతో ఆత్రేయపురం కెనాల్ జనసంద్రంగా మారింది. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ టి.రాజేశ్వరరావు, ఎండిఓ వెంకట రామన్, మండల టిడిపి అధ్యక్షులు ముద్దునూరు వెంకటరాజు(గబ్బర్ సింగ్ ) కరటూరి నరసింహారావు, ముళ్ళపూడి భాస్కరరావు, చిలుకూరి సతీష్ రాజు, కె వి సత్యనారాయణరెడ్డి, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## సొసైటీ పదవులు అర్హులకేనా.?




**సీతానగరం, పెన్ పవర్, జనవరి:11:** కూటమి ప్రభుత్వంలో పోరులో సొసైటీ ప్రెసిడెంట్ పదవి ఏపార్టీ నాయకుని వరిస్తుందో..?కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా సంక్రాంతి లోగా ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు ఎన్నికలు నిర్వహించకుండా త్రీ మెన్ కమిటీగా నామినేటెడ్ పదవులు భర్తీ చేయాలని సమాయత్తం అవుతోంది. ఈ నేపథ్యంలో సొసైటీ లో అర్హత లేని వ్యక్తులు కూడా పదవుల కోసం జోరుగా సభ్యుత్వాలు తీసుకుని పైరవీలు కొనసాగుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. సొసైటీ లో సభ్యుత్వం రావాలంటే కనీసం 25 సెంట్లు సొంత భూమి కలిగి ఉండాలి, లాకర్ లావాదేవీలు కొనసాగుతూ ఉండాలి, సొసైటీ సంఘంలో డిపాజిట్ దారుడై అయినా అయి ఉండాలి. సీతానగరం మండల పరిధిలో సొసైటీలు సుమారు12ఉన్నాయి,కొన్ని సొసైటీలలో రూ.కోట్లు లావాదేవీలు, వ్యాపార లావాదేవీలతో ముడిపడి ఉన్నాయి. ఈ నేపథ్యంలో రాజకీయ పార్టీల సపోర్టుతో అనర్హులకు పట్టం కట్టే ప్రయత్నాలు జోరుగా సాగుతున్నాయి. సొసైటీ పాలకవర్గాలు అర్హులైన రైతులతో ఏర్పాటు చేస్తారా..? లేదా అనార్హులైన వారితో పాలకవర్గాలు ఏర్పాటు చేస్తారా..? అనేది మండలంలో చర్చనీయాంశంగా మారింది. కూటమి ప్రభుత్వంలో కుమ్ములాట మొదలైనట్లు తెలుస్తుంది

అర్హులైన రైతులకు ఎంపిక చేయాలని రైతులు కోరుతున్నారు. ప్రధానంగా మండలంలో కొన్ని సొసైటీలు ఏకగ్రీవం కావడంతో, మరి కొన్ని సొసైటీ అతిపెద్దవి అయినా ఈ సొసైటీలకు పోటీతత్వం పెరగడంతో చివరి నిమిషంలో సొసైటీ పదవులు కూటమిలో ఎవరికి వర్తిస్తుందో అని కొన్ని బిజెపి జనసేన కుఅయిపోయినట్టు ప్రచారం జరుగుతుందని సమాచారం

ఈ విషయంపై రైతులు కూటమి ప్రభుత్వంలో టిడిపికి కేటాయించాలనే అంశంపై సమాలోచనలు జరగుతున్నట్లు తెలుస్తోంది. సొసైటీ ప్రెసిడెంట్ పదవి కూటమిలో ఈ వర్గ పోరులో ఏ పార్టీ నాయకునికి కేటాయిస్తారో వేచి చూడాల్సిందే.

# పాడిరైతుల పురోభివృద్ధికి గోకుల షెడ్డులు దోహదం.



**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 11:** పాడి రైతుల పురోభివృద్ధికి గోకుల షెడ్లు బాసటగా నిలుస్తాయని ఎంపీడీవో,ఇంచార్జ్ డిఎల్పిఓ ఏ.రాజు అన్నారు. మండలంలోని నవాబుపేటలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వ అనుమతులతో ఏర్పాటు చేసిన గోకుల షెడ్డును ఆయన స్థానిక నేతలతో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాజు మాట్లాడుతూ పాడి, పంటలు మన సంస్కృతికి పునాదులని వాటిని కాపాడుకోవాలని రైతులకు గుర్తు చేశారు. అందుకే పాడి రైతులకు అండగా నిలిచేందుకు ఈ గోకులం పథకం ఉపయోగ పడుతుందన్నారు. అలాగే మండలంలో మొత్తం 49 గోకులాలు అర్హులకు మంజూరు చేయగా అందులో 22 ఇప్పటికే పూర్తి చేశామన్నారు. మిగిలిన వాటిని ఈ నెలాఖరులోగా సంబంధిత శాఖ అధికారుల పర్యవేక్షణతో తప్పకుండా పూర్తి చెయ్యాలని వారికి ఆదేశించారు. మన సంస్కృతికి బాసటగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ నామాల సత్తిబాబు,మాజీ సర్పంచ్ గురు చంద్ర స్వరూప్, ఫీల్డ్ అసిస్టెంట్ పెద్దిరాజు, కూటమి నాయకులు ఈత సుబ్బారావు, గోపి రాముడు, సింగం శెట్టి రాజు,వరసాల అన్నవరం, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ



**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 11:** జగ్గంపేట మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలో శనివారం ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ నిర్వహించారు. మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, జగ్గంపేట మండలంలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో జరిగిన 763 పనులకు గాను వేతన రూపంలో రూ.8,05,18,420, మెటీరియల్ రూపంలో రూ.2,73,30,047 మొత్తం రూ.10,78,48,467 ఖర్చు చేయడం జరిగింది. ఈ పనులు పై సామాజిక తనీఖీ బృందం వారు తనిఖీ నిర్వహించి, వేతనదారుల వద్దకు డోర్ డోర్ సర్వే నిర్వహించారు. మండలంలో సంబందిత 16 గ్రామ పంచాయితీలలో గ్రామ సభ నిర్వహించి ఆ పనులు యొక్క నివేదికను చదివి వినిపించారు. దీనిపై శనివారం జగ్గంపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహించి సంబందిత నివేదికలు చదివి వినిపించగా జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు ప్రెసైడింగ్ అధికారి అడపా వెంకటలక్ష్మి రిపోర్టు తయారు చేశారు. ఇందులో 16 గ్రామ పంచాయితీల నుండి కూడా ఇజియస్ సిబ్బందికి రూ.32వేలు ఫైన్ రూపంలోను, రూ.5,83,050 రికవరీ రూపంలో విధించారు. అత్యధికంగా కాట్రావులపల్లి గ్రామ పంచాయితీ నుండి రూ.1,66,312 మరియు నరేంద్రపట్నం గ్రామ పంచాయితీ నుండి గతంలో విధుల నుండి తొలగించిన ఫీల్డ్ అసిస్టెంట్ కు రూ.60,875 రికవరీలు విధించారు. అలాగే కాట్రావులపల్లి ఫీల్డ్ అసిస్టెంట్ జి.సత్యరాజును సస్పెండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు క్లస్టర్ సహాయ పథక సంచాలకులు ఎం.భాను ప్రకాష్, జగ్గంపేట ఎంపీడీవో ఎ.వి.యస్. చంద్ర శేఖర్, ఎస్ఆర్పి టి.నందిని, సామాజిక తనిఖీ బృందం రాజేష్, ఏపీవో ఎం.రామక్రిష్ణంరాజు, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ.




**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 11:** మండలంలోని చొప్పెల్ల పంచాయతీ వద్ద ఆ గ్రామ సర్పంచ్ దంగేటి చంద్రకళ బాపనయ్య పారిశుద్ధ్య కార్మికులకు శనివారం నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ పారిశుధ్య నిర్వహణలో ప్రధాన భూమిక పోషిస్తున్న కార్మికులను గౌరవించుకోవడం మన కర్తవ్యం అన్నారు. ప్రతి కార్మికుడు తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ పారిశుద్ధ్య నిర్వహణ ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వర్తించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి విజయ రెడ్డి,గుమస్తా శ్రీనివాస్, సత్తిబాబు, సుదర్శన్, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు పాకిస్థాన్ టెస్ట్ స్క్వాడ్ ప్రకటన



**హైదరాబాద్ పెన్ పవర్:** ఛాంపియన్స్ ట్రోఫీకి మరో నెల రోజులు సమయం ఉంది. ఈ సమయంలో పాకిస్థాన్ ఛాంపియన్స్ ట్రోఫీ స్క్వాడ్ ప్రకటించకుండా వెస్టిండీస్ తో జరగబోయే టెస్ట్ సిరీస్ కు జట్టును ప్రకటించింది. ఐసీసీ షెడ్యూల్ ప్రకారం డబ్ల్యూటీసీ ఫైనల్లో భాగంగా వెస్టిండీస్‌తో పాకిస్థాన్ రెండు టెస్ట్ మ్యాచ్ ల సిరీస్ ఆడాల్సి ఉంది. జనవరి 17 నుంచి ప్రారంభం కానున్న ఈ సిరీస్ కు పాకిస్తాన్ క్రికెట్ బోర్డు శనివారం (జనవరి 11) 15 మంది ఆటగాళ్లతో జట్టును ప్రకటించింది.

దక్షిణాఫ్రికాలో ఇటీవలే పర్యటించిన టెస్ట్ స్క్వాడ్ లో ఏకంగా ఏడు మార్పులు చోటు చేసుకున్నాయి. రిటైన్ చేయబడిన ఆటగాళ్లలో షాన్ మసూద్ (కెప్టెన్), సౌద్ షకీల్ (వైస్ కెప్టెన్), బాబర్ ఆజం, కమ్రాన్ గులామ్, ఖుర్రం షాజాద్, మహ్మద్ రిజ్వాన్, నోమన్ అలీ, సల్మాన్ అలీ అఘా ఉన్నారు. స్పిన్ విభాగాన్ని బలోపేతం చేయడానికి ఆఫ్ స్పిన్నర్ సాజిద్ ఖాన్, మిస్టరీ స్పిన్నర్ అబ్రార్ అహ్మద్‌లతో పాటు నోమన్ అలీకి చోటు దక్కింది. గాయపడిన సైమ్ అయూబ్, ఫామ్‌లో లేని అబ్దుల్లా షఫీక్ స్థానంలో ఓపెనర్లు ఇమామ్-ఉల్-హక్, మహ్మద్ హురైరాలను ఎంపిక చేశారు. వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ కారణంగా అమీర్ జమాల్, మహ్మద్ అబ్బాస్, మీర్ హమ్జా, నసీమ్ షాల పేస్ త్రయానికి రెస్ట్ ఇచ్చింది. జనవరి 17 నుంచి 21 వరకు మొదటి టెస్ట్.. జనవరి 25-29 వరకు రెండో టెస్ట్ జరుగుతుంది. రెండు టెస్టులు ముల్తాన్ వేదికగా జరుగుతాయి.

**పాకిస్థాన్ జట్టు:**
షాన్ మసూద్ (కెప్టెన్), సౌద్ షకీల్ (వైస్ కెప్టెన్), అబ్రార్ అహ్మద్, బాబర్ ఆజం, ఇమామ్ ఉల్ హక్, కమ్రాన్ గులామ్, కాషిఫ్ అలీ, ఖుర్రం షాజాద్, మహ్మద్ అలీ, మహ్మద్ హురైరా, మహ్మద్ రిజ్వాన్ (వికెట్ కీపర్/బ్యాటర్), నోమన్ అలీ, రోహైల్ నజీర్ (వికెట్ కీపర్/బ్యాటర్), సాజిద్ ఖాన్, సల్మాన్ అలీ అఘా.

# రాహుల్ విషయంలో మనసు మార్చుకున్న బీసీసీఐ.. కారణమిదే




**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంగ్లాండ్ తో త్వరలో జరగబోయే వన్డే సిరీస్ కు కేఎల్ రాహుల్ ను ఎంపిక చేసే ఉద్దేశ్యంలో బీసీసీఐ ఉన్నట్టు సమాచారం. ఛాంపియన్స్ ట్రోఫీ లాంటి మెగా టోర్నీకి ముందు ఈ సిరీస్ జరగనుండడంతో రాహుల్ ను ఆడించే ప్రయత్నాలు చేస్తోందట. ఇంగ్లండ్ తో వన్డే సిరీస్ కు ముందుగా రాహుల్ బీసీసీఐ నుంచి విరామం కోరినట్లు కోరగా, దానికి బోర్డు కూడా అంగీకరించింది. అయితే తాజాగా బీసీసీఐ రాహుల్ విషయంలో మనసు మార్చుకున్నట్టు వార్తలు వస్తున్నాయి. తాజా రిపోర్ట్స్ ప్రకారం అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ రాహుల్ ను ఇంగ్లాండ్ తో జరగబోయే వన్డే సిరీస్ కు అందుబాటులో ఉండమని కోరింది. వన్డేల్లో భారత్ కు రాహుల్ ప్రధాన వికెట్ కీపర్ బ్యాటర్ గా కొనసాగుతున్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు రాహుల్ పై పని భారం తగ్గించాలని మొదట్లో బీసీసీఐ భావించినా.. ఈ మెగా టోర్నీకి ముందు ఇంగ్లాండ్ తో వన్డే సిరీస్ మాత్రమే ఉండడంతో ఈ సిరీస్ ప్రాక్టీస్ గా ఉపయోగపడుతుందని భావించిందట. జనవరి 12 న ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీకి జట్లను ప్రకటించాల్సిందని కోరినా బీసీసీఐ మరింత సమయం తీసుకోనుందని టాక్.

ఇటీవలే బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఆస్ట్రేలియాపై రాహుల్ 5 టెస్ట్ మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ లో రాణించాడు. ప్రధాన ఆటగాళ్లు విఫలమైనా రాహుల్ పర్వాలేదనిపించాడు. 9 ఇన్నింగ్స్‌లలో 30.66 సగటుతో 276 పరుగులు చేసి భారత్ తరపున అత్యధిక పరుగులు చేసిన మూడో భారత ఆటగాడిగా నిలిచాడు. రాహుల్ కు బ్యాకప్ వికెట్ కీపర్ గా రిషబ్ పంత్ ఎంపికయే అవకాశం ఉంది. సంజు శాంసన్ రూపంలో పంత్ కు గట్టి పోటీ ఎదురు కావచ్చు.

# ఒక్కటే దెబ్బ.. అమెరికా అధ్యక్షుడి జీతం కంటే డబుల్ సంపాదించిన గుకేష్




**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్ విశ్వ విజేతగా భారత గ్రాండ్ మాస్టర్, యువ కెరటం దొమ్మరాజు గుకేశ్ నిలిచిన విషయం తెలిసిందే. సింగ్ పూర్ వేదికగా జరిగిన ఫైనల్లో హోరాహోరీగా తలపడి డిఫెండింగ్ ఛాంపియన్, డింగ్ లిరెన్ (చైనా)ను ఓడించి విశ్వ విజేతగా అవతరించాడు. ఈ చిరస్మరణీయ విజయంతో గుకేశ్ ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్ గెలిచిన అతి పిన్న వయస్కుడిగా చరిత్ర సృష్టించాడు. టైటిల్ తో పాటు 13.6 కోట్ల భారీ ప్రైజ్ మనీ సైతం గుకేష్ గెల్చుకున్నాడు. 18 ఏళ్ల వయసులోనే చెస్ ప్రపంచ విజేతగా నిలిచి దేశ కీర్తి ప్రతిష్టను పెంచిన గుకేష్ కు కేంద్ర ప్రభుత్వం భారత్ అత్యున్నత క్రీడా పురస్కారం ఖేల్ రత్న ప్రకటించింది. ఇదిలా ఉంటే.. %జష్ట్రవం.ఎశీఎ% గుకేష్ కు సంబంధించి ఒక ఆసక్తికర నివేదిక వెల్లడించింది. చెప్ వరల్డ్ చాంఫియన్ గా నిలిచి గుకేష్ అందుకున్న ప్రైజ్ మనీ.. అమెరికా అధ్యక్షుడి వార్షిక వేతనం కంటే రెండు రెట్లు ఎక్కువ అని తెలిపింది. గుకేష్ రూ.13.6 కోట్ల ప్రైజ్ మనీ అందుకోగా.. విశ్వవిజేతగా నిలిచిన 18 ఏళ్ల కుర్రాడికి తమిళనాడు ప్రభుత్వం రూ.5 కోట్ల నగదు బహుమతి ఇచ్చింది. ఈ రూ.5 కోట్లు కాకుండానే గుకేష్ గెల్చుకున్న రూ.13.6 కోట్ల ప్రైజ్ మనీ.. యూఎస్ ప్రెసిడెంట్ వార్షిక వేతనానికి రెండు రెట్లు ఎక్కువని %జష్ట్రవం.ఎశీఎ% పేర్కొంది. అమెరికా అధ్యక్షుడికి వార్షికంగా 4 లక్షల డాలర్ల వేతనం అందుతుంది. అంటే భారతీయ కరెన్సీ ప్రకారం ఇది రూ.3.3 కోట్లు. వేతనంతో పాటు 50 వేల డాలర్లు పన్ను రహిత వేతనం, దీంతో పాటు ప్రయాణ ఖర్చుల కోసం మరో లక్ష డాలర్లు, వినోదం కోసం మరో 19 వేల డాలర్ల జీతం అందుకుంటారు. ఈ మొత్తాలన్నీ కలిపితే ఏటా అధ్యక్షుడికి లభించేది 5.69 లక్షల డాలర్ల వరకు ఉంటుంది.

# నిత్యా మీనన్.. షేక్ హ్యాండ్ వద్దు, ముద్దుకు మాత్రం ఓకే..!

నిత్యా మీనన్ గురించి టాలీవుడ్ ఆడియన్స్ కి ప్రత్యేక పరిచయాలు అవసరం లేదు. ఎన్నో సినిమాలతో తన సహజమైన నటనతో అలరించిందీ బబ్లీ బ్యూటీ. అయితే తెలుగులో పెద్దగా అవకాశాలు రాకపోవడంతో, ఈ మధ్య కాలంలో ఇతర భాషల మీద ఎక్కువ ఫోకస్ పెట్టింది. ప్రస్తుతం నాలుగు తమిళ చిత్రాల్లో హీరోయిన్ గా నటిస్తోంది. వాటిల్లో 'కాదలిక్క నేరమిల్లై' మూవీ పొంగల్ కి రిలీజ్ అవుతోంది. అయితే ఈ మూవీ ప్రమోషన్స్ లో నిత్య ప్రవర్తన ఇప్పుడు సోషల్ మీడియాలో ఆమెపై విమర్శలు వచ్చేలా చేసింది.

'కాదలిక్క నేరమిల్లై' సినిమాలో కోలీవుడ్ స్టార్ జయం రవికి జోడీగా నటించింది నిత్యా మీనన్. తమిళనాడు డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్ నిర్మాణంలో, ఆయన సతీమణి కిరుతిగ ఉదయనిధి దర్శకత్వంలో ఈ మూవీ తెరకెక్కుతోంది. సంక్రాంతి స్పెషల్ గా జనవరి 14న రిలీజ్ కాబోతోంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్ లో భాగంగా ఇటీవల చెన్నైలో ఓ ఈవెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరికి షేక్ హ్యాండ్ ఇవ్వడానికి ఇష్టపడని నిత్య, మరొకరికి ముద్దు పెట్టడం చర్చనీయాంశంగా మారింది.నిత్యా మేనన్ మాట్లాడటానికి స్టేజ్ మీదకు వచ్చే సమయంలో, అక్కడే ఉన్న ఈవెంట్ మేనేజర్ ఆమెకు స్వాగతం పలుకుతూ షేక్ హ్యాండ్ ఇవ్వడానికి ప్రయత్నించాడు. అయితే అతనితో చెయ్యి కలపడానికి ఇష్టపడని నిత్య, ఏదో ఆరోగ్య సమస్య ఉన్నట్లుగా సైగలు చేసి దండం పెట్టి ఊరుకుంది. దీంతో ఆమెను నెటిజన్లు తీవ్రంగా విమర్శిస్తున్నారు. దీనికి కారణం నిత్య వేదిక మీదకు రావడానికి కొన్ని నిమిషాల ముందే, ఆమె మిస్కిన్ కు ముద్దు పెట్టడంతో పాటు జయం రవిని హగ్ చేసుకుంది.'సైకో' సినిమా చేసిన చనువుతో డైరెక్టర్ మిస్కిన్ బుగ్గ మీద నిత్యా మీనన్ ముద్దు పెట్టింది. మిస్కిన్ సైతం ఆమె చేతిని కిస్ చేసాడు. ఆ తర్వాత అక్కడికి వచ్చిన హీరో జయం రవిని ఆలింగనం చేసుకుంటూ కనిపించింది. కానీ ఈవెంట్ ఆర్గనైజింగ్ టీమ్ లోని వ్యక్తికి మాత్రం షేక్ హ్యాండ్ ఇవ్వడానికి నిరాకరించింది. ఈ నేపథ్యంలో రెండు సందర్భాలను ఒకే వీడియోలోకి తీసుకొచ్చి, వరస్ట్ బిహేవియర్ అంటూ నెటిజన్లు ట్రోల్ చేస్తున్నారు. వ్యక్తుల స్థాయిని బట్టి నిత్య ప్రవర్తిస్తోందని, ఇది సరికాదంటూ ఆమెపై ఫైర్ అవుతున్నారు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట్లో వైరల్ అవుతోంది.నిత్యా మీనన్ తెలుగులో చివరగా 'భీమ్లా నాయక్' మూవీలో పవన్ కళ్యాణ్ కు జోడీగా కనిపించింది. గతేడాది తమిళ్ లో 'తిరు' సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకోవడంతో పాటుగా, ఉత్తమ నటిగా నేషనల్ ఫిలిం అవార్డ్ గెలుచుకుంది. ప్రస్తుతం ధనుష్ స్వీయ దర్శకత్వంలో 'ఇడ్లీ కడాయి' అనే సినిమా చేస్తోంది. 'కాదలిక్క నేరమిల్లై' రిలీజ్ కు రెడీ అయింది. అలానే 'డియర్ ఎక్సెస్' తో పాటుగా విజయ్ సేతుపతితో నిత్య ఓ సినిమాలో నటిస్తోంది.





1999 లో మాన్ సినిమా తో ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ షామా సికిందర్. సినిమా ఇండస్ట్రీలో ఆశించిన స్థాయిలో గుర్తింపు దక్కక పోవడంతో యే మేరీ లైఫ్ హై అనే టీవీ సీరియల్ తో హిందీ ప్రేక్షకుల ప్రశంసలు దక్కించుకుంది. సీరియల్స్ మరియు సినిమాలతో ఈ అమ్మడి కెరీర్ కొనసాగుతూ వచ్చింది. ఒక వైపు బుల్లి తెరపై కనిపిస్తూనే మరో వైపు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ

## టాప్ యాంగిల్ లో షామా అందాల జాతర

వరుసగా సినిమాలు చేస్తూ వచ్చింది. కరోనా ముందు వరకు కూడా ఈమె సినిమాల్లో నటిస్తూ వచ్చింది. 2019 లో బైపాస్ రోడ్ అనే సినిమాలో నటించింది. ఆ తర్వాత మళ్లీ బుల్లితెరపై సందడి చేయడం మొదలు పెట్టింది. ఇక ఈమె ఈ మధ్య కాలంలో సోషల్ మీడియాలో షేర్ చేస్తున్న ఫోటోలు మరియు వీడియోలు వైరల్ అవుతున్నాయి. తాజాగా ఈమె షేర్ చేసిన ఫోటోల్లో టాప్ యాంగిల్ లో క్లీ వేజ్ షో చేసి నెటిజన్స్ ను సర్ ప్రైజ్ చేసింది. అందాల ఆరబోత తో ఈ అమ్మడు అదరగొట్టింది.

నాలుగు పదుల వయసు దాటిన తర్వాత కూడా ఈ అమ్మడి యొక్క అందం ఈ రేంజ్ లో ఆకట్టుకోవడం విశేషం అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. పాతికేళ్ల పడుచు అమ్మాయి మాదిరిగానే ఈమె యొక్క అందాలు ఉన్నాయి అంటూ మరి కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి షామా సికిందర్ అందానికి ఫిదా అవుతున్న వారి సంఖ్య భారీగా ఉంది.




On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com